

# పిల్లలు
# మైనింగ్ ప్రాంతాల్లో వారి హక్కులు

## సామాజిక సమాచార గైడ్

# పిల్లలు, మైనింగ్ ప్రాంతాల్లో వారి హక్కులు

## సామాజిక సమాచార గైడ్

**Published by**

HAQ: Centre for Child Rights, New Delhi
Samata, Visakhapatnam

**ISBN Number-** 978-93-83807-01-7

Printed and Published in September 2014

Any part of this report can be reproduced with permission from the following:

**HAQ: Centre for Child Rights**

B-1/2 Malviya Nagar
New Delhi-110017
**Phone:** 91-11-26677412/3599
**Fax:** 91-11-26674688
**Email:** info@haqcrc.org
**Website:** www.haqcrc.org

**Samata**

Dabbanda Village, Gandigundam Post,
Mamidilova Panchayat, Anandapuram
Mandal, Visakhapatnam,
Andhra Pradesh-531173
**Phone:** 91-891-2737662, 91-08933201005
**Email:** samataindia@gmail.com
**Website:** www.samataindia.org.in

**Suggested citation:** Samata and HAQ: Centre for Child Rights. Children and their Rights in Mining Areas - A Community Resource Guide. 2014. India

**Text**
Enakshi Ganguly Thukral
Anisha Ghosh

**Supported by:** Terre des Hommes Germany
**Photographs:** Cover Page – Kevin Frayer, Associated Press
All others – Enakshi Ganguly Thukral

**Design and Print:** Aspire Design

# ముందుమాట

2010లో హెచ్ఎక్యు  : సెంటర్ ఫర్ చైల్డ్ రైట్స్, సమత సంస్థలు గనులు, ఖనిజాలు, ప్రజలు (ఎంఎంపి), ధాత్రి రిసోర్స్‌సెంటర్ ఫర్ విమెన్, చిల్డ్రన్‌తో కలిసి 'గ నుల్లో భారతీయ బాల్యం– భారత్‌లో పిల్లలపై మైనింగ్ ప్రభావంపై ఒక నివేదిక'నురూపొందించారు. టెర్రెడెస్‌హోమ్స్ (టిడిపెాచ్), జర్మనీ, ఎఇఐ& ఎఎస్‌టిఎం (లక్జెంబర్గ్) లు ఈ అధ్యయనానికి మద్దతు ఇచ్చారు. 8 రాష్ట్రాల్లో గనుల్లో పనిచేస్తున్న, వాటి వద్ద నివసిస్తున్న పిల్లలపై మైనింగ్ ప్రభావాలను ఈ నివేదిక వివరించింది.

మైనింగ్ పిల్లపై ప్రత్యక్ష్యంగా, పరోక్షంగా ఎలా ప్రభావమవుతున్నదీ ఈ అధ్యయనం సమగ్రంగా వివరించింది. ప్రతక్ష ప్రభావాల్లో భూమిని కోల్పోయి నిర్వాసితులు కావడం, చెల్లాచెదురై పోవడం, కాలుష్యం, పర్యావరణ విధ్వంసంవల్ల రోగాల బారిన పడడం, మైనింగ్ ప్రారంభమైన తర్వాత జీవన పరిస్థితులు నిరంతరంగా క్షీణించడం, బడిమానేసే, పనులకు వెళ్ళే పిల్లల సంఖ్య పెరగడం ఉన్నాయి.

ఇక పరోక్ష ప్రభావాల్లో–ఇవి కొంతకాలం తర్వాత గానీ కనిపించవు–పోషకాహారస్థాయి తగ్గి శారీరకంగా బలహీనులు  కావడం, నీరు, నేల, గాలి కలుషితమై వ్యాధులు ప్రబలడం, తల్లిదండ్రులకు స్థిరమైన జీవనోపాధి లేక వలసబాట పట్టడం మొదలైనవి ఉన్నాయి.

ఈ నివేదికకు మంచి ఆదరణ లభించింది. ఇది కొంత ప్రభావం కూడా చూపించింది. ఉదాహరణకు పార్లమెంట్‌లోదీని ఆధారంగా ఒకప్రశ్న కూడా వేశారు.  పలు వార్తాపత్రికలు  నివేదికలోని  అంశాలను  గురించి  జాతీయ, రాష్ట్ర, ప్రాంతీయస్థాయిల్లో వార్తలు ప్రచురించాయి. అన్నింటికంటే ముఖ్యంగా ఈనివేదిక పుణ్య మా అని కేంద్ర ప్రభుత్వం, ప్రత్యేకించి గనులశాఖ పిల్లలపై మైనింగ్ ప్రభావాలపై దృష్టిసారించింది. ఈ  నివేదిక విడుదల అయిన తరువాత 2010లో జరిగినమైనింగ్ పిల్లలపై జాతీయ సంప్రదింపుల సదస్సులో కేంద్ర గనులశాఖ కార్యదర్శి మైనింగ్ ప్రాంతాల్లో మహిళల, పిల్లల సమస్యలపై అధ్యయనానికి వివిధ మంత్రిత్వశా ఖల కమిటీ ఒకదాన్ని ఏర్పాటు చేసింది.

ఈ నివేదిక విడుదల తరువాత టిడిహెచ్ ఆరు బహిరంగ విచారణల నిర్వహణకై సమతకు సహాయపడింది. ఈబహిరంగ విచారణలు పిల్లలు , వారి తల్లిదండ్రులు,ఇతరులు తమ సమస్యలను వివరించడానికి ఉపయోగపడ్డాయి. మైనింగ్  పర్యవసానాలు, పిల్లలపై వాటి ప్రభావం గురించి పిల్లల హక్కుల కార్యకర్తల్లో చైతన్యం లేదన్న వాస్తవాన్ని కూడా ఈ బహిరంగ   విచారణలు స్పష్టం చేశాయి. అలాగే మైనింగ్ సమస్యలపై పనిచేస్తున్న వారు పిల్లల హక్కుల ఉల్లంఘనలను విస్మరిస్తున్న అంశం కూడా వెల్లడైంది. ఈ లోపాలన్ని వెంటనే సరిదిద్దవలసిన అవసరం ఉంది.

Enakshi Ganguly Thukral
హెచ్.ఎ.క్యూ :సెంట్రల్ ఫర్ ఛైల్డ్ రైట్స్

రెబ్బాప్రగడ రవి
సమత

## పొడి అక్షరాల పదాలు- అర్థాలు

| | |
|---|---|
| **సిబిఒ:** | కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్స్ (సమాజిక సంస్థలు) |
| సిఐసిఎల్: | చిల్డ్రన్ ఇన్ కన్‌ఫ్లిక్ట్ విత్ లా (బాల నేరస్తులు) |
| సిఎస్‌పిఆర్‌ఎ: | చైల్డ్ లేబర్ (ప్రొహిబిషన్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్, 1986 (బాల కార్మికుల (నిషేధం, నియంత్రణ) చట్టం |
| సిఆర్‌జి: | కమ్యూనిటీ రిసోర్స్ గైడ్ (కరదీపిక- అవగాహన కల్పించే పుస్తకం) |
| సిడబ్ల్యుసి: | చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (పిల్లల సంక్షేమ కమిటీ) |
| ఐసిపిఎస్: | ఇంటిగ్రేటేడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్ (సమగ్ర బాలల సంక్షేమ పథకం) |
| ఎఫ్ఆర్‌ఎ: | ఫారెస్ట్ రైట్స్ యాక్ట్, 2006 (అటవీ హక్కుల చట్టం) |
| ఐటియాక్ట్: | ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (సవరణ) చట్టం, 2008 (సమాచార, సాంకేతిక పరిజ్ఞానం (సవరణ) చట్టం. |
| ఐటిపిఎ: | ఇమ్మోరల్ ట్రాఫిక్ (ప్రెవెన్షన్) యాక్ట్, 1956 (అనైతిక మనుషుల రవాణా నిరోధక చట్టం) |
| జెజె యాక్ట్: | జూవెనైల్ జస్టిస్ (కేర్ & ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్, 2008 (బాల నేరస్తుల (సంరక్షణ, రక్షణ) చట్టం |
| ఎన్‌సిపిసిఆర్: | నేషనల్ కమీషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (జాతీయ బాలల హక్కుల పరిరక్షణ చట్టం) |
| ఎన్‌జిఒ: | నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్ (ప్రభుత్వేతర సంస్థ) |
| ఎన్ఎంపి: | నేషనల్ మైనింగ్ పాలసీ (జాతీయ గనుల విధానం) |
| ఎన్ఆర్ఇజిఎ: | నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్, 2005 (జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం) |
| పిటిఆర్: | ప్యూపిల్, టీచర్ రేషియో (విద్యార్థులు-ఉపాధ్యాయుల నిష్పత్తి) |
| పోక్సో: | ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ ఆఫెన్సెస్, 2012 (లైంగిక నేరాల నుంచి పిల్లలకు రక్షణ) |
| రెపా: | రైటు టూ ఎడ్యుకేషన్ ప్రొటెక్షన్ అథారిటీ (విద్యాహక్కు రక్షణ సంస్థ) |
| ఆర్‌టిఇ: | రైట్ టు ఫ్రీ అండ్ కంపల్సరీ ఎడ్యుకేషన్ యాక్ట్, 2009 (ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టం) |
| ఎస్‌సిపిసిఆర్: | స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (పిల్లల సంరక్షణకు ప్రభుత్వ కమిషన్) |
| ఎన్‌సిఎల్‌పి: | నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్ట్ (జాతీయ బాలకార్మికుల కార్యక్రమం) |
| డిఐఎస్ఇ: | డిస్ట్రిక్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్స్ ఫర్ ఎడ్యుకేషన్ (జిల్లా విద్యా సమాచార వ్యవస్థలు) |
| యుఎన్‌సిఆర్‌సి: | యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ది రైట్స్ ఆఫ్ ది చైల్డ్ (ఐక్యరాజ్య సమితి బాలల హక్కుల ఒడంబడిక) |
| ఎస్ఎంసి: | స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (పాఠశాల నిర్వహణ కమిటీ) |

# విషయసూచిక


| | |
|---|---|
| పరిచయం : పిల్లలు మైనింగ్ | 1 |
| పిల్లలు, మైనింగ్‌పై సమాచార గైడ్ | 3 |
| మైనింగ్, పిల్లల హక్కులు | 5 |
| మైనింగ్, దానిలోని రకాలు | 7 |
| స్థానిక ప్రజలపై మైనింగ్ ప్రభావాలు | 8 |
| మైనింగ్ చట్టాలు | 13 |
| మైనింగ్ ప్రాంతాల్లో మనం ఏమి చేయగలం? | 15 |
| పిల్లలు-మైనింగ్ – సంబంధం ఎక్కడ? | 19 |
| మైనింగ్ పిల్లలు, చట్టం | 21 |
| పిల్లల హక్కులేమిటి? | 22 |
| అంతర్జాతీయ చట్టం | 24 |
| భారత చట్టాలు | 27 |
| మైనింగ్ ప్రాంతాల్లో చిన్న పిల్లలు | 28 |
| మైనింగ్ పిల్లలు, వారి విద్యాహక్కు | 30 |
| సంరక్షణ, రక్షణ అవసరం ఉండి చట్టంతో | 32 |
| ఘర్షణ పడుతున్న పిల్లల హక్కులు | 34 |
| బాలకార్మికులు, మైనింగ్ | 37 |
| మైనింగ్, అక్రమరవాణాకు గురైన పిల్లలు | 40 |
| మైనింగ్ పిల్లలు, లైంగిక పీడన | 43 |
| అనుబంధం- 1 | 45 |

# పరిచయం: పిల్లలు, మైనింగ్[1]

గనుల మంత్రిత్వశాఖ ప్రధాన విధి మైనింగ్. మైనింగ్‌లో జరిగే అనేక ఉల్లంఘనలు, మానవ హక్కులు, ముఖ్యంగా పిల్లల హక్కుల ఉల్లంఘనలు, గనులశాఖపరిధిలోకి రావు. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత వేరేశాఖది. దీని కారణంగా బాధిత పిల్లలకు న్యాయం జరిగేటట్టు చూడటంలో ఎన్నో అవరోధాలు ఎదురవుతున్నాయి.

ఆదివాసి ప్రాంతాలలో మైనింగ్ కారణంగా ప్రజలు భూమిని కోల్పోయారు. అడవులు హరించుకు పోయాయి. నిరాశ్రయత, వనరుల విధ్వంసం వల్ల పిల్లలకు పోషకాహారం లేకుండా పోయింది. రెవెన్యూ అధికారులకు ఇవన్నీ అనవసరం. వారిపనల్లా మైనింగ్ కోసం భూమిని సేకరించడం. ఎందుకంటే మైనింగ్ 'ప్రజాప్రయోజన' కార్యకలాపం. కనుక పిల్లల ఆరోగ్యం, వారి ఆహార అవసరాలు వారి పరిధిలోకిరావు. పిల్లలకు పోషకాహారాన్ని అందించి, బాలల మరణాలకు సంబంధించిన అంశాలపై దృష్టి సారించే బాధ్యత స్త్రీ, శిశుసంక్షేమశాఖది. అయితే మైనింగ్ లీజులు మంజూరు చేసేటప్పుడు పిల్లల ఆహార లభ్యతపై మైనింగ్ చూపే దుష్ప్రభావాల గురించి స్త్రీ, శిశుసంక్షేమశాఖతో ఎవరూ సంప్రదించరు. ఈ శాఖ అమలు చేసే అనుబంధ పోషకాహార పంపిణీ పథకాలు, వాటిని పూర్తిగా అమలు చేసిన చోట కూడా ( చాలా చోట్ల ఈ ఆహార పంపిణీ జరగడం లేదని అధ్యయనాల్లో తేలింది) పిల్లలకు అవి ఏమాత్రం ఉపయోగపడవు. మైనింగ్ ప్రాంతాల్లో పోషకాహార లోపంతో పిల్లల మరణాలు కొనసాగుతూనే ఉంటాయి.

మైనింగ్ సృష్టించిన పేదరికం వల్ల అనేక మంది పిల్లలు బడులకు వెళ్ళడం లేదు. పిల్లలు సక్రమంగా బడులకు వెళ్ళేటట్లు,పిల్లలంతా బడుల్లో చేరేటట్లుచూడవలసినబాధ్యత విద్యాశాఖది. అయితే ఆబాధ్యతను తల్లిదండ్రులపై నెట్టివేసి పిల్లలు బడిమానేయడానికి తల్లిదండ్రులనే కారణంగా చూపిస్తున్నారు. మేము సందర్శించిన ప్రతి మైనింగ్ ప్రాంతంలోను పిల్లలు తాము బడి మానేయడానికి మైనింగ్ వల్ల పెరిగిన పేదరికం, అప్పులే కారణమని చెప్పినా బడిమానేసే పిల్లల సంఖ్య,
బాల కార్మికుల సంఖ్య పెరగడానికి మైనింగ్ కార్యకలాపాలు, మైనింగ్ కంపెనీ బాధ్యత అని ప్రభుత్వం ఒప్పుకోదు.

పిల్లలు బడులకు వెళ్ళకపోవడానికి ప్రధాన కారణం వారి తల్లిదండ్రులు చనిపోయిన కారణానో లేక తీవ్ర అనారోగ్యానికి గురైన కారణంగానో తప్పని సరై వారే గనుల్లో పని చేయాల్సి రావడం. కార్మికశాఖ అడ్డగోలుగా గనుల్లో అసలు బాలకార్మికులే లేరని తేల్చేస్తున్నది. సమాచార హక్కు కింద దాఖలు చేసిన అనేక దరఖాస్తులకు కార్మికశాఖ అదే సమాధానం ఇచ్చింది. అలాగే విద్యాశాఖ అధిక సంఖ్యాకులైన పిల్లలు బడులకు వెళుతున్నారని లేదా జాతీయ బాలకార్మిక పథకం (ఎన్‌సిఎల్‌పి) సంరక్షణలో ఉన్నారని చెబుతోంది. అయితే అనేక మంది పిల్లలు బడివానివేసి వివిధ రంగాల్లో కార్మికులుగా ఉన్నారని జనగణన వివరాలు, విద్యాశాఖ వారి డిఐఎస్ఇ కార్డులు, మేము క్షేత్ర స్థాయిలో నిర్వహించిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాం. చాలా కొద్ది మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో మాత్రమే ఎన్‌ఎల్‌సిపి స్కూళ్ళు ఉన్నట్లు మా పరిశీలనలో తేలింది. వలస గని కార్మికులకు సరైన గూడు కూడా ఉండదు. గని ప్రదేశమే వారి నివాసం, ఆటస్థలం కూడా. వలస కార్మికులు ఏ ప్రభుత్వశాఖ పరిధిలోకిరారు. వారికి కనీస అభివృద్ధి సదుపాయాలు కల్పించవలసిన బాధ్యత ఏ శాఖ మీదా లేదు. కనుక వారికి గృహవసతి లేదు, భూమి హక్కులేదు. వలస కార్మికుల కుటుంబాలకు రేషన్ కార్డులు ఉండవు. తగినంత ఆహారాన్ని బయట కొనుగోలు శక్తి వారికి లేకపోవడంతో వారి పిల్లలు ఆహార లోపంతో బలహీనంగా ఉంటారు. నివాస ధ్రువీకరణ, ఒక స్థిరమైన గుర్తింపుపత్రాలు లేకపోవడంతో రెవెన్యూ అధికారులు వారికి రేషన్ కార్డులు ఇవ్వరు. మైనింగ్ కార్యకలాపాలు నీటి వనరులను హరించి వేయడం లేదా వాటిని మానవ వినియోగానికి పనికిరాని విధంగా కలుషితం చేయడంతో తాము నీటి కోసం తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నామని మైనింగ్ ప్రాంతాల్లోని మహిళలు వాపోయారు. మైనింగ్ ప్రాంతాల్లో చెరువులు, కుంటలు ఇంకిపోయినట్లు, నదులు, వాగులు దారి మళ్ళినట్టు, భూగర్భజలాలు అడుగంటినట్లు మా పరిశీలనలో వెల్లడైంది. ఆ ప్రదేశాల్లో మిగిలి ఉన్నదల్లా మైనింగ్ గోతుల నుంచి వచ్చే విషపూరిత నీటితో నిండిన మురికి గుంటలు. మేము సందర్శించిన మైనింగ్ ప్రాంతాల్లో పిల్లలు మైనింగ్ వల్ల కలుషితమైన నీటిని వాడవలసి రావడం, నీటి కొరత కారణంగా నీరు, గాలి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులతో బాధపడుతుండటం కనిపించింది.

అనేక ప్రాంతాల్లో మహిళలు తాగడానికి పనికి రాని విధంగా ఉన్న నల్లటి, మురికి నీటితో ఉన్న కుండలను మాకు తమదికాదని స్థానిక పంచాయితీ మునిసిపాలిటీ అంటాయి. మైనింగ్ లీజులు ఇచ్చేటప్పుడు నీటివనరుల మంత్రిత్వశాఖను ఎన్నడూ సంప్రదించరు గనుక మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో నీటి వనరులను నియంత్రించే, పరిరక్షించే బాధ్యత నుంచి ఆ శాఖ తప్పించుకుంటుంది. మైనింగ్ ప్రాంతంలోని ఈ నీటి సమస్య అక్కడి పిల్లల ఆరోగ్యం, పారిశుధ్యం మీదే కాక దిగువనున్న విస్తారమైన ప్రాంతాల్లోనూ దుష్ప్రభావం చూపుతుంది. రైతులకు సాగునీరు కరువై ఆహారభద్రత దెబ్బతినడంతో పాటు విష పదార్థాలు నీటి వనరుల్లో చేరి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి.

1 Dhaatri Resource Centre for Women and Children – Samata, Vishakhapatnam, HAQ: Centre for Child Right

## తెల్లమట్టి నుంచి కిరోసిన్ తీయడం ఇల్లక్కల్, కర్నాటక

మట్టి నుంచి పిల్లలచేత కిరోసిన్ తీయించడం ఏమిటని ఆశ్చర్యపోతున్నారు? ఇది చిత్రమో, కొత్త ఆవిష్కరణోకాదు. ఒక జాతిగా మనం ఏ స్థాయికి దిగజారామో తెలియజేసే ఉదంతం ఇది.

గ్రానైట్ రాళ్ళను కట్ చేసి పాలిష్ చేసినప్పుడు గ్రానైట్ ఫ్యాక్టరీల్లో వెలువడే తెల్ల మట్టిపై బాలికలు, మహిళలు కూర్చుని ఉన్నారు. సగం గట్టిగా, సంగం మెత్తగా ఉన్న ఈ తెల్లమట్టిని వారు చేతులతో తీసి ఇనుప గమేళాలలో వేస్తున్నారు. దానిపై నీరు పోసి గోధుమ పిండిని కలిపినట్టు కలుపుతుంటారు. దానిపైన కిరోసిన్ తేలేవరకూ అలానే చేతులు పడిపోయేటట్టు మట్టిని కలుపుతూనే ఉంటారు. అలాపైకి తేలిన కిరోసిన్‌ను చేతుల్నే గరిటలుగా ప్లాస్టిగ్ డబ్బాల్లోకి పంపుతారు. ఇలా కొంత కిరోసిన్ తయారయ్యాక దాన్ని ఖాళీ నీళ్ళ సీసాలలో నింపుతారు. సాయంత్రం 'కాంట్రాక్టర్' వచ్చి లీటరుకు రూ॥10 చొప్పున వారి నుంచి ఆ సీసాలు కొంటాడు. దాన్ని అతను ఫ్యాక్టరీలకు లీటరు రూ॥ 18.20కి అమ్ముతాడు. తాము వడకట్టిన కిరోసిన్‌ను ఆడపిల్లలు, మహిళలు తమ ఇళ్ళకు తీసుకు వెళ్ళడానికి వీల్లేదు. వాళ్ళు తప్పని సరిగా కాంట్రాక్టర్‌కే అమ్మాలి. మహా అయితే అతన్ని బ్రతిలాడి అంతో ఇంతో ఇంటికి తీసుకెళ్ళవచ్చు.

కర్నాటకలోని ఇల్లక్కల్‌లో గ్రానైట్ మార్కెట్ వర్ధిల్లుతోంది. ఉత్తమ నాణ్యత గలిగిన గ్రానైట్‌ను ఎగుమతి చేస్తారు. ప్రధానంగా చైనాకు ఇది వెళుతోంది. చౌకైన, నాణ్యమైన గ్రానైట్ కోసం చైనా కొనుగోలు దారులు వాళ్ళ దేశం నుంచి ఇక్కడికి వస్తారు.

తెల్లపొడి గుట్టలతో చుట్టుపక్కల పల్లెలన్నీ, నిండిపోతున్నాయి. వాటిని వేలం వేయడం వంటిది ఏమీలేదు. ఆ పొడిని అలాపడేసి సారవంతమైన నేలను పాడు చేస్తున్నారంతే. చట్టాలను తయారు చేసిన ఏ వ్యక్తి ఇంత ప్రమాదకరమైన వృత్తి ఒకటి ఉంటుందని ఊహించి ఉండదు. ఆ తెల్లపొడిని నిరంతరం నలుపుతుండే చేతులు మొద్దు బారిపోతాయి. నిరంతరం కిరోసిన్‌లో ఉండటం వల్ల పాడైపోతాయి. ఆడ పిల్లలు ఈ పని కోసం చదువుమానేస్తారు. ఇక్కడ కూడా అదే కథ! వ్యవసాయం, నేతపని గిట్టుబాటు కాక పిల్లలు ఈ పనులకు వెళ్ళాల్సి వస్తోంది. ప్రపంచీకరణ, స్వేచ్ఛామార్కెట్‌కు మనం చెల్లిస్తున్న మరో మూల్యం ఇది!

'మన మైనింగ్ పిల్లలు – కర్నాటకలోని బళ్ళారి జిల్లాలో ముడి ఇనుము, గ్రానైట్ గనుల్లో బాలకార్మికులపై నిజనిర్ధారణ కమిటీ నివేదిక, 2005

# పిల్లలు, మైనింగ్‌పై సమాచార గైడ్

## సామాజిక సమాచారగైడ్ అవసరం ఏమిటి?

దేశ వ్యాప్తంగా మైనింగ్ ప్రాంతాల్లో ఎంతో మంది పిల్లలు పెరుగుతున్నారు. మైనింగ్ వారి జీవితాలపై ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభావం చూపుతుంది. వీరినే మనం మైనింగ్ పిల్లలుగా పిలుస్తున్నారు.

కారణమేదైనా మైనింగ్ సమస్యలపై పని చేసేటప్పుడు పిల్లలకు సంబంధించిన అంశాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. మరోవైపు పిల్లల సంక్షేమం కోసం పాటు పడే బృందాలకు మైనింగ్ గురించి, పిల్లలపై దాని ప్రభావాల గురించి అవగాహన చాలా తక్కువగా ఉంటుంది. గతకొన్ని సంత్సరాలలో ఈఅంశాలకు, బృందాలకు మధ్య సమన్వయం సాధించవలసిన అవసరం పెరిగింది.

ఈసామాజిక సమాచార గైడ్ నిర్దిష్టంగా మైనింగ్ వల్ల ప్రభావితులైన పిల్లల సమస్యల పరిష్కారానికి తోడ్పడుతుంది. స్థానిక ప్రజలలో పని చేసే (సిబిఓ) సంస్థలు, వ్యక్తులు మైనింగ్, తత్సంబంధిత కార్యకలాపాలు స్థానికులపైన, వారి వనరులపైన, పిల్లలపైన ఎటువంటి దుష్ప్రభావం చూపుతున్నాయో అర్థం చేసుకునేట్టు చేయడం ఈగైడ్ ఉద్దేశం.

ఐఎక్యూ: సెంటర్ ఫర్ చైల్డ్‌రైట్స్, ధాత్రిరిసోర్స్ సెంటర్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్– సమితి 2010లో "గనుల్లో భారతదేశపు పిల్లల బాల్యం భారత్‌లోని బాలలపై మైనింగ్ ప్రభావాలపై ఒక నివేదిక" శీర్షికతో తయారు చేసిన ఒక నివేదిక దేశంలో మైనింగ్ ప్రాంతాల్లో నివసించే, పని చేసే, మైనింగ్ దుష్ప్రవాలకు, దోపిడీకి గురవుతున్న పిల్లల జీవితాలను కళ్ళకు కట్టింది.

కనుక ఈ గైడ్ మైనింగ్ ప్రాంతాల్లో పని చేస్తున్న వ్యక్తులు, సంస్థలు, సమూహాలు పిల్లల హక్కులపై అవగాహన పెంచుకుని వారి రక్షణకు దేశంలో అమల్లో ఉన్న చట్టాలను ఉపయోగించుకునేందుకు వీలు కల్పిస్తుంది.[2]

### ఈ గైడ్‌ను ఎవరు ఉపయోగించవచ్చు?

మైనింగ్ పిల్లల హక్కుల కోసం పని చేసే వారు ఈ గైడ్‌ను ఉపయోగించవచ్చు. దీని ఉపయోగించే వారిలో ఈ కింది వారు ఉంటారు.

- ❖ పిల్లల హక్కుల గురించి పాటు పడేవాళ్ళు, మైనింగ్ పిల్లల అవసరాల తీర్చాలనుకునే వాళ్ళు.
- ❖ మైనింగ్, భూమిహక్కులు, నిరాశ్రయత అంశాలపై స్థానిక ప్రజలలో పనిచేసేవాళ్ళు, ప్రభావిత పిల్లల అవసరాలను, హక్కులను గురించి పని చేసేవారు.
- ❖ మైనింగ్ ముప్పును ఎదుర్కొంటున్న ప్రజలు మైనింగ్ పిల్లలకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేటట్లు వారికి అవసరమైన శిక్షణ ఇచ్చే వ్యక్తులు.
- ❖ మైనింగ్ పిల్లల హక్కులను పరిరక్షించే చట్టాల గురించి మరింతగా తెలుసుకునే ఆసక్తి ఉన్న న్యాయవాదులు, విద్యావేత్తలు, పరిశోధకులు.
- ❖ మైనింగ్ ప్రాంతాలలో పిల్లల హక్కులను పరిరక్షించే విధానాలు, చట్టాల అమలులో ప్రమేయం ఉన్న ప్రభుత్వ

### ఈ గైడ్‌లో మేము ప్రోత్సహిస్తున్న మానవహక్కులు ఏవి?

- ❖ మనుగడ, ఆహార, పోషకాహార, ఆరోగ్య సంరక్షణహక్కు
- ❖ పిల్లల విద్య, అభివృద్ధిహక్కు
- ❖ అన్ని రకాల దోపిడి, పీడనల నుంచి విముక్తం పొందే హక్కు
- ❖ నిర్ణయాధికారంలో భాగస్వాములయ్యే హక్కు

2 India's Childhood in the "Pits"—A Report on the Impacts of Mining on Children

ఒక ప్రత్యేక బృందంగా పిల్లలకు వారి సొంత హక్కులు ఉన్నాయన్న విశ్వాసానికి ఈ మానవహక్కుల విలువలే పునాది.  ఈ సామాజిక సమాచారగైడ్ (సిఆర్‌జి)లో మేము ప్రధానంగా దృష్టి కేంద్రీకరించే హక్కులు ఇవే.

## ఈ గైడ్‌ను బాగా ఎలా ఉపయోగించుకోవచ్చు?

**ఈ గైడ్‌ను చక్కగా ఉపయోగించుకోడానికి కొన్ని మార్గాలు**

- మానవహక్కులు, పిల్లల హక్కుల నియమాలు, విలువలను అర్థం చేసుకోడానికి గైడ్‌ను చదవడంతో మొదలుపెట్టండి.
- కొన్ని సెక్షన్లలో ఇచ్చిన సూచనలను చదివి, అనుసరించడం ద్వారా అవగాహన పెరిగి, కొన్ని సమస్యలకు పరిష్కారం కనిపిస్తుంది.
- మైనింగ్ పిల్లలను గుర్తించి వారి పరిస్థితిని మదింపు చేయడం ముఖ్యం. ఒకసారి ఇలా గుర్తించే పని పూర్తయితే ఆ పిల్లలకు వారి హక్కులను కల్పించే పని సులభమవుతుంది.
- బయటి సంస్థల జోక్యం, చట్టాలు, అంతర్జాతీయ ఒప్పందాల ద్వారా అటువంటి పిల్లలకు ఎలామేలు చేయవచ్చన్న దానిపై వ్యూహాలను రూపొందించాలి.
- మైనింగ్ పిల్లల హక్కుల రక్షణ, హింస, వివక్ష, దోపిడీ నిర్మూలనకు స్థానిక ప్రజలను సమీకరించాలి.
- మైనింగ్ ప్రాంతాల్లో పిల్లలహక్కుల రక్షణకు సామాజిక కార్యకర్తలు, వ్యక్తులు, ఈ లక్ష్యాలతో పని చేసే ఇతరుల ఈ గైడ్ సాయంతో శిక్షణ ఇవ్వవచ్చు.
- జిల్లా అధికారులు, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎన్‌సిపిసిఆర్ లాంటి కమిషన్లు మైనింగ్ పిల్లల సమస్యలను గురించి వాటి  పరిష్కారానికి చర్యలు తీసుకునేలా ఒప్పించడానికి ఈ గైడ్‌సాయంతో మార్గాలు అన్వేషించవచ్చు.
- మైనింగ్ ప్రాంతాల్లోని పిల్లల సమస్యల గురించి అవగాహన పెంచడానికి నెట్‌వర్క్‌లు, కూటములు, బృందాలు ఏర్పాటు చేసి ఈ గైడ్ సాయంతో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించవచ్చు.

# మైనింగ్, పిల్లల హక్కులు

## భారత్‌లో మైనింగ్, స్థూల పరిశీలన

భారత్‌లో మైనింగ్‌కు సుదీర్ఘమైన చరిత్ర ఉంది. నాలుగు ఇంధనాలు, 11 లోహ, 52 లేహేతర, మూడు అణు, 22 చిన్న తరహా (నిర్మాణ, ఇత ర సామగ్రితోసహా) 88 ఖనిజాల మైనింగ్ దేశంలో జరుగుతుంది.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నంచి పరిమాణంలోను, విలువలోనూ దేశంలో ఖనిజోత్పత్తి గణనీయంగా పెరిగింది.

పెరుగుతున్న నీటి వనరుల కొరత, నీటికోసం భూమిని విస్తారంగా తవ్విన దృష్ట్యా ఖనిజాల మీద ఆదాయం కంటే మనం చాలా విలువైన నీటి ని మితిమీరి వాడేశామని అనిపిస్తోంది.

ప్రస్తుత స్థాయి ఖనిజాల తవ్వకం, భావి అవసరాలు, కొత్త టెక్నాలజి వీటన్నింటి పర్యవసానాలను దృష్టిలో పెట్టుకుని మన దేశ ఖనిజవనరులక ు సంబంధించిదీర్ఘకాలిక విధానాలను రూపొందించాల్సి ఉంది. మైనింగ్ చట్టాలు స్థిరత్వానికి వీలు కల్పించడంతో పాటు దీర్ఘకాలంలో పునర్విని యోగ వనరులకు మరలేందుకు అనువుగా ఉండాలి.

కానీ వాస్తవం మాత్రం అందుకు భిన్నంగా ఉంది. మైనింగ్ రంగంలో అస్తవ్యస్త పరిస్థితి నెలకొని ఉంది. సరైన నియంత్రణలేదు. దేశంలోనడుస్తున్న గనులు ఎన్నో కచ్చితమైన లెక్కలు లేవు. చెప్పే వాళ్ళను బట్టి లెక్కలు మారుతూ ఉ ంటాయి. కానీ నిజానికి చట్టం ప్రకారం నడిచే గనులకు మించి ఎన్నో రెట్ల అక్రమ గనులు నడుస్తున్నాయి.[3]

3 Dhaatri Resource Centre for Women and Children – Samata, Vishakhapatnam, HAQ: Centre for Child Childhood in the "Pits"—A Report on the Impacts of Mining on Children in India.

## గణాంకాల ద్వారా స్థూల పరిశీలన

Table 1.1: భారత్‌లో గనుల రంగంలో సహజ, మానవ వనరులు

| క్ర.సం. | రాష్ట్రం | ఆదవుల | ఆక్రమణ | రాయల్టీ | సగటు దినసరి ఉద్యోగులు | లీజులు | లీజు విస్తీర్ణం |
|---|---|---|---|---|---|---|---|
| | | | విస్తీర్ణం | రూ. కోట్లలో | సంఖ్య | సంఖ్య | హెక్టార్లలో |
| | | | | (3 సం. సగటు) | (4 సం. సగటు) | | |
| | | సంఘటనలు | వాక్టార్లలో | 2007-10 | 2007-11 | | |
| | | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1. | రాజస్థాన్ | 232 | 6880.39 | 800.29 | 13200 | 2587 | 106479.18 |
| 2. | ఒరిస్సా | 172 | 18385.57 | 474.01 | 28652 | 528 | 76356.67 |
| 3. | ఆంధ్రప్రదేశ్ | 205 | 19838.54 | 281.86 | 7551 | 1948 | 71072.74 |
| 4. | కర్నాటక | 169 | 12075.45 | 250.92 | 13821 | 615 | 46784.85 |
| 5. | జార్ఖండ్ | 126 | 13804.58 | 156.38 | 11720 | 330 | 34059.58 |
| 6. | గుజరాత్ | 55 | 9927.11 | 192.10 | 8555 | 1125 | 30817.62 |
| 7. | మధ్యప్రదేశ్ | 174 | 15094.70 | 250.59 | 9855 | 963 | 28524.2 |
| 8. | గోవా | 52 | 1863.25 | 113.28 | 6052 | 337 | 24445.80 |
| 9. | చత్తీస్‌గఢ్ | 126 | 27220.44 | 259.02 | 11377 | 314 | 20143.54 |
| 10. | మహారాష్ట్ర | 119 | 3730.66 | 90.49 | 5698 | 254 | 16312.35 |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | | |
| 11. | హర్యాణ | 0 | 0 | 0.06 | - | 110 | 11638.53 |
| 12. | తమిళనాడు | 31 | 380.34 | 107.2 | 5498 | 925 | 11180.67 |
| 13. | ఉత్తర్ ప్రదేశ్ | 5 | 2006.44 | - | 1265 | 88 | 9290.11 |
| 14. | ఉత్తరాఖండ్ | 23 | 272.66 | - | 1271 | 69 | 3077.78 |
| 15. | కేరళ | 1 | 29.2 | 7.7 | 1716 | 85 | 2943.33 |
| 16. | జమ్మూ కాశ్మీర్ | 0 | 0 | 2.93 | 51 | 57 | 2671.84 |
| 17. | హిమాచల్ ప్రదేశ్ | 60 | 1664.07 | 40.16 | 663 | 54 | 2665.09 |
| 18. | బీహార్ | 10 | 418.17 | 2.69 | 296 | 11 | 2074.72 |
| 19. | మేఘాలయ | 1 | 116.59 | 7.26 | 391 | 22 | 1448.53 |
| 20. | అస్సాం | 82 | 166.88 | 0.77 | 415 | 8 | 829.5 |
| 21. | పశ్చిమ బెంగాల్ | 6 | 281.8 | - | 605 | 53 | 780.64 |
| 22. | సిక్కిం | 1 | 0.05 | - | - | 3 | 96.32 |
| 23. | అండమాన్, నికోబార్ దీవులు | 8 | 19.59 | - | - | - | - |
| 24. | అరుణాచల్ ప్రదేశ్ | 16 | 103.47 | - | - | - | - |
| 25. | పంజాబ్ | 1 | 0.002 | - | - | - | - |
| 26. | త్రిపుర | 17 | 27.31 | - | - | - | - |
| | మొత్తం | | | 1692 | 134307.23 | 3037.71 | 128652 |

**గమనిక:** ఈ సంఖ్యలు ఇంధనేతర, ప్రధాన ఖనిజాలకు (లోహ, లోహేతర) సంబంధించినవి. వీటిలో అణు, చిన్న తరహా ఖనిజాలు కూడా లేవు. అటవీ అక్రమణ 1-3-2011 వరకు.

లీజు, లీజు విస్తీర్ణం 65 ఖనిజాలకు (ఇధనం, అణు, చిన్న తరహా) సంబంధించింది

## మైనింగ్, దానిలో రకాలు

భూమి ఉపరితలంలో నుంచి (గుట్టలు, మైదానాలు) భూమి లోపల నుంచి (భూగర్భం) భూమి మీద నుంచి ఉపరితలం, తక్కువ లోతు ప్రదేశం నుంచి యంత్రాలు, శ్రామికుల సాయంతో ఖనిజాలను సేకరించడమే మైనింగ్. ఖనిజాల వెలికితీతలో అనేక పద్ధతులు ఉన్నప్పటికీ స్థూలంగా అవన్నీ మూడు రకాల కిందకు వస్తాయి.[4]

- ఉపరితర మైనింగ్,
- ఉపరితలానికి దిగువ మైనింగ్
- యధాతథ మైనింగ్
- సముద్ర లోతుల్లో మైనింగ్

**భారత్‌లో మైనింగ్, దాని తరగతుల గురించి ఇక్కడ క్లుప్తంగా చర్చిద్దాం.**

- ఉపరితల మైనింగ్‌లో రెండు ప్రధానమైన రకాలు ప్లేసర్ మైనింగ్, ఓపెన్ కాస్ట్‌మైనింగ్.
  - ప్లేసర్ మైనింగ్‌ను అల్లూవియల్ మైనింగ్ అని కూడా పిలుస్తారు నదులలో పూడికతీత ద్వారా విలువైన ఖనిజాల అన్వేషణ జరుగుతుంది. స్లూయి సింగ్ (మట్టిని నీళ్ళతో కలిపి వడకట్టడం), పూడిక తీత (డ్రెడింగ్), ప్లేసర్ మైనింగ్‌లో భాగమే. ఇక ఓపెన్ కాస్ట్ మైనింగ్‌లో అయితే ఖనిజం, వ్యర్థాలు, లోతు, మిగతా భూభాగంతో మైనింగ్ ప్రదేశపు సంబంధం వంటివి స్పష్టంగా కనిపిస్తాయి.
  - ఓపెన్ కాస్ట్ మైనింగ్ (దీన్ని ఓపెన్ పిట్ మైనింగ్)గా కూడా పిలుస్తారు. విస్తారమైన ప్రాంతాన్ని చిన్నాభిన్నం చేస్తుంది. పెద్ద మొత్తంలో భూగర్భజలాలు వృధా అవుతాయి. అలాగే భారీ పరిమాణాల్లో ఘన (తరచుగా విషపూరితమైన వ్యార్థాలు) తయారవుతాయి. అంతేగాక ఓపెన్ కాస్ట్ మైనింగ్ పెద్ద పెద్ద గోతులను మిగుల్చుతుంది. ముఖ్యంగా గట్టిరాళ్ళను తవ్వడానికి ఈ మైనింగ్ జరుగుతుంది. బొగ్గు మైనింగ్ ఓపెన్ కాస్ట్ తరహాతో పాటు భూగర్భంలోకూడా జరుగుతుంది. చిన్న తరహా మైనింగ్‌ను కూడా ఈ తరగతిలో చేర్చవచ్చు. ఒక వ్యక్తి లేదా ఒక చిన్న బృందం కూడా చిన్న తరహా మైనింగ్ చేపట్టవచ్చు. అటువంటప్పుడు ఖనిజాన్ని నలగొట్టడానికి మిల్లులను వాడవచ్చు.
- ఉపరితలంలోపలి (సబ్‌సర్ఫేస్) మైనింగ్‌ను భూగర్భ మైనింగ్ అని అంటారు. బొగ్గు వంటి ఖనిజాల వెలికితీతకు నేలను తవ్వడం, డ్రిల్లింగ్ చేయడం చేస్తారు. సొరంగాలు, ఫాప్టుల ద్వారా ఖనిజాన్ని బయటికి తీస్తారు. డైనమైట్ వంటి పేలుడు పదార్థాలను ఉ పయోగించి నేలను తవ్వడం సంప్రదాయక మైనింగ్ పద్ధతుల్లో ఒకటి. దీనివల్ల భూమి ఎక్కువగా దెబ్బతినదు గాని గనుల్లో పని చేసే వాళ్ళకు, గనుల సమీపంలో నివసించే వారికుటుంబాలకు దీని వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. మరో సంప్రదాయ పద్ధతి కొండపై భాగాలను పేల్చివేసి లోపలి ఖనిజాలను గ్రహించడం ఈ పద్ధతిలో పెద్ద మొత్తంలో వ్యర్థాలు తయారవుతాయి. తరచుగా వీటిని పక్కనే ఉండే లోయల్లో, వాగుల్లో పడవేస్తారు. మామూలుగా ఇలా మైనింగ్ జరిగే ఖనిజాలు బొగ్గు, సిమెంటు తయారీకి వాడే సున్నపురాయి.
- యధాతథమైనింగ్ (ఇన్‌సిట్లు) చాలా అరుదైన మైనింగ్ పద్ధతి ఇందులో నేల పైనగాని లోపలగాని తవ్వడం ఉండదు. ఒకపెద్ద ముడిధాతువు గుట్టపై అసయనేడ్ ద్రవం (ఇది ప్రాణాంతకం) చల్లుతారు. ఆ తరువాత కరిగిన ఖనిజాలను గుట్ట అడుగునుంచి తీసుకుంటారు. బంగారం, వెండి వంటి లోహాల మైనింగ్ ఇలా జరుగుతుంది. అటు ఇటు చెందిన సైనేడ్ పశువులు, పక్షులతో పాటు మనుషులను కూడా చంపుతుంది. తాగే నీరు లేదా సాగు నీరు కూడా విషపూరితమవుతుంది.
- సముద్ర లోతుల్లో మైనింగ్ అనేది మిగతా వాటితో పోలిస్తే కొత్తది. సముద్రతలంలో ఇది జరుగుతుంది. సముద్రంలో లోహాలు లభించే ప్రదేశాలు సముద్ర తీరానికి 1400–3700 మీటర్ల లోతులో ఉంటాయి. వెండి, బంగారం, రాగి, మాంగనీసు, కోబాల్ట్, జింగ్ వంటి విలువైన లోహాలను సల్ఫైడ్ నిక్షేపాలు సృష్టిస్తాయి. హైడ్రాలిక్ పంప్‌లు లేదా బకెట్ వ్యవస్థలను ఉ ప యోగించే యంత్రాల ద్వారా ఈ సల్ఫైడ్ నిక్షేపాలను వెలికితీసి శుద్ధి చేస్తారు. మిగతా అన్ని మైనింగ్ కార్యకలాపాల మాదిరిగానేసముద్రల లోతుల్లో జరిగే మైనింగఎ కారణంగా పర్యావరణానికి, పరిసర ప్రాంతాలకు జరిగే నష్టం[5]



4 Sanjay Sah, Head, Energy and Minerals, CRISIL Risk and Infrastructure Solutions Limited. Forms of Mining in India – Need for Mechanisation – http://crisil.com/pdf/infra-advisory/6-mi 17.01.13.

5 Experimental seabed mining raises concerns in India – http://www.pina.com.fj/index.php?p=pacnews&m=read&o=6891807284ff113797a

## ప్రజలపై మైనింగ్ ప్రభావం[6]

| పట్టిక 1.2: మైనింగ్ వాతావరణంలో ప్రమాదాలు/నష్టాలు: | |
|---|---|
| **ప్రమాదాలు/నష్టాలు** | **సంభవించగల పర్యవసానాలు** |
| ● హీనమైన జీవన పరిస్థితులు (పారిశుధ్యం, తాగునీరు లేకపోవడం,తీవ్రమైన వాతావరణ,భౌగోళిక పరిస్థితులు<br>● సంక్లిష్టమైన సంబంధాలు<br>● దిగజారే సామాజిక పరిస్థితి (నేరాలు, వ్యభిచారం);<br>● సుఖవ్యాధులు, ఎయిడ్స్ వగైరాలకు గురికావడం;<br>● స్త్రీ, పురుషుల మధ్య అసమానత (మగవాళ్లు వచ్చిన ఆదాయాన్నంతాఖర్చుచేసేస్తారు); కుటుంబ, సామాజిక వ్యవస్థల విచ్ఛిత్తి;<br>● బాల కార్మికుల పట్ల హింసాత్మక ధోరణులు;<br>● గని కార్మికుల మధ్య, చుట్టు ప్రక్కల వారితో హింసాత్మక ఘర్షణలు.<br>● శాంతి భద్రతల సమస్యలు | ● నైతిక విలువల క్షీణిత<br>● నేరాలు, హింస కారణంగా గాయపడటం, మరణించడం<br>● పారిశుధ్య లేమి కారణంగా రోగాల బారినపడే అవకాశం<br>● వైద్య సేవల కొరత వల్ల గాయలు, జబ్బుల వల్ల పరిస్థితి క్షీణించే ప్రమాదం |
| Source: International Programme in Elimination of Child Labour, International Labour Offi ce, Eliminating Child Labour in mining and quarrying – Background document World Day Against Child Labour, 12 June 2005; pp.13. | |

## పర్యావరణ ప్రభావాలు

హద్దూ పద్దూ లేని మైనింగ్ కార్యకలాపాలూ ఎప్పుడు పర్యావరణ వినాశనాన్ని కలిగిస్తాయి. ఈ పర్యవసానాలను ఈ కింది విధంగా చూడచ్చు.

- మైనింగ్ వల్ల భారీగా అడవుల నిర్మూలన జరిగి వర్షపాతం తగ్గి, స్థానిక వాతావరణంలో వేడి పెరిగి ఆహారం కరువై జీవజాతులు అంతరించి ఆ ప్రాంత జీవవైవిధ్యం దెబ్బతింటుంది.
- అడవులు నాశనమైనప్పుడు స్థానిక ప్రజలకు ఆహారపదార్థాలు, మూలికలు, చేపలు, వేట జంతువులు, నిర్మాణాలకు వాడే చెట్ల లభ్యత కూడా తగ్గుతుంది.
- మైనింగ్, దానికి సంబంధించిన నిర్మాణ కార్యకలాపాలవల్ల శబ్దం, దుమ్ము, ధూళి, అదురుళ్ళు, కోతలు ఏర్పడి
- గనుల్ని మూసి వేసిన తరువాత కూడా భారీ లోహాలు అనేక సంవత్సరాల పాటు భూగర్భజలాలు, నదీజలాల్లో కలుస్తూ వందల ఏళ్ళపాటు చేపలు, జంతువులు, పక్షులు శరీరాల్లోకి ప్రవేశిస్తాయి.
- మైనింగ్‌కు భారీ పరిమాణాల్లో నీళ్ళు కావాలి. ఒక ఉంగరానికి వాడే బంగారాన్ని తయారు చేయాలంటే 8 వేల లీటర్ల నీరుకావాలి. మైనింగ్ జరిగే ప్రాంతాల్లో తరచుగా నీటి వనరులు వేగంగా హరించుకుపోయి వ్యవసాయం, పాడి కష్టమవుతాయి. తాగడానికి, వంటకు కూడా నీరు దొరకదు.

## ఆరోగ్యంపై ప్రభావాలు

మైనింగ్‌లో అన్ని దశలు, అన్నిరకాల మైనింగ్‌లు మానవారోగ్యంపై దుష్ప్రభావం చూపుతాయి. ఈ ప్రభావాలకు, పర్యావరణపై పడే దుష్ప్రభావాలకు దగ్గర సంబంధం ఉంది. ఒక మనిషికి వచ్చిన వ్యాధికి మైనింగ్ కారణమని, నిరూపించడం చాలా కష్టం కనుక అనారోగ్యాలకు బాధ్యులుగా మైనింగ్ కంపెనీపై దావావేయడం కష్టం. అందుకే వ్యాధులకు దారితీసే పర్యావరణ కాలుష్యాన్ని నివారించడం ముఖ్యం.

- మైనింగ్ దుమ్ముకు కారణంపై వాయుకాలుష్యానికి దారితీసి శ్వాసకోసవ్యాధులు, కళ్ళు దురదలు, మంటలు, చర్మ వ్యాధులకు కారణమవుతుంది.
- మైనింగ్ వల్ల చాలా వరకు తాగు, సాగునీరు కలుషితమవుతాయి. ఈ కాలుష్యం కొన్నిసార్లు వందల ఏళ్ళపాటు కొనసాగుతుంది. గనులనుంచి వెలువడే విషపూరిత జలాలు వేల ఎకరాలదూరంలో ఉన్న పంటల్ని కూడా విషతుల్యం చేస్తాయి. సీసం, పాదరసం, పాషాణం, సైనైడ్ వంటి తీవ్రమైన రోగాలకు, పుట్టుకతో వచ్చే రోగాలకు కారణమవుతాయి. క్యాన్సర్, అంగవైకల్యాలు కూడా సంభవిస్తాయి. కలుషిత జలాలతో పండించిన పంటలు కూడా రోగాలు కలగ జేస్తాయి. చిన్న తరహా, భారీ గనులు గని కార్మికులను, వారి కుటుంబాలను వ్యాధుల బారిన పడేటట్టు చేయడంతో పాటు దిగువ ప్రాంతాల్లో నివసించే ప్రజలపై కూడా దుష్ప్రభావం చూపుతాయి.

6 Dhaatri Resource Centre for Women and Children – Samata, Vishakhapatnam, HAQ: Centre for Child Rights, New Delhi 2010, India Childhood in the "Pits"—A Report on the Impacts of Mining on Children in India.

- రాగి శుద్ధ కారణంగా విషవాయువులు వెలువడిపచ్చదనం నాశనమై మనుషుల్లో వ్యాధులు, పుట్టుకతో అంగవైకల్యాలు ఏర్పడతాయి. యురేనియం మైనింగ్ వల్ల కార్మికులు ఎక్కువస్థాయి రేడియో ధార్మికతకుగురై క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధుల బారినపడతారు.
- భూగర్భ మైనింగ్‌లో ప్రమాదాలు, గని కార్మికులు చిక్కుకుపోయి మరణించడం వంటి సంఘటనలు ఎక్కువ సిలికోసిస్, ఊపిరి తిత్తుల క్యాన్సర్, బ్లాక్‌లంగ్ క్యాన్సర్ వంటి వ్యాధుల వల్ల మరణం,అంగవైకల్యం, పేలుళ్ళు, వరదలు, ఇతర ప్రమాదాలు భూగర్భ మైనింగ్‌లో సాధారణం
- మైనింగ్ కార్యకలాపాలు ముగిసిన తరువాత అనేక దశాబ్దాలపాటు వ్యాధులు స్థానికులను వెంటాడుతాయి.
- మైనింగ్ వల్ల ఇతర, పరోక్ష ఆరోగ్య సమస్యలు ఉంటాయి. నీటి సంబంధ, ఇతర వ్యాధులు అధికంగా ఉంటాయి. పచ్చటి పంట భూములు నాశనమవుతాయి. నీటి వనరులు అడుగంటి పోయి ఆహార సరఫరా వ్యవస్థ దెబ్బతిని పోషకాహారలోపం, సాంస్కృతిక విచిత్తి చోటు చేసుకుంటాయి.

## సామాజిక – ఆర్థిక ప్రభావాలు

స్థానిక ప్రజలపై మైనింగ్ వినాశకరమైన ప్రభావాన్ని చూపగలదు. అడవులు, గిరిజన ప్రాంతాల్లో మైనింగ్ చేయడానికి కంపెనీలకు అనుమతి ఇస్తారు. గనుక సామాజిక విచ్ఛిన్నత ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. స్థానిక ప్రజాసమూహాల నిజమైన సంపద అయిన సామాజిక, సాంస్కృతిక ఆధ్యాత్మిక వ్యవస్థలను పునర్నిర్మించడానికి అనేక సంవత్సరాలు పడుతుంది.

## జీవనోపాధి నిర్మూలన

ఖనిజాలు సారవంతమైన భూముల్లోనే ఉండే అవకాశం ఉన్నందున మైనింగ్ వల్ల భూమి కోల్పోయిన సారాన్ని తిరిగి పొందడం సాధ్యంకాదు. అంతకంతకు ఎక్కువ మొత్తాల్లో మొత్తాల్లో పంట భూముల్ని మైనింగ్‌కు ఇవ్వడం వల్ల ఆయా ప్రాంతాల్లో ఆహార భద్రత దెబ్బ తింటుంది.

నీటి వనరుల కాలుష్యం లేదా ఎండిపోవడం వల్ల వ్యవసాయం, చేపల వేట బాగా దెబ్బతింటాయి. వ్యవసాయ ఉపాధి స్థానాన్ని మైనింగ్ ఉద్యోగాలు ఆక్రమించడంతో స్థానికంగా ఆహారోత్పత్తి క్షీణిస్తుంది. ఆ ప్రదేశాలు మైనింగ్ వల్ల ఆకర్షణకోల్పోయి టూరిజం వంటి సుస్థిర ఆదాయవనరులు దెబ్బతింటాయి. స్థానికుల్లో కేవలం కొద్ది మందికి పెద్ద మొత్తంలో ఆదాయాలు రావడం వల్ల జీవన వ్యయాలు విపరీతంగా పెరిగి ప్రజలు మరింత పేదలవుతారు.

నిరాశ్రయత కారణంగా పిల్లల చదువు, ఆరోగ్యం దెబ్బతింటాయి. కుటుంబాలు కనీస వసతులులేని ప్రదేశాలకు తరలివెళ్ళవలసి వస్తుంది. నిర్వాసితుల పిల్లలు తిరిగి మళ్ళీ పాత పాఠశాలలకు వెళ్ళడం చాలా అరుదు. తల్లిదండ్రులు జీవనోపాధి కోల్పోయి దినసరి కూలీలుగా జీవనం గడపడంతో నిర్వాసితుల పిల్లలు కూడా కుటుంబ మనుగడకోసం పనులకు వెళ్ళె సందర్భాలే ఎక్కువ.

## నిర్భంధ వలసలు

మైనింగ్ సాధారణ పర్యవసానాల్లో ఇది ఒకటి. మైనింగ్ ప్రాంతాల్లోని ప్రజలకు మైనింగ్ ప్రధాన జీవనాధారమవుతుంది. దాంతో వలస పోవడం అనేది మైనింగ్ ముఖ్య పర్యవసానాల్లో ఒకటి అవుతుంది. వాతావరణ అంశాలు, మార్కెట్ పరిస్థితులు, ఖనిజాలకు డిమాండులో హెచ్చుతగ్గుల కారణంగా మైనింగ్ జరిగే ప్రాంతాలు ఎప్పుడు మారుతూ ఉంటాయి. (ధాత్రి రిసోర్స్‌సెంటర్ ఫర్ మైన్ అండ్ చిల్డ్రన్, సమత విశాఖపట్నం) భారత్‌లో మైనింగ్ క్వారీ పనులకోసం వలసల స్థాయి ఎంతో నిర్దిష్టమైన సమాచారం లేకపోయినా మొత్తం మీద వలసలు పెరుగుతున్నాయని తెలుస్తోంది. ఇలా వలస వెళ్ళే వాళ్లలో 14 ఏళ్ళలోపు పిల్లల సంఖ్య 90 లక్షల వరకు ఉంటుందని అంచనా.

# ఇతర సామాజిక- ఆర్థిక ప్రభావాలు

## పెరిగిన అభద్రత

మైనింగ్ కంపెనీల్లో పనిచేసే వ్యక్తులు, కుటుంబాలకు, చేయని వారికి మధ్య అంతరం పెరిగి అభద్రతాభావం పెరుగుతుంది. ఈ అభద్రత సామాజిక నియమాలను మారుస్తుంది. సమాజం నిరంతరం ప్రభుత్వ లేదా మైనింగ్ కంపెనీ అధికారుల వేధింపులకు భయపడుతూ కాలం గడపుతుంది.

"మేము గ్రామస్తులతో మాట్లాడినప్పుడు అక్కడ అసలు ప్రజారోగ్య కేంద్రం లేదని, ఇటీవల సంవత్సరాల్లో అసలు అక్కడికి వైద్యులే రాలేదని అర్థమైంది. కొండ దిగువ కేవలం 3వ తరగతి వరకు చెప్పే బడులే ఉండటంతో గుట్టలపై ఉన్న కుటుంబాలకు అసలు బడులే లేవు. గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు జరగడం లేదు. ఎఫ్ఆర్ఎ లక్ష్యం నెరవేర లేదు. మేము మాట్లాడిన వాళ్లలో చాలామందికి వారి భూమికి పట్టాలు ఇవ్వలేదు. కొందరు ఇంకావేచి చూస్తున్నారు. ఈ ప్రాంతంలో ఎరువుల వాడకం మొదలైన తరువాత వ్యవసాయోత్పత్తి తగ్గి ప్రజలకు బియ్యం కూడా కరువయ్యాయి."

"http://www.samataindia.org.in/mci/attachments/article/30/Newsletter2.

## సాంస్కృతిక అవసరాలపై ప్రభావం

భారత్‌లోని గిరిజన సమాజాలు గుట్టలు, నదులు, అడవులు వంటి వాటిని పవిత్రమైనవిగా పరిగణిస్తాయి. మైనింగ్ కంపెనీలు ఈ ముఖ్యమైన ప్రదేశాలను చిన్నాభిన్నం చేస్తాయి. దాని ప్రభావం స్థానిక గిరిజనులపైన, వారి జీవితాలపైన పడుతుంది. ఇటువంటి ప్రాంతాలలో మైనింగ్ ప్రకృతి వనరులను పూర్తిగా నాశనం చేస్తుంది.

## సామాజిక విచ్ఛిన్నం

సమాజాలకు, ఆదిమ జాతి సమూహాలకు సమాజం లేదా ప్రకృతి నుంచి ఎదురయ్యే ఒత్తిళ్లను, సమస్యలను ఎదుర్కోనేందుకు కొన్ని సాధనాలు ఉంటాయి. అలిఖిత సామాజిక నియమాలు, బలమైన పరస్పర బంధాలు, సాంస్కృతిక విశిష్టత, సంప్రదాయకప నాయకత్వం, ఎాలనావ్యవస్థ మొదలైనవి ఈకోవలోకి వస్తాయి.మైనింగ్ కంపెనీలు ఉద్దేశపూర్వకంగా స్థానిక సమాజాల కట్టుబాట్లను, తనను తాను సంఘటితం చేసుకోగల వాటి శక్తిని విచ్ఛిన్నం చేస్తాయి.

## హింస, పీడనలు పెచ్చరిల్లడం

మైనింగ్ ప్రాంతాల్లో జీవన, పని పరిస్థితులు గడ్డుగా ఉంటాయి. తరచుగా మైనింగ్ కంపెనీలు వందలమంది మగవాళ్లనుకుటుంబాలు లేకుండా పనికి తీసకు వస్తాయి. ఇది తీవ్రమైన ఆరోగ్య, సామాజిక సమస్యలకు దారితీస్తుంది. ఈ కష్టతరమైన జీవన పరిస్థితులకు మైనింగ్ ప్రాంతాల్లో సులభంగా లభ్యమయ్యే మద్యం కూడా తోడైతే గృహహింస, జూదం మొదలైన సామాజిక రుగ్మతలు పెరుగుతాయి. ప్రపంచవ్యాప్తం ఎన్నోచోట్ల ఇలా జరిగినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. (ఆధా రం:ధాత్రి రిసోర్స్ సెంటర్ ఫర్ మైన్ అండ్ చిల్డన్, సమత విశాఖపట్నం; హెచ్.ఎ.క్యూ: సెంటర్ ఫర్ చైల్డ్‌రైట్స్, న్యూ ఢిల్లీ, 2010, 'ఇండియాస్ చైల్డ్‌హుడ్ ఇన్ ది పిట్స్- ఎరిపోర్ట్ ఆన్ ది ఇంపాక్ట్ ఆఫ్ మైనింగ్ ఇన్ ఇండియా- మైనింగ్, మినరల్స్ అండ్‌స్టెనబుల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు, బ్రేకింగ్ న్యూగ్రౌండ్ మైనింగ్, మినరల్స్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ 2002). మైనింగ్ నుంచిలభించే ఆదాయం న్యాయంగా పంపిణీ కానప్పుడు కూడా అటువంటి ప్రాంతాల్లో హింస చెలరేగి అవకా శంఉంది. ఇది కూడా ఈ స్థానికులలో అసమానతలను పెంచవచ్చు. వ్యభిచారం, మాదకద్రవ్యాలు, నేరాలు మైనింగ్ ప్రాంతాల్లో సాధారణం. దీనివల్ల ఒక భయానక సామాజిక వాతావరణం ఏర్పడింది. దాని ప్రభావం స్థానిక ప్రజల మీద, ముఖ్యంగా పిల్లల మీద తీవ్రంగా ఉంటుంది. ఇంతకుముందు ఎన్నో సందర్భాలలో రుజువైనట్టు పిల్లలు సులభంగా వ్యభిచారం, హింస వంటి సామాజిక రుగ్మతలకు బలవుతున్నారు.

1వ భాగం

# మైనింగ్ సమస్యలపై దృష్టిసారింపు



# మైనింగ్ చట్టాలు

మైనింగ్ సమస్యలపై పనిచేసే కార్యకర్తలు పిల్లల హక్కుల గురించి, వారికి సహాయం చేయవలసిన పద్ధతుల గురించిఅవగాహన కలిగి ఉండటం ఎంత ముఖ్యమో, మైనింగ్ ప్రక్రియ, చట్టాల గురించి కూడా తెలుసుకుని ఉండటం అంతే ముఖ్యం.

## మైనింగ్ సంబంధించి మరికొన్ని కోణాలు:

- 90వ దశకం ఆరంభంలో ఆర్థిక సరళీకరణ మొదలైనప్పటి నుంచి మైనింగ్ కార్యకలాపాలు విపరీతంగా పరిగాయి. 1993, 2008 జాతీయ మైనింగ్ విధానాలు సరళీకరణ ప్రక్రియలను పునరుద్ధాటించాయి. ఆర్థిక వ్యవస్థను సరళీకరించిన 20 ఏళ్లలోనే మన రాజ్యాంగ నియమాలకు విరుద్ధంగా మైనింగ్ కుంభకోణాలు, ఘర్షణలు, హింస, పర్యావరణ విధ్వంసాలకు మరోపేరుగా మారింది. ఈ విధానాలు తొలుత రాజ్యానికి, లాభాలరూపంలో కార్పొరేట్ కంపెనీలకు బాగా ఉపయోగపడినా దేశ ఖనిజ సంపద మాత్రం వేగంగా క్షీణించి పోయింది. జాతీయ, అంతరాతీయ కంపెనీలు, బ్యాంకులు, ఈక్విటీ ఫండ్లు, దొడ్డిదారిన అక్రమ నిధులు ఇలా రకరకాల ఎవారు మైనింగ్ రంగంలో పెట్టుబడులు పెట్టారు. 1947 నుంచి 2000 వరకు 53 ఏళ్ల కాలంలో 3,26,001,000 మెట్రిక్ టన్నుల ముడి ఇనుము తవ్వగా, 2001 నుండి 2011వరకు అంటే కేవలం11ఏళ్ల వ్యవధిలో-భారీగా 5,45,746,323 మెట్రిక్ టన్నుల ముడి ఇనువను తవ్వేశారు. భారత ఖనిజాలకు మార్కెట్ డిమాండ్ వచ్చే 15ఏళ్లలో ఇప్పుడున్న దానికి రెట్టింపయ్యే అవకాశం ఉంది.
- 1990ల వరకు మైనింగ్ రంగం ప్రధానంగా ప్రభుత్వరంగ కంపెనీల చేతుల్లోనే ఉండేది. కానీ 1990ల ఆరంభంలో ఆర్థిక సరళీకరణను చేపట్టిన తరువాత కొత్త కొత్త మార్గాల్లో దేశ సంపదను స్వల్పకాలిక లాభాలకోసం ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టడం మొదలైంది. ఇక్కడ మైనింగ్ కంపెనీలు భూమిలోని ఖనిజాలను ఆబగా కబళిస్తూ వేలు, లక్షలుస్థానిక కుటుంబాలను జీవనోపాధికి దూరంచేసి, నిరాశ్రయులను చేస్తూ మరోవైపు ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లలో వాటి విలువ శరవేగంగా పెరుగుతోంది.1970లలో బొగ్గగనుల్ని జాతీయంచేసే వరకు ప్రైవేట్ రంగమే బొగ్గు మైనింగ్‌లో ప్రధానపాత్ర పోషించేది. తిరిగి ప్రైవేట్ కంపెనీలకు ప్రవేశం కల్పించిన తరువాత దేశంలోనిబొగ్గు వనరుల్లో దాదాపు 20% ప్రైవేటు రంగం చేతుల్లోకి వెళ్లిపోయింది.
- అనేక ఖనిజ వనరులు అడవుల్లో, షెడ్యూల్డు ప్రాంతాల్లో ఉన్నాయి. మైనింగ్ వల్ల పర్యావరణం దెబ్బతిని, స్థానికుల జీవనాధారం కోల్పోతున్నారు. ఈపరిస్థితి అంతకంతకు తీవ్రమవుతోంది. పశ్చిమ కనుమల్లోని ఉష్ణ మండల వర్షారణాలు మొదలుకుని, రాజస్థాన్‌లోని రాతి క్వారీల వరకు మేఘాలయలో బొగ్గు గనుల నుంచి కేరళ బీచ్‌లలోని ఇసుక వరకు మైనింగ్ దుష్ప్రభావాలు అని భౌగోళిక, సామాజిక,పర్యావరణ హద్దులను అధిగమిస్తున్నాయి.

  దేశంలోని ఖనిజ సంపదలో అత్యధికభాగం ఎక్కడ ఉందో ఆ ప్రాంతాలు రాజ్యాంగ రక్షణ కలిగిన షెడ్యూలు ప్రాంతాలు (షెడ్యూలు 5,6) కూడా ఈ విధ్వంసం నుంచి తప్పించుకోలేకపోతున్నాయి.
- 1997లో వెలువడిన 'సమత తీర్పు' గిరిజన ప్రజలకు ఒక ఆశ కల్పించింది. మైనింగ్ అనేది ఏ కొద్దిమంది లాభం కోసమే జరిగే ఆర్థిక కార్యకలాపం కాదని సుప్రీంకోర్టు తేల్చింది. గనుల అభివృద్ధి, సంబంధిత కార్యకలాపాలలో స్థానిక ప్రజలను భాగస్వాములను చేయాలని కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే దురదృష్టవశాత్తు ఇటు రాష్ట్ర ప్రభుత్వంగానీ, అటు కేంద్రంగానీ గత 15 ఏళ్ళలో సమత తీర్పు మార్గదర్శకాలను చిత్తశుద్ధితో అమలు చేయలేదు. ఇందుకు భిన్నంగా అవి తీర్పు స్ఫూర్తిని నీరుగార్చేవిధంగా కార్పొరేట్లకు దొడ్డిదారిన సహాయపడుతున్నాయి.
- **గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ)చట్టం,1957(ఎంఎంఆర్‌డి చట్టం,** ఎంఎండిఆర్ చట్టం 1957 కింద ప్రకటించిన ఖనిజ రాయితీ నిబంధనలు, 1960 ఖనిజాల అన్వేషణ లైసెన్స్ లేదా మైనింగ్ (తవ్వకం) లీజు పొందడానికి పద్ధతులను, నిబంధలను నిర్దేశిస్తాయి.
  - ఎంఎండిఆర్ చట్టం 1957 కింద ప్రకటించిన ఖనిజ పరిరక్షణ, అభివృద్ధి నిబంధనలు, 1988 పర్యావరణను పరిరక్షిస్తూ శాస్త్రీయ విధానంలో మైనింగ్ నిర్వహించేందుకు విధివిధానాలను నిర్దేశిస్తాయి.
- **2008లో సవరించిన జాతీయ ఖనిజ విధానం:**
  - మైనింగ్, నిరాశ్రయుతల విషయంలో కొంత సుస్థిర అభివృద్ధి నియమాలకు ప్రాధాన్యమిచ్చినా ఖనిజాలను ఆర్థిక వస్తువుగానే పరిగణించి భవిష్యత్తులో ఆర్థికాభివృద్ధికి మైనింగ్ రంగం చాలా ముఖ్యమని అభిప్రాయ పడింది. కార్మికుల భద్రత గురించి ప్రస్తావించింది.

- **గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) చట్టం, 2009 (ముసాయిదా)**
  మైనింగ్ రంగానికి సుస్థిర అభివృద్ధి దృక్పథాన్ని జోడించింది. అంటే ప్రభావిత పక్షాలతో సంప్రదింపులు, అంతర్జాతీయంగా ఉత్పన్నమైన పద్ధతులు, దేశ ప్రయోజ నాలు వగైరా భావనలను ప్రస్తావించింది.

- **ఎంఎండిఆర్ బిల్లు, 2010:**
  - అక్రమ మైనింగ్ నిరోధానికి స్థానిక ప్రజలకు లాభాలలో భాగస్వామ్యం/ వాటాలు కల్పించడం, స్థానిక అభివృద్ధి.
  - మైనింగ్ సంబంధ ఫిర్యాదుల పరిష్కారానికి స్వతంత్ర ట్రిబ్యునళ్లు
  - మైనింగ్ వివిధ స్థాయిల్లో గ్రామ సభతో సంప్రదింపులు
  - సమగ్ర భౌతిక, సామాజిక వాతావరణ పర్యావరణ సాధనకు సుస్థిర అభివృద్ధి వ్యూహం.
  - స్థానిక ప్రజల అబివృద్ధికి/ రాష్ట్ర అభివృద్ధి నిథి.

- **భూ సేకరణ, పునరావాసంలో న్యాయమైన పరిహారం, పారదర్శక హక్కుల చట్టం, 2014**

మైనింగ్‌కోసం భూమి సేకరించాలి. అలా చేసినప్పుడు ఆ నేల మీద నివసించే ప్రజలు నిర్వాసితులవుతారు.భూ పరిహారం, పునరావాసం లో న్యాయమైన పరిహారం, పారదర్శకత హక్కు చట్టం 2014 జనవరి 1 నుంచి అమల్లోకివచ్చింది. 120 ఏళ్లుగా అమల్లో ఉన్న భూ సే కరణ చట్టం, 1894 స్థానంలో దీన్ని తీసుకువచ్చారు.

ప్రభుత్వం తన సొంత అవసరాలకు భూమిని సేకరించిన సందర్భాలలో భూసేకరణ, నష్టపరిహారం, పునరావాసానికి సంబంధించిన ఈ చట్టంలోని నిబంధనలు వర్తిస్తాయి. మైనింగ్‌తోసహా ప్రభుత్వ రంగ సంస్థలు భూమిని సేకరించి తమ ఆధీనంలో ఉం చుకునే సందర్భాలకు కూడా ఈ చట్టం వర్తిస్తుంది.

వితంతువులు, విడాకులు తీసుకున్న లేదా కుటుంబాలచే వదిలి వేయబడిన మహిళలను ఈ చట్టం వేరే కుటుంబంగా పరిగణించి వారిని కుటుంబానికి సెక్షన్ 3లో ఇచ్చే నిర్వచణంలో (భార్య, సోదరి) చేర్చింది. వారికి కూడా పునరావాసం, జీవనోపాధి హక్కులు ఉంటాయి.

ప్రాజెక్టుకు సంబంధించి సామాజిక ప్రభావ మదింపును చేసేటప్పుడు ప్రభుత్వం బడులు, విద్యా సంస్థలు, శిక్షణా సదుపాయాలు, అంగన్‌వాడీలు, పిల్లలు ఆడుకునే పార్కులను తొలగించడం వల్ల ప్రభా తీసుకోవాలని చట్టం చెబుతోంది. తల్లులకు, పిల్లలకు అదనపు పోషకాహారాన్ని అందించే అంగన్‌వాడీల వంటి సదుపాయాలు కల్పించాలి. సంబంధిత అధికారులు పునరావాస కాలనీల్లో పాం శాలలు, ఆటస్థలాలు కూడా ఏర్పాటు చేయాలి. పునరావాస, జీవనోపాధి కమిటీలో ప్రభుత్వ అధికారులతోపాటు ప్రభావిత ప్రాంతాల్లో ని వసించే మహిళలకు కూడా ప్రాతినిథ్యం కల్పించాలని చట్టం నిర్దేశించింది.

భుసేకరణకు భూ యజమానుల సమ్మతి అవసరం:

1. ప్రైవేట్ కంపెనీలు భూమిని సేకరించేటప్పుడు ప్రభావిత కుటుంబాల్లో కనీసం 80% ఒప్పుకోవాలి. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంలో భ ూమిని సేకరిస్తే కనీసం 70% కుటుంబాలు ఒప్పుకోవాలని సెక్షన్ 2 చెబుతోంది.
2. ప్రభావిత లేదా నిర్వాసిత కుటుంబం అంటే ఏమిటో సెక్షన్ 3 నిర్వచించింది. పిల్లలకు లేదా అంగవికలురకు లేదా మతిస్థిమితంలేని వా రి తరఫున వారి సంరక్షకులుగా ఉన్న వారు నిర్ణయాలు తీసుకోవచ్చు. అలాగే వితంతువులు, విడాకులు తీసుకున్నవారు, కుటుంబాలచే వదలి వేయబడిన మహిళలను చట్టం విడిగా కుటుంబాలుగా గుర్తిస్తుంది.
3. భూసేకరణకు సమ్మతికోరే సమయంలోనే సామాజిక మదింపు అధ్యయాన్ని నిర్వహించాలి (సెక్షన్ 4). సామాజిక ప్రభావ మదింపుతోపాటే పర్యావరణ మదింపు అధ్యయనాన్ని నిర్వహించాలి. దాన్ని సామాజిక ప్రభావ మదింపు అధ్యయనాన్ని పూర్తి చే యడంలో ముడిపెట్టకూడదు.
4. అన్ని భూసేకరణల విషయంలోనూ ప్రభావిత ప్రజలకు పునరావాసం, జీవనోపాధి కల్పించాలి. (సెక్షన్ 18).
5. ఒకవేళ తప్పని పరిస్థితుల్లో ఏదైనా భూమి సేకరిస్తే అంత విస్తీర్ణంగల సాగుయోగ్యమైన బంజరు భూమి వ్యవసాయం కోసం అభివృద్ధి చే యాలి లేదా ఆహార భద్రతను పెంచడానికి భూమి విలువకు సమానమైన మొత్తాన్ని సంబంధిత ప్రభుత్వానికి చెల్లించాలి.
6. సెక్షన్ 11 ప్రకారం ఏదైనా భూమి ప్రజల అవసరాలకోసం కావాలనుకున్నప్పుడు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయాలి.ఒక స్థానిక బాషా పత్రికతో సరెండు పత్రికల్లో ఈ నోటిఫికేషన్‌ను ప్రచురించడంతోపాటు పంచాయితీ, మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా కలెక్టర్ లేదా సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కార్యాలయాల్లో ప్రదర్శించాలి. భూమి ఏ అవసరానికి కావాలో[7], ప్రభావిత కుటుంబాలను ఖాళీ చేయించవలసి రావడానికి కారణాలేమిటో నోటిఫికేషన్ వివరించాలి. నిర్దేశిత ప్రక్రియలు పూర్తయ్యే వరకూ ఏవ్యక్తీ భూమికి సంబంధించిన ఎటువంటి లాభాదేవీలు నిర్వహించకూడదని చట్టం పేర్కొంది.
7. రెండవ షెడ్యూలులో పేర్కొన్న నిబంధనల ప్రకారం ప్రతి కుటుంబానికి కలెక్టర్ పునరావాస, పరిహార, జీవనోపాధి సదుపాయాలు ప్రకటిస్తారు.

8. సేకరించాలనుకునే భూమి 100 ఎకరాలు, ఆపైన ఉంటే ప్రభుత్వం జిల్లా కలెక్టర్ కమిటీని నియమిస్తుంది. ఈ కమిటీ పునరావాస, జీవ నోపాది కార్యక్రమం గ్రామసభ, పట్టణాలలో అయితే మున్సిపాలిటీతో కలిసి పునరావాస కార్యక్రమం ముగిసిన అనంతరం సామాజిక త నిఖీ నిర్వహిస్తుంది.

## మైనింగ్ ప్రాంతాల్లో మనం చేయగలిగింది ఏమిటి?

ఆసక్తికరమైన విషయం ఏమిటంటే అక్రమ గనులను అదుపు చేయడానికి రాష్ట్రస్థాయిలోను,జిల్లాస్థాయిలోను ఫిర్యాదుల కమిటీలను కలిగి ఉన్న రాష్ట్రం దేశంలో గుజరాత్ మాత్రమే
పరిశ్రమలు, గనుల శాఖ తీర్మానం సంఖ్య: ఎంసిఆర్-102010-ఎస్‌సిఎ - 7690

తేది. 17.02.2011

ఇతర మానవ హక్కుల ఉల్లంఘనలతోపాటు మైనింగ్ పరిసరాల్లో నివసించే ప్రజల
ం పేలుళ్ళు, దుమ్ముల రవాణా,వరదలు, ఇతర సంబంధిత కార్యకలాపాల కారణంగ
ా అనేక రోజు వారీ సమస్యలు ఎదుర్కొంటూ ఉంటాం. నిజానికి ఎంఎండిఆర్ చట్ట
ంలేదా ఇతర సంబంధిత చట్టాలు బాధిత ప్రజానీకం ఎదుర్కొనే ఈ సమస్యల పరిష
్కారానికి ఏ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయలేదు. రాజ్యాంగ వ్యవస్థలకు ఫిర్యాదు చేయడం, ప్రచార సాధనాల్లో వార్తలు వచ్చేలా చూడటం, ఇతర ప్రజా స్వామ్య ప ద్ధతుల ద్వారా పర్యావరణ పరిరక్షణ చట్టం, నేరస్మృతి వంటి వివిధ చట్టాల సాయం తోను, స్థానిక కోర్టు, హైకోర్టు, సుప్రీంకోర్టు వరకు వెళ్లి స్థానికుల సమస్య లకు పరిష్కారాలను కనుక్కోవాలి. ఇప్పుడు భారత్ గొప్పగా చెప్పుకునేందుకు ఒక గ్రీన్ (పర్యావరణ) ట్రిబ్యునల్ కూడా ఏర్పాటయ్యింది. అవసరమైనప్పుడు దీనికి క
ూడా ఫిర్యాదు చేయవచ్చు. కనుక బాధిత వ్యక్తి లేదా సమూహం ఆయా గని గురించి సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించుకుని సమాచా రం సేకరించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రభుత్వ సంస్థలకు ఫిర్యాదు చేయాలి. సమస్యకు మూలమైన నిర్దిష్ట ఉల్లంఘనలపై ప్రభుత్వం ద గ్గర ఒకఫైలు తయారయ్యేటట్లు చూడాలి. సాధారణంగా దీనికి సాంకేతిక వివరాలు, కొందరు నిపుణుల సహాయం, క్షేత్రస్థాయిలో పని అవసర
ం ఉంటుంది.

**మైనింగ్ సమస్యలపై పోరాడే వ్యక్తి/ సంస్థలు స్థూలంగా చేయవలసిన పనులు ఈ విధంగా ఉంటాయి:**

1) సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించి నిర్దిష్టమైన గనిలేదా లీజు లేదా కార్యకలాపం గురించి సమాచారం సేకరించడం.

2) అర్హతగల నిపుణుల సాయంతో సమాచారాన్ని విశ్లేషించడం.

3) వివరణ లేదా ఉల్లంఘనలపై చర్యను కోరుతూ సంబంధిత శాఖ లేదా చట్టబద్ధమైన/ జిల్లా అధికారులకు లేఖ రాయడం

4) జిల్లా, రాష్ట్ర అధికారులను బాధిత ప్రజలు/ పిల్లలు/ మహిళలతో ఎవరైతే వారు- కూడిన ప్రతినిధులతో సహా కలుసుకుంటూ వారిపై ఒతి
్తడి తీసుకురావడం.

5) ప్రచార సాధనాలు (మీడియా) వారితో మాట్లాడడం, పత్రికా ప్రకటనలు విడుదల చేయడం, స్థానిక, జిల్లా మీడియా, రాష్ట్ర, జ
ాతీయ మీడియావారు ప్రభావిత ప్రాంతాలకు వెళ్ళి పరిస్థితిని స్వయంగా చూసేందుకు ఏర్పాట్లు చేయడం.

6) ప్రముఖులు లేదా జిల్లా లేదా రాష్ట్ర అధికారులు, ప్రతిపక్ష పార్టీలతో సహారా కమిటీల ఏర్పాటు.

7) ప్రజాస్వామ్య పద్ధతుల్లో సమస్యను ప్రచారం చేయడానికి సెమినార్లు నిర్వహించడం, వినూత్న కార్యక్రమాలు చేపట్టడం, ఎలక్ట్రాని క్ మీడియాను, సోషల్ నెట్ వర్కింగ్ (ఫేస్‌బుక్, ట్విట్టర్ మొదలైనవి) సైట్లను ఉపయోగించడం.

8) నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నట్లు స్పష్టమైన ఆధారాలు లభిస్తే న్యాయస్థానాల్లో కేసు వేయడం. ఉల్లంఘనలను వివిధ రకాలుగా- ఉ దాహరణకు మానవ హక్కుల ఉల్లంఘన, పర్యావరణ ఉల్లంఘనలుగా విభజించాలి.

9) ఒకవేళప్రత్యేకంగాపిల్లలహక్కుల గురించి కృషిచేస్తుంటే తుదపరి అధ్యయంతో పేర్కొన్న వ్యవస్థలను ఉపయోగించుకోవాలి.

**భారత్‌లో మైనింగ్ గురించి సమాచారం తెలుసుకునేందుకు ఈ క్రింది వెబ్‌సైట్లు ఉపయోగపడతాయి.**

| | |
|---|---|
| గనుల మంత్రిత్వ శాఖ: | www.mies.nic.in |
| భారతీయ గనుల సంస్థ: | http://ibm.nic.in |
| కేంద్ర ఎక్సైజ్, కస్టమ్స్ బోర్డు (సిబిఇసి): | http://www.cbec.gov.in/grievance.htm |
| గనుల భద్రత డైరెక్టరేట్ జనరల్: | http://www.dgms.gov.in/ |
| పర్యావరణ, అడవుల మంత్రిత్వశాఖ: | http://moef.nic.in/ |
| ప్రజా ఫిర్యాదుల డైరెక్టరేట్: | http://dpg.gov.in/ |
| సంస్థలు: పిల్లల సంరక్షణ: | http://socialwelfare.icdsbih.gov.in/Institution/Institution.php?grpID=2&SubGroupID=1 |

2వ భాగం

# పిల్లలు– మైనింగ్



# పిల్లలు-మైనింగ్- సంబంధం ఎక్కడ?

## పిల్లలపై మైనింగ్ ప్రత్యక్ష, పరోక్ష ప్రభావం:

1. **నిస్సత్తువ, వ్యాధులు:** మైనింగ్ ప్రాంతాల్లోని పిల్లలో నిస్సత్తువ, బలహీనత ఎక్కువ. వారు మైనింగ్ ప్రాంతాల్లో నివసించడం, గనుల్లో పనిచేయడం వల్ల వారు తరచుగా వ్యాధులకు గురవుతుంటారు.

2. **ఆహార అభద్రత, పోషకాహార లోపం:** దేశంలోని అనేకరాష్ట్రాల్లో 50 శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నా మైనింగ్ ప్రాంతాల్లో పిల్లల్లో పోషకాహార లోపం, ఆకలి, ఆహార లోపం, అభద్రతా ఇంకా ఎక్కువ.

3. **దోపిడీ, పీడన:** నిరాశ్రయులై, సరైన గూడులేక లేదా చాలీచాలని ఇల్లలో జీవిస్తూ, తప్పనిసరై చదవులు మానేసిన పిల్లలు సులభంగా పీడనకు, దోపిడీకి గురవుతారు. మాఫియాలు వీరినితమ నేర కార్యకలాపాలకు వాడుకుంటారు. వీరిని అక్రమంగా వేరేచోటికి తరలించే ప్రమాదం కూడా ఎక్కువే.

4. **విద్యా హక్కు ఉల్లంఘన:** అందరికీ విద్య అనే లక్ష్యానికి సంబంధించి మైనింగ్ ప్రాంతాల వరకు భారత్‌తిరోగమనంలో ఉందని చెప్పాలి.మైనింగ్ పిల్లలకు పాఠశాలలు అందుబాటులో లేకపోవడమో లేక వారుమైనింగ్ వల్ల ఉత్పన్నమైన పరిస్థితుల కారణంగా బడి మానివేయడమో జరుగుతోంది.

5. **బాల కార్మికుల సంఖ్య పెరుగుదల:** మైనింగ్ ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో బాల కార్మికులు ప్రమాదకరమైన పనుల్లో ఉన్నారు.

6. **ఆదివాసి, దళిత, పిల్లల పరిస్థితి మరింత అధ్వాన్నం:** పెద్ద పెద్ద గనులన్నీ ప్రధానంగా ఆదివాసి ప్రాంతాల్లోనే ఉన్నాయి. దీంతో ఆదివాసి పిల్లలు నిరాశ్రయత, భూమి అన్యాక్రాంతం, వలస కారణంగా రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు తమకు కల్పించిన హక్కులను వేగంగా కోల్పోతున్నారు. వీరిలాగే దళితుల పిల్లలు కూడా నిరాశ్రయత కారణంగా చదువుకు దూరమై గనుల్లో పనిచేయవాల్సి వస్తోంది.

7. **ఎవరికీ పట్టని వలస పిల్లలు:** మైనింగ్ రంగం చాలా వరకు వలస కార్మికులపైనే ఆధారపడుతుంది. ఈ వలస కార్మికుల పిల్లకు ఏ విధమైన భద్రతా ఉండదు. తల్లిదండ్రులతో పాటు వారు కూడా గనుల్లోనో, బయటో పనులు చేస్తూ ఉంటారు.

8. **శాఖల మధ్య సమన్వయ రాహిత్యం:** పిల్లల దుస్థితికి మైనింగ్ కారణం కాగా మైనింగ్‌ను పర్యవేక్షించే గనుల మంత్రిత్వ శాఖ పరిధిలోకి పిల్లలు రారు. మైనింగ్ వల్ల పిల్లలు ఎదుర్కొనే సమస్యలను బాలల సంక్షేమ శాఖ, విద్య, గిరిజన సంక్షేమ శాఖలు పరిష్కరించాలి. వివిధ శాఖలు, వివిధ విభాగాల మధ్య సమన్వయం లోపిస్తే పిల్లలు ఎవరికీ పట్టని వారవుతారు . మైనింగ్, దాని అనుబంధ ప్రక్రియలకు సంబంధించిన ఏ చట్టం, ఏవిధానమూ కూడా మైనింగ్ వల్ల ప్రభావితులయ్యే పిల్లల నిర్దిష్ట హక్కులు, అవసరాల గురించి పట్టించుకోవడం లేదు.

## మైనింగ్ పిల్లలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావం చూపుతుంది

**ప్రత్యక్ష ప్రభావాల్లో కొన్ని..**

- భూములు కోల్పోయి నిర్వాసితులైన వలసపోవడం
- కాలుష్యం, పర్యావరణ నష్టం కారణంగా నిస్సత్తువ, రోగాలు
- మైనింగ్ ప్రారంభమైన తరువాత జీవన ప్రమాణాలు నిరంతరం క్షీణించడం.
- బడి మానేసే పిల్లలు, పనులకు వెళ్లే పిల్లల సంఖ్య పెరగడం.

**మైనింగ్ ప్రాంతాల్లో మైనింగ్ పిల్లలపై చూపే పరోక్ష ప్రభావాలు కొంతకాలం తరువాతగానీ కనపడవు. అవి:**

- ఆహార లభ్యత తగ్గి పోషకాహార లేని ఏర్పడటం;
- నీరు,నేల,గాలికలుషితమైన వ్యాధులు పెరగడం;
- తల్లిదండ్రులకు నిలకడగా పనులుదొరకక తరచూ వలస పోవలసి రావడం.

మన దేశంలోపిల్లలకోసం ఎన్నోచట్టాలు, విధానాలు, కార్య క్రమాలు ఉన్నా యి. అయినా ఇవేమీ మైనింగ్ ప్రభావిత పి ల్లకు ఉ పయోగడటం లేదని ఎనిమిది రాష్ట్రాల్లో జరిగిన అధ్యయనాలు వెల్లడించాయి. గని బాధిత పిల్లల గురించి, ఎ ారి ప్రత్యేక సమస్యలగురించి ఏచట్టాలు పట్టించుకోలేదు. (ఆ ధారం: ధాత్రి రిసోర్స్ సెంటర్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్-సమత, విశాఖపట్నం,హెచ్ఎక్యు: సెంటర్ ఫర్ చైల్డ్ రైట్స్, న్యూ ఢిల్లీ, 2010 ఇండియాస్ చైల్డ్‌హుడ్ ఇన్ పిట్స్-ఎ రిపోర్ట్ ఆన్ దిఇంపాక్ట్స్ ఆఫ్ మైనింగ్ ఆన్ చిల్డన్ ఇండియా). మైనింగ్‌లో విచిత్రమైన కోణం ఏమి టంటే ఈ బాధిత పిల్లల ం మైనింగ్ ప్రాంతాల్లోనే భారత్‌లో ఆవిరవుతున్న పిల్లల హక్కులు నివసిస్తున్నప్పటికీ, వారి హక్కులను కాపాడే, వారి అభివృద్ధి అవసరాలను తీర్చే చట్టపరమైన బాధ్యత అటు మైనింగ్ పరి శ్రమకుగానీ, ఇటు మైనింగ్ అధికారులకు గానీ లేదు. దీనికి కారణం గనుల మంత్రిత్వ శాఖ పని గనులు తవ్వడమేతప్ప

### భారత్‌లో ఆవిరవుతున్న పిల్లల హక్కులు

భారత్‌లో మైనింగ్, క్వారీ పనులకోసం జరిగే వలసల గురించి సమాచారం లేకపోయినా వలసలు పెరుగుతున్నాయని, మైనింగ్‌లో 14 ఏళ్లలోపు పిల్లల సంఖ్య 90 లక్షల వరకు ఉంటుందని సాక్ష్యాధారాలు వెల్లడిస్తున్నాయి.

"ఈ పిల్లలు బలవంతంగా వారి చదువులకు, సామాజిక సంబంధాలకు దూరం చేయబడుతున్నారు. భారత్‌లో 5 లక్షల నుంచి 1.20 కోట్ల వరకు వలస కార్మికులు చిన్న తరహా గనుల్లో పనిచేస్తున్నట్లు అంచనా," అని నివేదిక చెబుతోంది. "గనుల్లో పనులకోసం బీహార్, ఒరిస్సా, చత్తీస్‌గఢ్. జార్ఖండ్, ఇతర రాష్ట్రాల నుంచి ఎప్పటికప్పుడు స్థానికులు వలసపోతూనే ఉంటారు," అని నివేదిక చెబుతోంది.

ూవ్యాసం: గనుల్లో ఆవిరవుతున్న బాల్యం, రచయిత బి. విజయ్ మూర్తి, హిందూస్తాన్ టైమ్స్, 2010 మార్చి 18.

*http://www.hindustantimes.com/India-news/EastIndia/Childhood-vanishes-in-mining-pits-of-India/Article1-520671.aspx Accessed on 27 December 2012*

సంక్షేమం, కార్మిక శాఖ వంటి ఇతర శాఖలు, భుజానికి ఎత్తుకున్నాయి. ఈ శాఖల పరిధుల మధ్య చిన్నాపెద్దా తేడాలు ఎన్నో ఉండటం పిల్లలపట్ల ప్రభుత్వ జవాబుదారీతనానికి తూట్లుపడుతున్నాయి. ఈ ప్రక్రియలో పిల్లలు అనాథలైపోతున్నారు. పిల్లలపై పడే ఈ దుష్ప్రభావాలకు ఫలానా వారు బాధ్యులని వారిపై చట్ట పరంగా చర్యతీసుకోడానికి వీలు కాని పరిస్థితి ఇప్పుడు నెలకొని ఉంది.

మైనింగ్, క్వారీయింగ్‌లలో పిల్లల వినియోగం ఎక్కడైనా అత్యంత ప్రమాదకరమే. ఈ పనుల్లో పిల్లలు గాయపడటం, మరణించడం, వ్యాధులక ం గురికావడం అని వార్యం. పిల్లలను ఈ రంగంలో పనిచేయించడం క్షమార్హం కాదు. పేదరికం పేరుచెప్పి కూడా దీన్ని సమర్థించడం కష్టం. వాస్తవానికి ఇది వెన్నువిరిచే పని. ఇది కంటికి కనిపించే పని గనుక గనులు, క్వారీలలో పిల్లలు పని చేయడాన్ని నిషేధించే పకడ్బందీ చట్టాని ్న తీసుకురావడం, జాతీయ ప్రమాదరక బాల కార్మికుల పనుల జాబితాలో ఈ రంగాన్ని చేర్చడం ప్రభుత్వం బాధ్యత. ఈ పనుల్లో పిల్లల ప్రవేశ ాన్ని పూర్తిగా నిర్వహించాలి.

మైనింగ్ ప్రాంతాల్లో పెరిగే పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. మైనింగ్ పిల్లల తమ హక్కుల గురించి తెలుసుకునేటట్లు చేయడానికి ఉపయోగించాల్సిన చట్టాల గురించి ఈ కరదీపిక (గైడ్) వివరిస్తుంది. నిత్యం మైనింగ్ ప్రాంతాల్లో బాధిత బాలలను చూస్తూ పిల్లల చట్టాల గురించి తెలిసి ఉండని కార్యకర్తలు, సమాజ కార్యకర్తల కోసం ఈసిఆర్‌జి (చైల్డ్‌రైట్స్ గైడ్)ను రూపొందించడం జరిగింది.

### సూచనలు:

- మీరు కార్యకలాపాలు సాగించే మైనింగ్ ప్రాంతం చుట్టుపక్కల గమనించి మీకు తెలిసిన మేరకు బాలల హక్కులు ఉల్లంఘనల గురించి రాయండి.
- ఈ గైడ్ సాయంతో ఇందులోని చట్టాలను ఉపయోగించి వాటిని ఎలా సరిదిద్దవచ్చో చూడండి.

# మైనింగ్ పిల్లలు- చట్టం

## పిల్లలు అంటే ఎవరు?

అంతరాతీయ చట్టం ప్రకారం బాలుడు/ బాలిక అంటే18 ఏళ్ళలోపు వయసున్న మనుషులు . ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల ఒప్పందం (యుఎన్‌సిఆర్‌సి)లో ఇచ్చిన ఈ నిర్వచనాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఆమోదించారు. ఐరాస ఒప్పందం అంతరాతీయ చట్టం. దాన్ని అనేక దేశాలు ఆమోదించాయి.

1989లో ఆమోదించిన 1992లో భారత్ ధ్రువీకరించిన ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల ఒప్పందం "18 ఏళ్లలోపు వయసు కలిగిన మనుషులు" అందరినీ బాలలుగా గుర్తించింది.

భారత్ మొదటి నుంచి 18 ఏళ్లలోపు వ్యక్తులను ప్రత్యేకంగానే పరిగణించింది. దేశ చట్టాల ప్రకారం 18 ఏళ్లు నిండిన వాళ్లే ఓటు వేయవచ్చు. డ్రైవింగ్ లైసెన్స్ పొందవచ్చు, చట్టపరమైన ఒప్పందాలు చేసుకోవచ్చు.

18 ఏళ్లలోపు స్త్రీ, 21 ఏళ్లలోపు పురుషుడు వివాహం చేసుకోవడం బాల్య వివాహాల చట్టం, 2006 కింద నిషిద్ధం. అంతేగాక 1992లో ఐరాస బాలల హక్కుల ఒప్పందాన్ని ధ్రువీకరించిన అనంతరం భారత ప్రభుత్వ బాల నేరస్తుల చట్టాన్ని సవరించి రక్షణ అవసరమైన 18 ఏళ్ళలోపు వారికి అవసరమైతే ప్రభుత్వం నుంచే దాన్ని పొందే హక్కు కల్పించింది. అయితే మరికొన్ని చట్టాలు 'పిల్లల'కు వేరే నిర్వచనాలు ఇస్తున్నాయి. వీటిని కూడా ఐరాస ఒప్పందానికి అనుగుణంగా సవరించవలసి ఉంది.

**చట్టానికో వయోపరిమితి:**

| | |
|---|---|
| భారతీయ మెజారిటీ చట్టం, 1875 | 18 ఏళ్ళు |
| బాల నేరస్తుల (సంరక్షణ, రక్షణ) చట్టం, 2000 (2006లో సవరించినది) | 18 ఏళ్ళు |
| బాల్య వివాహాల నిషేధ చట్టం, 2006 | ఆడ పిల్లలకు 18 ఏళ్ళు, మగ వాళ్లకు 21 ఏళ్ళు |
| గనుల చట్టం, 1952 | 18 ఏళ్ళు |
| ఫ్యాక్టరీల చట్టం, 1948 | 15 ఏళ్ళు |
| బాల కార్మికుల (నియంత్రణ, నిషేధ) చట్టం, 1986 | 14 ఏళ్ళు |
| బాలల నిర్బంధ ఉచిత విద్యా చట్టం, 2009 | 6 – 14 ఏళ్ళు |

భారత్‌లో పిల్లల హక్కులకోసం పాటుబడే వారి ముందున్న పెద్ద సమస్య బాలల వయసుకు చట్టాలు ఇచ్చిన భిన్న నిర్వచనాలు.

భారతీయ మెజారిటీ చట్టం, 1875 ప్రకారం 18 ఏళ్ళు నిండిన వారు మేజర్లు. 2006లో సవరించిన బాల నేరస్తుల (సంరక్షణ, రక్షణ) చట్టం, 2000 పద్దెనిమిది ఏళ్ళు నిండిన వారినే పెద్దలుగా గుర్తిస్తుంది 23.

2012 ఆగస్టులో కేంద్ర మంత్రి మండలి ఆమోదించిన బాల, కౌమార కార్మిక (నిషేధ) బిల్లు 18 ఏళ్లలోపు వారిని ప్రమాదకరమైన వృత్తులు, ప్రక్రియలో వినియోగించడంపై సంపూర్ణ నిషేధం విధించింది. ఇది ఇంకా చట్టం కాలేదు. 23

అయితే భారత్‌లో ఆమోదించిన ఇతర చట్టాలు పిల్లలంటే ఎవరనే దానిపై గందరగోళం సృష్టిస్తున్నాయి. వాటిలో అనేకం 14 ఏళ్లలోపు వారినే పిల్లలుగా పరిగణి స్తున్నాయి. ఉదాహరణకు బాల కార్మికుల (నిషేధం, నియంత్రణ) చట్టం, 1986 పద్నాలుగేళ్ళ లోపు వారినే బాలల నిర్వహించింది. 25 ఫ్యాక్టరీల చట్టం, 1948 పదిహేనేళ్లలోపు వారిని బాలలని పేర్కొంటున్నది. బాలల విద్యాహక్కు చట్టం కూడా ఇదే వరసలో ఉంది. దీని ప్రకారం 6–14 ఏళ్లలోపు పిల్లలే ఉచిత నిర్బంధ విద్యకు అర్హులు.

**సంస్థలు, కార్యకర్తలు పిల్లలందరికోసం పాటుపడుతున్నందున ఈ గైడ్ 18 ఏళ్ళలోపు వారందరినీ పిల్లలగా పరిగణిస్తుంది.**

## పిల్లల హక్కులపై మనం ఎందుకు దృష్టి కేంద్రీకరించాలి.

- ప్రపంచ జనాభాలో దాదాపు సగం పిల్లలే అయినప్పటికీ సమాజంలో వారు అత్యంత బలహీన, నిస్సహాయ వర్గం.
- పిల్లలను కేవలం పరాధీనులుగా చూస్తారేతప్ప వారిని వ్యక్తులుగా, నిర్ణయాలు తీసుకోగల వారిగా పరిగణించడంచాలా అరుదు. దీని ఫలితంగా వారి వాణిని వినేవారు ఉండరు.

- పిల్లలను నిర్లక్ష్యానికి, పీడనకు గురిచేసే సంస్కృతి సంప్రదాయాల వల్ల కూడా పిల్లల వాణి ఎవరూ వినరు.
- తమ నిస్సహాయ పరిస్థితి దృష్ట్యా పిల్లలు తమ హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు సమర్థంగా వాటిపై ఫిర్యాదు చేయడం,ప్రతిఘటించడం చేయలేక పోతున్నారు.
- పిల్లల హక్కుల ఉల్లంఘనలు తరచుగా వారి మనుగడకే ముప్పుగా పరిణమించడమో లేక దీర్ఘకాలంలో వారి పెరుగుదలను అడ్డుకోవడమో జరుగుతుంది.

## పిల్లల హక్కులు ఏవి?

ప్రతి పిల్లవాడికి బాల్యాన్ని అనుభవించే హక్కు ఉంది. అంటే మనుగడ సాగించే, రక్షణ పొందే, అభివృద్ధి చెందే సమాజ కార్యకలాపాల్లో భాగస్వామి అయ్యే హక్కు ఉంది. వయసు, స్త్రీ, పురుష, భేదం, జాతి, తెగ, ఆర్థిక, సామాజిక స్థాయి, లైంగిక ధోరణులు వగైరాలతో నిమిత్తం లేకుండా మనుషులు అందరికీ మానవ హక్కులు వర్తించినా పిల్లల ప్రయోజనాలను కాపాడటానికి, విశాల సమాజ హితంకోసం పిల్లల హక్కులను త్యాగం చేయకుండా నిరోధించడానికి ఐక్యరాజ్య సమితి బాలల హక్కుల ఒప్పందంలో పిల్లల హక్కులను ప్రత్యేకంగా వివరించారు.

### ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాల్సిన విషయాలు:

- 18 ఏళ్ల లోపు వారంతా పిల్లలే
- బాల్యం అనేది ప్రతి ఒక్క మనిషి జీవితంలో ఒక దశ
- పిల్లలు బాల్యదశలో విభిన్న అనుభవాలు కలిగి ఉంటారు.
- పిల్లలకూ హక్కులు ఉంటాయి.
- పీడన, దోపిడీ నుంచి రక్షణ పొందేహక్కు పిల్లలందరికీ ఉంటుంది.
- హక్కుదారులుగా మద్దతు కోరేహక్కు వారికి ఉంటుంది.
- పిల్లల హక్కులను అమలు చేసే బాధ్యత రాజ్యానికి, దాని ప్రభుత్వానికి ఉంది.
- పిల్లల హక్కులను సాధించడంలో పెద్దలందరికీ బాధ్యత ఉన్నా, ప్రధాన బాధ్యత ప్రభుత్వానిదే.
- పెద్దలకు ఉండే హక్కులన్నీ పిల్లలకు ఉంటాయి.
- పిల్లలకు ప్రత్యేకంగా కొన్ని హక్కులు కల్పంచబడ్డాయి (ఐక్యరాజ్య సమితి బాలల ఒప్పందం వంటి కొన్ని అంతర్జాతీయ ఒప్పందాలతోపాటు రాజ్యాంగం, కొన్ని ప్రత్యేక చట్టాలు కూడా ఈ హక్కుల్ని వివరిస్తాయి)
- పిల్లలందరికీ అన్ని హక్కులూ ఉన్నా కొందరు పిల్లలపట్ల - వారి పరిస్థితి దృష్ట్యా- ప్రత్యేక శ్రద్ధ అవసరం.

## పిల్లల హక్కులను స్థూలంగా నాలుగు తరగతులుగా విభజించవచ్చు:

- మనుగడ సాగించే, ఆహారం, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణపొందే హక్కు
- విద్య, అభివృద్ధి హక్కు
- అన్ని రకాల దోపిడీ, పీడనల నుంచి విముక్తి పొంది అన్ని పరిస్థితులలోనూ రక్షణ పొందే హక్కు.
- తమ జీవితాలపై ప్రభావం చూపే నిర్ణయాలలో పిల్లల అభిప్రాయాలకు విలువను ఇవ్వడం.

## పిల్లలందరూ ఒక్కటి కాదు

**సాధారణంగా పిల్లలు అత్యంత బలహీన, నిస్సహాయ వర్గం అయినా పిల్లందరూ ఒక్కటికాదు అనే విషయాన్ని గుర్తించడం ముఖ్యం.** బలహీన, బడుగు వర్గాలకు చెందిన పిల్ల విషయంలో హక్కుల ఉల్లంఘన అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వారిసామాజిక, ఆర్థిక నేపథ్యం, జాతి, మతం, మానసినక లేదా శరీరక సామర్థ్యం లేదా వారు నివసించే ప్రదేశం ఈ నిస్సహాయతకుకారణం కావచ్చు. అటు పిల్లల పట్ల మరింత శ్రద్ధ అవసరం. నిర్బంధ నిరాశ్రయత, అత్యవసర పరిస్థితులు, మైనింగ్ వంటి ఒత్తిళ్ల ఎదురైనప్పుడు అంతకు ముందు నుంచే నిస్సహాయ స్థితిలో ఉన్న పిల్లల పరిస్థితి మరింత దిగజారుతుంది.

## మైనింగ్ పిల్లలకు ఉన్న హక్కులేమిటి?

హక్కుల కోసం పాటుపడే వాళ్లంతా ఈహక్కుల గురించి తెలుసుకుని ఉంటే వాటి సాధనకోసం కృషి చేయడానికి వీలవుతుంది. భారత రాజ్యాంగం, వివిధ జాతీయ విధానాలు పిల్లలకు సంబంధించి తెచ్చిన రకరకాల చట్టాలు, భారత్ ధ్రువీకరించిన,అంతర్జాతీయ ఒప్పందాలు ముఖ్యంగా 1992లో భారత్ ధ్రువీకరించిన

ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ బాలల హక్కుల  ఒప్పందం పిల్లలకు మనుగడ, అభివృద్ధి, రక్షణ, భాగస్వామ్య హక్కులపరిరక్షించేందుకు ఒక చట్టపరమైన పునాది కల్పిస్తాయి.

11, 12వ పంచవర్ష ప్రణాళికతోపాటు జాతీయ బాలల విధానం 1974, ఇటీవల జాతీయ బాలల కార్యాచరణ ప్రణాళిక 2005 పిల్లల హక్కుల అమలుకు  మార్గాన్ని నిర్దేశించాయి. ఇవి ప్రస్తావించిన హక్కుల్లో దోపిడీ, పీడనల నుంచి రక్షణ పొందే హక్కు, నిర్బంధ ఉచిత హక్కు కూడా ఉన్నాయి. అయితే ఇవి పిల్లలందరికీ వర్తించే హక్కులే.

ఈ విభాగంలో పిల్లలకు సంబంధించిన చట్టాలు, వాటిని ఏ విధంగా ఉపయోగించాలి అనే విషయాలు చర్చిద్దాం. ఈ గైడ్‌లో ప్రతి చట్టాన్ని వివరంగా చర్చించడం సాధ్యం కాకపోయినా ప్రస్తుతం అమల్లో ఉన్న పిల్లల చట్టాల్లోపేర్కొన్న మౌలిక  హక్కులను, ఆ చట్టాల్లోని ముఖ్యమైన నిబంధనలను పాఠకుడికి తెలియజేసే ప్రయత్నం చేశాం.

కనుక మనలో ఎవరైనా బాలల హక్కుల ఉల్లంఘనను గుర్తిస్తే పిల్లవాడికి హక్కులు కల్పించేందుకు సరైన అధికారులను  కలవడం  లేదా చట్టాల్లోని నిబంధనలను అధ్యయనం చేయడం అవసరం. మరింత సమాచారం, కార్యాచరణకు ఏదైనా ప్రత్యేక పరిజ్ఞానం గల సంస్థను లేదా న్యాయవాదిని సంప్రదించడం మంచిది.

**పిల్లలందరికీ రక్షణ అవసరమైనా సామాజిక, ఆర్థిక లేదా భౌగోళిక ప్రదేశం దృష్ట్యా కొందరు పిల్లలు మిగతా వారికంటే నిస్సహాయులుగా ఉంటారు. అటువంటి వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఈ పిల్లలు ఎవరంటే:**

- నిరాశ్రయులైన పిల్లలు (పేవ్‌మెంట్లపై ఉంటేవారు, నిర్వాసితులు, శరణార్థులు మొదలైన వారు)
- వలస పిల్లలు
- వీధి బాలలు, ఇళ్ళ నుంచి పారిపోయిన వారు
- అనాథలు, తల్లిదండ్రులచే వదిలివేయబడిన వారు
- బాల కార్మికులు
- బాల యాచకులు
- బాల వ్యభిచారులు
- వ్యభిచారుల పిల్లలు
- అక్రమ రవాణాకు గురైన వారు
- జైళ్లలో ఉన్న పిల్లలు
- ఖైదీల పిల్లలు
- ఎస్సీ/ ఎస్టీల పిల్లలు
- అశాంతి, ఘర్షణల వల్ల ప్రభావితులైన పిల్లలు
- హెచ్‌ఐవి/ ఎయిడ్స్ ప్రభావిత పిల్లలు
- ప్రకృతి విపత్తుల బాధితులు

## చిట్కాలు

ఈ సెక్షన్ పిల్లలకు సంబంధించిన చట్టాలేమిటి? వాటిని ఎలా ఉపయోగించాలి? అనే అంశాన్ని చర్చిస్తుంది. ఈ కరదీపికలో ప్రతి చట్టాన్ని సమగ్రంగా చర్చించడంసాధ్యంకాకపోయినా ప్రస్తుతం అమల్లో ఉన్న పిల్లల చట్టాలు, వాటిలోని ముఖ్యమైన నిబంధనల్లో పిల్లల మౌలిక హక్కులకు కల్పించబడిన రక్షణ గురించి పౌరులకు  పరిచయం చేసే ప్రయత్నం జరిగింది.

అందువల్ల మనలో ఎవరైనా పిల్లల హక్కులకు భంగం కలిగినట్టు తెలిసినప్పుడు సరైన వ్యక్తిని సంప్రదించడానికి లేదా  అవసరమైన  చట్ట నిబంధనలను అధ్యయనం చేసి పిల్లలకు న్యాయం చేయడానికి వీలు కలుగుతుంది. మరింత సమాచారం, కార్యాచరణకోసం ప్రత్యేక సంస్థను లేదా న్యాయవాదిని సంప్రదించండి.

## అంతర్జాతీయ చట్టం:

అన్ని ఇతర మానవ హక్కులు మాదిరిగానే ఈ క్రింది అంతరోతీయ ఒప్పందాలు పిల్లల హక్కులకు హామీ కల్పిస్తున్నాయి

- విశ్వజనీయ మానవ హక్కుల ప్రకటన (యుడిహెచ్ఆర్) (1948)
- అంతర్జాతీయ పౌర, రాజకీయ హక్కల ఒడంబడిక (ఐసిసిపిఆర్) (1966)
- అంతర్జాతీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కుల ఒడంబడిక (ఐసిఇఎస్సిఆర్) (1966)

**వీటికి తోడు మహిళలు, పిల్లలు, ఆదివాసులు, శరణార్థులు వంటి ప్రత్యేక వర్గాల హక్కులపై అంతర్జాతీయ ఒప్పందాలు ఉన్నాయి. వాటిలో ఈ క్రిందివి కొన్ని:**

- మహిళలపట్ల అన్ని రకాల వివక్షను నిర్మూలించే ఒప్పందం (సిఇడబ్ల్యుడబ్ల్యు) (1979)
- అన్ని రూపాల్లో జాతి వివక్షను నిర్మూలించే ఒప్పందం (సిఇఆర్డి) (1965)
- ఐక్యరాజ్య సమితి బాలల హక్కుల ఒప్పందం (యుఎన్ఆర్సి) (1989)

**ఈ ఒప్పందం ప్రత్యేకంగా పిల్లల హక్కులకు సంబంధించిన గనుక ఈ విభాగం మైనింగ్ పిల్లల విషయంలో చెప్పిన అంశాలపై దృష్టి కేంద్రీకరిస్తుంది.**

**ఈ ఒప్పందం (యుఎన్ఆర్సి) పాఠాల్ని మూడు భాగాలుగా విభజించవచ్చు:**

- ముఖ్య సూత్రాలు
- నిర్దిష్ట హక్కులు
- ఈ హక్కులను పర్యవేక్షించే మార్గాలు

## ముఖ్య సూత్రాలు:

- మనుగడ, అభివృద్ధి హక్కు
- పిల్లల గరిష్ట ప్రయోజనాలకు ప్రథమ ప్రధాన్యం
- తమపై ప్రభావం చూపే అన్ని విషయాలలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడాని పిల్లలకు గల హక్కు.
- ఎటువంటి వివక్ష లేకుండా ఐక్యరాజ్య సమితి బాలల హక్కుల ఒప్పందంలోని పిల్లలకు గల హక్కు.

## నిర్దిష్ట హక్కులు:

- దేశ చట్టాల ప్రకారం మెజారిటీ వయసు 18 ఏళ్ళలోపు అయితే, 18 ఏళ్ళలోపు వారంతా పిల్లలే.
- పేరు, జాతీయత కలిగి ఉండే హక్కుతో సహా పౌర హక్కులు, స్వాతంత్ర్యాలు, భావ ప్రకటన, ఆలోచన, సంస్థల్లో చేరే హక్కు. సమాచార హక్కు, హింసకు గురికాకుండా ఉండే హక్కు.
- తల్లిదండ్రులతో నివసించే హక్కుతోసహా కుటుంబ వాతావరణం, ప్రత్యామ్నాయ సంరక్షణ హక్కు. తల్లిదండ్రుల నుంచి విడిపోయి ఉన్నట్టైతే వారిని తిరిగి కలిసే హక్కు, అవసరమైన సందర్భాల్లో తగిన ప్రత్యామ్నాయ సంరక్షణ పొందేహక్కు.
- వికలాంగ పిల్లల హక్కులతోసహా కనీస వైద్యం, సంక్షేమం పొందేహక్కు, ఆరోగ్య సంరక్షణ, సామాజిక భద్రత, శిశు సంరక్షణ సేవలు, తగిన

జీవన ప్రమాణాల హక్కు.

- విద్యా హక్కుతోసహా విద్య, సాంస్కృతిక కార్యకలాపాలు, ఆటల హక్కు, విశ్రాంతి, వినోద హక్కు, సాంస్కృతిక జీవనం, కళల హక్కు.
- శరణార్థి పిల్లలు, సాయుధ సంఘర్షణలో చిక్కుకున్న పిల్లలు, బాల నేరస్తులు, స్వేచ్ఛకోల్పోయిన పిల్లలు, ఆర్థిక, లైంగిక లేదా ఇతర దోపిడీకి గురయ్యే పిల్లల ప్రత్యేక హక్కుల రక్షణకు చర్యలు.

## యుఎన్‌సిఆర్‌సి మైనింగ్ వల్ల నిరాశ్రయులైన పిల్లలు:

ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల ఒప్పందం (యుఎన్‌సిఆర్‌సి)లోని నిబంధనలను ఒకదానితో ఒకటి సంబంధం లేకుండా విడిగా చూడడం సాధ్యం కాదు కాని రెండు నిబంధనలు మాత్రం మైనింగ్ వల్ల నిర్వాసితులైన పిల్లలకు వర్తిస్తాయి. అవి

## అధికరణం 16 (1)

1. ఏ బాలుడు/బాలిక ఆంతరంగికత, కుటుంబం, ఇల్లు విషయంలో ఏకపక్షంగా లేదా చట్టవిరుద్ధంగా ఎవరూ జోక్యం చేసుకోరాదు. వారి వ్యక్తిగత గౌరవం, ప్రతిష్టలపై చట్ట విరుద్ధమైన దాడి జరపరాదు.
2. అటువంటి జోక్యం లేదా దాడుల నుంచి చట్టం ద్వారా రక్షణ పొందే హక్కు బాలుడు/బాలికకు ఉంటుంది.

## అధికరణం 27

1. ఈ ఒప్పందంపై సంతకాలు చేసిన దేశాలు పిల్లలు తమ శారీరక, మానసిక, అధ్యాత్మక, నైతిక సామాజిక అభివృద్ధికి సరిపడిన స్థాయిలో జీవన ప్రమాణాలను పొందదానికి వారికి గల హక్కును గుర్తిస్తాయి.
2. తల్లిదండ్రులు లేదా బాలలపట్ల బాధ్యత వహించేవారు పిల్లల అభివృద్ధికి అవసరమైన ఆర్థికస్తోమతను, జీవన ప్రమాణాలను శక్తిమేరకు సమకూర్చాలి. ఇది వారి ప్రథమ బాధ్యత.
3. ఒప్పందంపై సంతకాలు చేసిన దేశాలు తమ స్తోమత మేరకు పిల్లల ఈ హక్కును అమలు చేయడానికి తల్లిదండ్రులకు,లేదా పిల్లలబాధ్యత చూసే వారికి సహాయపడేందుకుచర్యలు తీసుకోవాలి. అవసరమైతేపిల్లలకు మద్దతుగా, ముఖ్యంగాపోషకాహారం, దుస్తులు, నివాసంవిషయంలో పథకాలు అమలు చేయాలి.

**నిర్బంధ నిరాశ్రయతపై ఐక్యరాజ్య సమితి ఆర్థిక, సాంస్కృతిక, సామాజిక హక్కుల కమిటీ ఆమోదించిన సార్వత్రిక వ్యాఖ్య 4 (జనరల్ కామెంట్)**

"సరిపడా గృహ వసతి" అనే శీర్షిక కలిగిన సార్వత్రిక వ్యాఖ్య 4 ఇలా పేర్కొంది. "తనకు, తన కుటుంబానికి తగినంత ఆహారం, దుస్తులు, గృహవసతి, జీవన ప్రమాణాల నిరంతర పెరుగుదలతోసహా తగినంత జీవన ప్రమాణాలకు ప్రతి వ్యక్తికి గల హక్కును ప్రభుత్వం, దాని సంస్థలూ గుర్తించాలి," మౌలిక ప్రమాణాలు పౌరుల ఈ హక్కుకు అనుగుణంగా ఉండాలని సాధారణ వ్యాఖ్య నిర్దేశించింది. చట్టబద్ధమైన గడువు, సేవల లభ్యత, సామాగ్రి, సదుపాయాలు, మౌలిక వసతులు, ధరలు, నివాసయోగ్యత, అందుబాటు, ప్రదేశం, సాంస్కృతిత వాతావరణం కూడా ఇందులో ఉంటాయి.

**నిర్బంధ నిరాశ్రయతపై ఐక్యరాజ్య సమితి ఆర్థిక, సాంస్కృతిక, సామాజిక హక్కుల కమిటీ ఆమోదించిన సార్వత్రిక వ్యాఖ్య (జనరల్ కామెంట్) 7:**

మైనింగ్ నిర్బంధ నిరాశ్రయత కూడా దారితీస్తుంది. ప్రభుత్వాలు, దాని విభాగాలు "బలవంతపు నిరాశ్రయతును అడ్డుకోవడానికి, ఒకవేళ్ళ ప్రైవేట్ వ్యక్తులు లేదా సంస్థలు తగిన రక్షణలు కల్పించకుండా అటువంటి నిర్బంధ తరలింపులకు పాల్పడితే వారిని తగు విధంగా శిక్షించాలని అవసరమైన చట్టాలను, ఇతర నిబంధనలను కలిగి ఉండాలని" నిర్దేశిస్తోంది.

## సూచనలు

మైనింగ్ పిల్లలు, మైనింగ్ ప్రభావిత ప్రజలకు సంబంధించిన అన్ని అంతరాతీయ ఒప్పందాల గురించి ఇంటర్నెట్‌లో వెదకండి.

ఇందుకు పని కొచ్చే కొన్ని వెబ్‌సైట్లు....

పిల్లల హక్కుల సమాచారం: http://www.crin.org

ఐక్యరాజ్య సమితి కార్యాలయంలో మానవహక్కుల హైకమీషనర్ http://ww ProfessionalInterest/Pages/InternationalLaw.aspx

### భారత్‌పై యు.ఎన్.సి.ఆర్.సి. కమిటీ చేసిన ముగింపు వ్యాఖ్యలు

"వాణిజ్య కార్యకలాపాల వల్ల పెద్ద సంఖ్యలో పిల్లలు, వారి కుటుంబాలు నిర్బంధ నిరాశ్రయతకు గురికావడం, తరతరాలుగా వారికి చెందిన భూములు అన్యాక్రాంతం కావడం పట్ల కమిటీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా ఒడిషాలో భారీ పోస్కో ఉక్కు కర్మాగారం, ఓడరేవు ఏర్పాటవుతున్న ప్రాంతాల్లో పరిస్థితి మరీ ఆందోళనకరంగా ఉంది. ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల ఒప్పందం, అంతరాతీయ పక్కుల ప్రమాణాలకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నదీ లేనిదీ సమాచారం లేదు.

పిల్లల హక్కులపై వాణిజ్యరంగం ప్రభావానికి సంబంధించి ప్రభుత్వ బాధ్యతలపై తన సార్వత్రిక వ్యాఖ్య 16 (2013), 2005లో మానవతా హక్కుల మండలి ఏకగ్రీవంగా ఆమోదించిన ఐక్యరాజ్య సమితి 'రక్షణ, మర్యాద, దిద్దుబాటు' నియమావళి దృష్ట్యా వాణిజ్య రంగం అంతరాతీయ, జాతీయ మానవహక్కులు, కార్మిక హక్కులు, పర్యావరణ ఇతర ప్రమాణాలకు ముఖ్యంగా బాలల హక్కులు, సంక్షేమానికి సంబంధించి లోబడి నడుచుకునేటట్లు ప్రభుత్వాలు చట్టాలు, నిబంధనలు చేయాలని కమిటీ సిఫార్సు చేస్తోంది. అలాగే ప్రభుత్వాలు ఈ క్రింది చర్యలు తీసుకోవాలని కమిటీ సూచిస్తోంది.

(a) పరిశ్రమల కార్యకలాపాలు మానవహక్కులను, పర్యావరణ, ఇతర ప్రమాణాలను ఉల్లంఘించకుండా, ముఖ్యంగా పిల్లల హక్కులు (శేయస్సుకు భంగం కలగించకుండా నిరోధించేందుకు ఒక స్పష్టమైన నియంత్రణా వ్యవస్థను ఏర్పాటు చేయడం;

(b) కంపెనీలు, ముఖ్యంగా పారిశ్రామికి కంపెనీలు అంతరాతీయ, జాతీయ పర్యావరణ, ఆరోగ్య ప్రమాణాలను పాటించేటట్లు చూడడం, ఈ ప్రమాణాలు సమర్ధవంతంగా అమలు జరిగేటట్లు పర్యవేక్షించి ఉల్లంఘనలు జరిగినప్పుడు దిద్దుబాటు చర్యలు చేపట్టడం, తగు అంతరాతీయ ధ్రువీకరణలను పొందేటట్లు చూడటం;

(c) కంపెనీలు వాటి వాణిజ్య కలాపాలు, ప్రణాలికలు పర్యావరణ, ఆరోగ్యం, మానవ హక్కులపై చూపగల ప్రభావాలకు సంబంధించిన మదింపులు, సంప్రదింపులు నిర్వహించి పూర్తి వాస్తవాలను వెల్లడించేటట్లు చూడటం.

పేరా 29-30, సిఆర్‌సి/సి/ఐఎన్‌డి/సిఒ/3-4

## భారతీయ చట్టాలు

### భారత రాజ్యాంగంలో పిల్లల హక్కులు

**భారత రాజ్యాంగంలో పిల్లలందరికీ దేశ పౌరులకు ఉన్న అన్ని హక్కులూ కల్పించారు. అయితే ప్రత్యేకంగా పిల్లలకు వర్తించే కొన్ని హక్కులు ఉన్నాయి.**

### రాజ్యాంగం ప్రత్యేకంగా పిల్లలకు కల్పించిన హక్కుల్లో కొన్ని:

6-14 ఏళ్లలలోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంద విద్యా హక్కు (అధికరం 21ఎ)

14 ఏళ్ల వయస్సు వరకు ఎటువంటి హానికరమైన ఉద్యోగం నుంచి అయినా రక్షణ పొందే హక్కు (ఆర్టికల్ 24) ఆర్థిక ఇబ్బందులు, నిర్బంధం కారణంగా వయసు, శక్తికి మించిన పనుల నుంచి రక్షణ పొందే హక్కు (అధికరణం 39(ఇ))

ఆరోగ్యంగా, స్వేచ్ఛగా, గౌరవంగా, సురక్షితంగా పెరిగి, వృద్ధి చెందడానికి సమానన అవకాశాలు, సదుపాయాలు కలిగి ఉండేహక్కు, దోపిడీ నుంచి రక్షణపొందే హక్కు, నైతికంగా, ఇతరత్రా వదిలివేయబడకుండా ఉండే హక్కు (అధికారణం 39(ఎఫ్))

పిల్లలకు ఆరు సంవత్సరాలు నిండే వరకు ప్రభుత్వం సంరక్షణ కల్పించి విద్యాబుద్ధులు నేర్పించాలి (అధికరణం 45) ఇక్కడ స్పష్టంగా తెలిసేదేమిటంటే దేశంలోని అందరు పిల్లల మాదిరిగానే మైనింగ్ ప్రాంతాల్లో పిల్లలకు కూడా విద్యాహక్కు, దోపిడీ నుంచి రక్షణ పొందే హక్కు ఉన్నాయి.

- సమానత్వ హక్కు (అధికరం 14)
- వివక్షకు గురి కాకుండా ఉండే హక్కు(అధికరణం 15)
- వ్యక్తిగత స్వేచ్ఛ, చట్ట ప్రకారం సదుపాయాలు పొందే హక్కు
- అక్రమ అరెస్టు, నిర్భందాలకు గురికాకుండా ఉండే హక్కు
- అక్రమ రవాణా, వెట్టి చాకిరీలకు గురి కాకుండా ఉండేహక్కు (అధికరణం 23)
- మైనారిటీలు తమ ప్రయోజనాలను రక్షించుకునే హక్కు (అధికరణం 29)
- బలహీనవర్గాలు సామాజిక అన్యాయాలు, అన్నిరకాల దోపిడీల నుంచి తమను తాము కాపాడుకునే మక్కు (అధికరణం 46)
- పోషకాహారం, జీవన ప్రమాణాలు, మెరుగైన ఆరోగ్య సదుపాయం పొందే హక్కు.(౨౨)

**వీటితోపాటు భారతదేశంలో పెద్దలతో పాటు పిల్లలకు సమానమైన హక్కులు ఉన్నాయి. అధికరణం 15(3) కింద ప్రభుత్వం మహిళలు, పిల్లలకు ప్రత్యేక సదు పాయాలు కల్పించాలని కూడా రాజ్యాంగం నిర్దేశిస్తోంది. దీనికి అనుగుణంగా వివిధ వయసులు వర్గాల పిల్లల కోసం అనేక జాతీయ చట్టాలు విధానాలు అమల్లోకి వచ్చాయి.**

## జాతీయ చట్టాలు

### ప్రత్యేక చట్టాలు

1890 సంరక్షకులు, సంరక్షితులు (పిల్లలు)చట్టం.

1948 ఫ్యాక్టరీల చట్టం (1949, 50, 1954లో సవరించబడింది)

1956 హిందూ దత్తత, భరణం చట్టం

1956 అనైతిక మనుషుల రవాణా (నిరోధక) చట్టం (1986లో సవరణ)

1956 నేరస్తుల ప్రొబేషన్ చట్టం

1960 అనాధ శరణాలయాలు, ఇతర ధాతృత్వ గృహాల (పర్యవేక్షణ, నియంత్రణ) చట్టం

1976 వెట్టిచాకిరీ వ్యవస్థ (నిర్మూలన)చట్టం

1986 బాలకార్మికుల (నిషేధం, నియంత్రణ)చట్టం

1987 మాదకద్రవ్యాలు, మనోత్తేజక పదార్థాల అక్రమ రవాణా నిరోధకచట్టం.

1989 షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు (అత్యాచారాల నిరోధక) చట్టం

1992 శిశువుల పాల ప్రత్యామ్నాయాలు, పాలసీలు, శిశువుల ఆహారాలు (ఉత్పత్తి సరఫరా పంపిణీల నియంత్రణ)చట్టం.

1994 మానవ అవయవాల అమర్పు చట్టం.

1996 వికలాంగుల (హక్కుల సమానత్వ రక్షణ, పూర్తి భాగస్వామ్యం) చట్టం

2000 బాల నేరస్తుల (పిల్లల సంరక్షణ, రక్షణ) చట్టం (2006లో సవరణ)

2000 సమాచార పరిజ్ఞాన చట్టం

2003 గర్భిణీల పరీక్షల (స్త్రీ, పురుషుల ఎంపిక నిరోధక) చట్టం

2006 బాల్య వివాహాలచట్టం, 2006

2012 లైంగిక నేరాలనుండి బాల రక్షణ చట్టం.

**మైనింగ్ పిల్లలకు ఏమేమి హక్కులు ఉన్నాయో, ఆ పిల్లల మేలు కోసం పైన పేర్కొన్న చట్టాల నిబంధనలను మనం సమర్థంగా ఎలా ఉపయోగించ వచ్చో పరిశీలిద్దాం.**

# మైనింగ్ ప్రాంతంలో చిన్న పిల్లలు

పిల్లల చిన్నతనంలో కూడా రాజ్యం వారి బాగోగులు చూడాలని, వారికి ఆరేళ్ళ వయసు వచ్చే లోపల విద్యాబుద్ధులు చెప్పాలని భారత రాజ్యాంగంలోని అధికరణం 45 నిర్దేశిస్తున్నది.

ఈ హామీని అమలు చేయడానికి ఉద్దేశించిన అతిపెద్ద కార్యక్రమం సమగ్ర శిశుసంరక్షణ కార్యక్రమం. ఈ హక్కును
రాజ్యాంగం ప్రాథమిక హక్కుగా గుర్తించక పోయినా పిల్లల కోసం సంపూర్ణ పెరుగుదల కోసం మన ప్రాంతంలో పూర్తి స్థాయిలో పని చేసే అంగన్‌వాడి కేంద్రం ఒకటి ఉండేటట్లు చూడాలి.

గనులలో శిశు సంరక్షణ నిబంధనలు, 1966 ప్రకారం గనుల్లో పనిచేసే స్త్రీల పిల్లలు (ఆరేళ్ళలోపు వారు) కోసం శిశు సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. అవి ఎలా ఎండాలి, వాటిలో పరిశుభ్రత, బాత్‌రూమ్ వంటి సదుపాయాలు, వైద్యాధికారి వంటి విషయాలు ఈ నిబంధనల్లో స్పష్టంగా ఉన్నాయి. గని యజమానులే వీటన్నింటినీ సమకూర్చాలి.

## సూచనలు

మీ జిల్లా కలెక్టర్‌ను కలిసి ఐసిడిఎస్ (సమగ్ర శిశు అభివృద్ధికేంద్రం) కోసం విజ్ఞప్తి చేయండి.

## మైనింగ్ పిల్లలు, వారి విద్యాహక్కు

సంవత్సరంలో కొన్ని సీజన్లలో వలసపోయే వారు లేదా మైనింగ్ వల్ల నిర్వాసితులైన వారి పిల్లలు ముందుగా కోల్పోయేది చదువునే. బడి మానేయడంతో పాటే వారు పనుల్లో చేరతారు. అయితే ఇప్పుడుచా ా ం పిల్లల్ని బడులకు పంపాలనుకుంటు న్నారు. భారత ప్రభుత్వం కూడా ఇప్పుడు విద్యను ప్రాథ విద్యాహక్కు 6–14 ఏళ్ళలోపు పిల్లలందరి ప్రాథమిక హక్కని రాజ్యాంగంలోని అధికరణం 21 చెబుతోంది.

" ఇక్కడ పెద్ద ఇబ్బంది చదువు లేకపోవడం. కావాలంటే మేము భూమి, భవనం ఇస్తాం. దయచేసి మంచిబడి పెట్టండి అని మేము ప్రభుత్వానికి చెబుతున్నాం. గనులు ఎప్పుడైనా మూతపడవచ్చు. కాని మా పిల్లలు చదువుకుంటే వాళ్ళు ఎక్కడో ఒకచోట ఉ ద్యోగం వెదుక్కుంటారు." మూలం : ఒక గని కార్మికుడు, జెత్వాయ్ గ్రామం, జైసల్మీర్ జిల్లా, రాజస్థాన్, జులై 2009

**పిల్లల ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టం, 2009 :** ఈ చట్టంపైన పేర్కొన్న విద్యాహక్కుకు చట్టరూపం ఇస్తుంది. 6-14ఏళ్ళ పిల్లలందరికీ ఈ చట్టం విద్యాహక్కును కల్పిస్తుంది

### ఉచిత, నిర్బంద విద్యాహక్కు చట్టం, 2009

- పిల్లలను నియత విద్యావ్యవస్థలోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి
- ఉచితంగా ఇచ్చే వాటిలో దుస్తులు, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు వగైరాలను స్పష్టంగా ప్రస్తావించడం.
- ఆరు–14 ఏళ్ళలోపు వయసున్న బిడ్డలు/ పిల్లలను తప్పనిసరిగా బడిలో చేర్చాల్సిన బాధ్యతపైతల్లిదండ్రులు సంరక్షకులపై ఉంది.
- ఉచితంగా ప్రాథమిక విద్యను ప్రభుత్వం పిల్లలకు అందించాలి.
- పిల్లలకు దగ్గరలో పాఠశాలల ఏర్పాటు
- పాఠశాలలకు వివిధ ప్రమానాలను చట్టం నిర్దేశించింది.
- ప్రాథమిక తరగతుల్లో ఉపాధ్యాయుడు, విద్యార్థుల నిష్పత్తి 1:40కి మించకూడదు. మధ్యశ్రేణి (ప్రాథమికోన్నత) తరగతులు (ఆరు నుంచి 8వ తరగతి) 1:35కుమించకూడదు.
- ప్రాథమిక తరగతులు ఏడాదిలో 200 రోజులు జరగాలి. విద్యా సంవత్సరంలో 800 గంటల బోధన జరగాలి.
- ప్రాథమికోన్నత తరగతులకు ఏడాదిలో 220 పని రోజులు, 1000 గంటల బోధన జరగాలి.
- ఉపాధ్యాయులు వారానికి కనీసం 45 గంటలు పాఠాలు చెప్పాలి. ఇందులో ఉ పాధ్యాయులు బోధనకు సమాయత్తమయ్యే సమయం కూడా కలిసి ఉంటుంది.
- జనగణన, విపత్తు సమయంలో సహాయ కార్యకలాపాలు, ఎన్నికలు మినహా ఉ పాధ్యాయులు ఎవరినీ విద్యేతర కార్యకలాపాలకు ఉపయోగించరాదు.
- ప్రైవేటు విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు 25% సీట్లు వారికి ఉచితంగా విద్యనందించాలి.
- ప్రైవేటు పాఠశాలల వారు క్యాపిటేషన్ ఫీజు వసూలు, బడిలో చేరడానికి వచ్చేవారికి పరీక్షలు పెట్టడంపై నిషేదం.

## పిల్లల విద్యాహక్కు ఉల్లంఘనకు గురైతే ఏమి చేయాలి?

- **పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసి)ని సంప్రదించాలి. విద్యాహక్కు (ఆర్టీఈ)** చట్టంలోని సెక్షన్ 13 ఈ కమిటీ విధులను వివరంగా నిర్వచించింది.
- **రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌ను సంప్రదించడం (ఎస్‌సిపిసిఆర్) :** లేఖలు లేదా ఫిర్యాదుల ద్వారా విద్యాహక్కు చట్టం ఉల్లంఘనలను ఎస్‌సిపిసిఆర్ దృష్టికి తీసుకువెళ్ళాలి.
- **విద్యాహక్కు పరిరక్షణ సంస్థ :** ఒక వేళ పిల్లల హక్కుల పరిరక్షణ కమిషన్ ఇంకా 25(2)) ప్రకారం ఇది ఏర్పాటవ్వాలి? అప్పుడు విద్యా హక్కు పరిరక్షణ సంస్థ (రెపా).

ఫిర్యాదులను లేదా ఉల్లంఘనలను పరిష్కరించడానికి ఎస్‌సిపిసిఆర్ లేదా రెపాలకు చట్టం కొన్ని యంత్రాంగాలను నిర్దేశించింది. ఈ కింది సెక్షన్ ఫిర్యాదుల నమోదుకు ఒక హెల్ప్‌లైన్ ఏర్పాటు గురించి వివరిస్తుంది.

**ఆర్‌టిఇ చట్టంలోని సెక్షన్ 25 (1)** రాష్ట్ర బాలలహక్కుల పరిరక్షణ కమిషన్ లేదా రెపా పిల్లల కోసం ఒక హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేయాలని చెబుతోంది. ఎస్ఎంఎస్, టెలిఫోన్, లేఖ ద్వారా దీనికి ఫిర్యాదు చేయవచ్చు. బాధిత బాలలు, వారి సంరక్షకులు విద్యాహక్కు చట్టం ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయడానికి ఇది వేదిక. ఈ హెల్ప్‌లైన్ ఫిర్యాదు దారుల వివరాలు తీసుకుంటుంది గాని వాటిని బయటపెట్టదు.

**– జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌ను ఆశ్రయించడం**

**సొంతంగా ఎస్‌సిపిఆర్ లేదా 'రెపా' లేని రాష్ట్రాలలోని వారు విద్యాహక్కు చట్టం ఉల్లంఘనలపై జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సిపిఆర్)కు ఫిర్యాదు చేయవచ్చు.** ఇప్పటి వరకు 13 రాష్ట్రాల్లో అస్సాం, బీహార్, చత్తీస్‌గఢ్,ఢిల్లీ, గోవా, కర్నాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర , ఒరిస్సా, రాజస్థాన్, సిక్కిం, తమిళనాడు, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్ర బాలహక్కుల పరిరక్షణ కమిషన్‌లు ఏర్పాటయ్యాయి. కొన్ని రాష్ట్రాల్లో ఈ కమిషన్ ఏర్పాటు కావాలసి ఉండగా వారికొన్ని రాష్ట్రాలు ఇంకా అధ్యక్షులను, సభ్యులను నియమించలేదు.

### సూచనలు :

- ఆర్‌టిఇ కింద ఫిర్యాదుల పరిష్కారాలకు మీ రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వ్యవస్థలేమిటో తెలుసుకుని, వాటితో సంబంధాలు పెట్టుకోండి.
- మీ ప్రాంతంలో జరుగుతున్న విద్యాహక్కు చట్టం ఉల్లంఘనలను గురించి తెలుసుకోండి.
- మీ ప్రాంతంలో అసలు బడులు లేకపోయినా సరిపడా లేకపోయినా సంబంధిత అధికారులకు ఒక ఫిర్యాదు ఇవ్వండి. అది రాత పూర్వకంగా ఉండేటట్లు, అవతలవారు అది తీసుకున్న తరువాత ఆ విషయాన్ని ధ్రువీకరిస్తూ రసీదు ఇచ్చేటట్లు చూడండి.
- ఏదైనా ఒక పిల్లవాడి విద్యాహక్కు ఉల్లంఘించబడుతున్నట్లు తెలిస్తే మీరు మొదట చేయాల్సిన పని వారిని దగ్గరలోని బడికి తీసుకువెళ్ళి దాన్లో చేర్పించడం. వారికి అడ్మిషన్ నిరాకరించే హక్కు పాఠశాలకు లేదు.
- ఒక వేళ అలా చేర్పించ లేకపోతే మీరు గుర్తించిన అధికారులకు ఫిర్యాదు చేయండి.
- ఇలా చేసిన ఫిర్యాదులన్నీ విఫలమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు.

# సంరక్షణ, రక్షణ అవసరమైన, చట్టంతో ఘర్షిస్తున్న పిల్లల హక్కులు

మైనింగ్ ప్రాంతాలలో పెరుగుతున్న పిల్లలు మిగతా వారికంటే ఎక్కువగా పీడన, దోపిడిలకు గురయ్యే అవకాశం ఉ ంది. ఇక్కడ బాలకార్మికులు ఉంటారు. వీరి తల్లిదండ్రులు గనుల్లో పనివల్ల వ్యాధులకు గురై పని చేయలేని పరిస్థితుల్లో ఉ ంటారు. గనుల చుట్టుపక్కల ప్రదేశాలు కలుషితమై వాటి ప్రభావం పిల్లలపై కూడా పడుతుంది. మైనింగ్ ప్రాంతాల్లోని పిల్లలు అక్రమ రవాణాకు గురికావడమో నేర కార్యకలాపాల్లోకి బలవంతంగా నెట్టబడటమో జరుగుతుంది. ఈ క్రమంలో వారు చట్టంతో ఘర్షణ పడవలసి వస్తుంది. మైనింగ్‌లో బాలకార్మికులకు విముక్తి కల్పించడంతో పాటు బాల నేరస్తుల (సంరక్షణ, రక్షణ)చట్టం 2000 (2006లో సవరించినది) అటువంటి పిల్లల హక్కులను సమర్థంగా పరిరక్షించడానికి కూడా ఉ పయోగపడుతుంది. బాలకార్మికులను లేదా పీడన, దోపిడీకి గురయ్యే పరిస్థితుల్లో ఉన్న ఏ పిల్లలనైనా కాపాడేందుకు ఈ చట్టం మీకు ఉపయోగపడుతుంది.

**– బాలనేరస్తుల (సంరక్షణ, రక్షణ) చట్టం, 2000**

18 ఏళ్ళ లోపు వారందరినీ చట్టం పిల్లలుగా పరిగణిస్తుంది.

ప్రధానంగా రెండు తరగతుల పిల్లలు ఈ చట్టం పరిధిలోకి వస్తారు.

1. సంరక్షణ, రక్షణ అవసరమైన పిల్లలు
2. చట్టం సంఘర్షణలో ఉన్న పిల్లలు

### బాలనేరస్తుల చట్టం కింద సంరక్షణ, రక్షణ అవసరమైన పిల్లలు ఎవరు?

సంరక్షణ, రక్షణ అవసరమైన కొన్ని తరగతుల పిల్లలు :

- గూడు లేని వారు.
- పీడన, దోపిడీకి గురయ్యే పిల్లలు
- పని చేయలేని స్థితిలో ఉన్న వారి పిల్లలు
- పనుల కోసం / లైంగిక దోపిడీ కోసం అక్రమ రవాణాకు గురైన పిల్లలు
- వదిలి వేయబడిన, తప్పిపోయిన, పారిపోయిన పిల్లలు
- శారీరక, మానసిక వికలాంగులు
- శారీరక, మానసిక వ్యాధిగ్రస్తులు
- హెచ్‌ఐవి/ ఎయిడ్స్ బారిన పడినవారు/ వారి పిల్లలు
- యాచకులు
- వీధిబాలలు

పీడనకు, దోపిడీకి గురయ్యే పరిస్థితుల్లో ఉన్నలేదా సంరక్షణ, రక్షణ అవసరమైన పిల్లలు మనకు ఎక్కడైనా తారసపడితే వారిని జిల్లాలోనూ బాలల సంక్షేమ కమిటీ ముందు హాజరు పరచాలి.



**నిస్సహాయ బాలుడు లేదా సంరక్షణ, రక్షణ అవసమైన బాలుడు :**

బాల నేరస్తుల చట్టం ప్రకారం ప్రతి జిల్లాకు ఒక బాలల సంక్షేమ కమిటీ ఉండాలి (సిడబ్ల్యూసి)

ఈ చట్టం కింద ఈ కమిటీ మెజిస్ట్రేట్ ధర్మాసనంలో పని చేస్తుంది. ఇందులోని సభ్యులందరికీ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్‌కు నేరస్మృతి, 1973 (2/1974) కల్పించే అధికారాలు ఉంటాయి.

## చట్టంతో ఘర్షణలో ఉన్న బాలుడు

మైనింగ్ ప్రాంతాల్లో నేరాలు అధికం. కొన్ని సందర్భాలలో పిల్లలు వీటిలో కూరుకుపోతారు.

ఏదైనా నేరానికి సంబంధించి పిల్లవాడిని అరెస్టు చేసినప్పుడు అతనిని పెద్దవాళ్ళను హాజరు పరిచే జిల్లా కోర్టుల్లో కాకుండా ఆ జిల్లా బాలనేరస్తుల బోర్డు ముందు హాజరుపరచాలి.

**COMPOSITION AND STRUCTURE**

**JUVENILE JUSTICE BOARD**

| | |
|---|---|
| Chairperson | MM or Judicial Magistrate of 1st Class |
| + | |
| Two Member | Social Worker – At least one women |

బాలనేరస్తుడు లేదా చట్టంతో ఘర్షణలో ఉన్న బాలుడు అంటే ఏదైనా నేరం చేసి ఉన్నట్లు ఆరోపణకు గురైన నేరం జరిగిన నాటికి 18 ఏళ్ళ వయసు నిండని వ్యక్తి. వీరిని పోలీసు లాకప్‌లో పెట్టకూడదు. పెద్దలకోర్టుల్లో విచారించ కూడదు.

## సూచనలు :

- మీ జిల్లాలో బాలల సంక్షేమ కమిటీ, బాలనేరస్తుల బోర్డు ఎక్కడ ఉందో తెలుసుకోండి.
- సభ్యులు ఎవరో తెలుసుకుని, వారి ఫోన్ నంబర్లు తెలుసుకుని, వాటిని అందరికీ తెలియజేయాలి.
- సంరక్షణ, రక్షణ అవసరమైన పిల్లలు మీకు తారస పడితే వారిని మీకు సమీపంలో బాలల సంక్షేమ కమిటీకి దగ్గరకు తీసుకువెళ్ళండి (పైన పేర్కొన్న బాక్స్‌లో పేర్కొన్న పిల్లలందరికీ ఇది వర్తిస్తుంది.)
- పిల్లవాడిని కాపాడటానికి సహాయ పడటానికి 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ ఫోన్ చేయవచ్చు.
- పిల్లవాడు ఉండాల్సింది కుటుంబంలోనే. పిల్లవాడిని అతడి కుటుంబం సంరక్షించలేదని నిర్ధారించుకున్న తరువాతే బాలల సంక్షేమ కమిటీ అతనిని ఏదైనా సంక్షేమ గృహంలో ఉంచే విషయం పరిశీలించాలి.
- పిల్లవాడు ఏదైనా నేరం చేసినట్లు ఆరోపణకు గురైతే అతన్ని పెద్దవాళ్ళ కోర్టుల్లో కాక, బాల నేరస్తుల బోర్డు ముందు మాత్రమే హాజరు పరచాలి. పెద్దవాళ్ళ జైళ్ళకు పంపకూడదు.
- పోలీస్‌స్టేషన్‌లో బాలనేరస్తుల పోలీసు అధికారి ఎవరో తెలుసుకోవాలి. పిల్లలకు సంబంధించి ఏ కేసునైనా ఈ పోలీసు అధికారే దర్యాప్తు చేసేటట్లు చూడాలి.

# బాలకార్మికులు- మైనింగ్

మైనింగ్. క్వారీ ప్రాంతాల్లో మైనింగ్ పనులతోపాటు తరలింం ్ప, లోడింగ్, వర్థ పదార్థాల సేకరణ, ఖనిజాలశుద్ధి వంటి ఇత ర రంగాల్లో కూడా పిల్లలు పనిచేస్తూ ఉంటారు. ఇవిగాక ్హోటళ్లలోను, ఇళ్లలోనూ కూడా పిల్లలు పని చేస్తూ ఉంటారు. నిరాశ్రయత, నిర్బంధ వలస వల్ల కుటుంబాలు పేదరి కానికి గురై వాటిలోని పిల్లలు తమ కుటుంబాల పోషణకు ప నిచేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే పేదరికం ఒక్కటే ఈ పరిస్థితికి కారణం కాదు.

ఈ రోజున మనం ఏ ప్రపంచీకరణను చూస్తున్నామో ఆ ప్రపంచీకరణ బాలకార్మికుల ద్వారా వేతన స్థాయిలను తక్కువగా ఉంచాలని చూస్తున్నది. కంపెనీలు పిల్లలకు పె ద్దవారికంటే తక్కువ వేతనాలు ఇచ్చి పెద్దవారితో సమానంగా పని చేయించుకుంటాయి. ప్రైవేటీకరణ, కార్మికులకు శాశ ్వత ఉద్యోగాలు సన్నగిల్లిపోవడం బాలకార్మికుల సంఖ్య పెరగ డానికి- ముఖ్యంగా మైనింగ్ రంగంలో- దోహదం చేసింది. దీని ఫలితంగా కార్మికులు మరింత పేదవారై, అప్పులపాలై ఒక విషవలయంలో చిక్కుకుపోయారు. మన ం బాల కార్మికులను విముక్తం చేసి వారికి విద్యా హక్కు క ల్పించవచ్చు. దానికోసం మనం మనకు అందుబాటులో ఉ న్న వివిధ చట్టాలను ఉపయోగించాలి.

- బాల కార్మికుల (నిషేధం, నియంత్రణ) చట్టం, 1986
- బాల నేరస్తుల (పిల్లల సంరక్షణ, రక్షణ) చట్టం, 2000
- వెట్టి చారికీ (నిర్మూలన) చట్టం, 1976
- పిల్లల (పనితాకట్టు) చట్టం, 1933
- గనుల చట్టం, 1952

"గనిలో ప్రతిదీ ప్రమాదకరమే. కొన్నిసార్లు చిన్నరాయి విరిగిపడినా ప్రాణం పోతుంది. లోపల ఎంత నరకప్రాయమో బయటి వాళ్లు ఊహించనుకూడా ఊహించలేరు!" మేఘాలయలోని జంతియా కొండల్లో ఒక బొగ్గు గనిలో పనిచేసే 16 ఏళ్ల ముజమ్మల్ హక్ మాటలివి! జైంతియా కొండల్లోని వివిధ బొగ్గు గనుల్లో దో పిడీకి గురవుతున్న బాల వెట్టి కార్మికుల్లో హక్ ఒకడు. ఈ పిల్లలపై ఒక నివేదిక సమ ర్పించవలసిందిగా జాతీయ మానవ హక్కుల కమిషన్ మేఘాలయ ప్రభుత్వాన్ని కో రింది. మీడియాలో వచ్చిన అనేక కథనాల ఆధారంగా జాతీయ మానవ హక్కుల కమీషన్ తనకు తానుగా కేసును నమోదు చేసింది (నెం. 22/15/3/2010). కమీషన్ నోటీసు జారీచేసిన రెండురోజుల తరువాత మేఘాలయ జైంతియా హిల్స్ అధికారులు సెప్టెంబర్ 8న, గనుల్లో 222 మంది పిల్లలు పనిచేస్తున్నట్లు కనుగొన్నార ు. వీరు అస్సాం, నేపాల్, బంగ్లాదేశ్‌లకు చెందినవాళ్ళని ప్రభుత్వం తెలిపింది.



http://twocircles.net/2010oct14/coal_mining_meghalaya_child_labourers_%E2%80%98ratholes%E2%80%99.html

రాజ్యాంగ హామీ-14ఏళ్ల వయసు వరకు వివిధమైన హానికర ఉద్యోగాలలో వినియోగించబడకుండా రక్షణ పొందే హక్కు (అధికరణం 24)

**(కొత్త గనుల చట్టం సవరణ బిల్లు ప్రకారం ఏ గనిలో అయినా 18 ఏళ్ళలోపు వారిని వినియోగిస్తే సెక్షన్ 40 కింద ఆ గని యజమాని, ఏజెంట్ లేదా మేనేజర్‌కు రూ. 500 వరకు జరిమానా విధించవచ్చు. బాల కార్మిక వ్యవస్థను నిషేధించే ఈ చట్టాల గురించి విడిగా తెలుసుకుందాం.**

## బాల కార్మిక (నిషేధ, నియంత్రణ) చట్టం, 1986 (సిఎల్‌పిఆర్‌ఎ):

**గనుల్లో (భూగర్భ, నీటిలోని), కాలరీలలో (షెడ్యూల్ పార్ట్-ఎ)** 14 ఏళ్ళ పిల్ల వినియోగాన్ని నిషేధిస్తుంది. షెడ్యూల్డు-బిలో పేర్కొన్న కొన్ని మైనింగ్ సంబంధిత ప్రక్రియల్లో కూడా పిల్లల వివియోగాన్ని ఇది నిషేధిస్తుంది. (మైకా కటింగ్, చీల్చడం, బలపాల తయారీ (ప్యాకింగ ్‌తోసహా), విషపూరిత పదార్థాల సహాయంతో జరిగే వస్తువుల తయారీ ప్రక్రియలు - ఉ దా సీసం, పాదరసం; వెల్డింగ్ పనులు (ఇనుము, ఇనపే తర లోపాలు), వజ్రాల కటింగ్, పాలిషింగ్, బాల కార్మిక (నిషేధ, నియంత్రణ) చట్టం, 1986 ఉల్లంఘన జరిగినప్పుడు ఏమీ చేయాలి?

1. **సిఎల్‌పిఆర్‌ఎ సెక్షన్ 14ను ఉపయోగించడం:** 14 ఏళ్ళలోపు పిల్లలను ఉపయోగించే వారికి కనీసం 3 నెలల నుంచి ఏడాది వరకు జైలు లేదా జరిమానా విధించవచ్చని సెక్షన్ 14 చెబుతుంది.28
2. **పోలీసు అధికారి దృష్టికి తీసుకువెళ్ళడం:** బాల కార్మిక చట్టం ఉల్లంఘనపై పోలీసు స్టేషన్‌లోనైనా, ఏ ప్రభుత్వాలు ఇన్‌స్పెక్టర్‌ కైనా ఫిర్యాదు చేయవచ్చని చట్టంలోని సెక్షన్ 16 చెబుతుంది.
3. **రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఇన్‌స్పెక్టర్లకు ఫిర్యాదు చేయడం:** చట్టం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఇన్‌స్పెక్టర్లను నియవి ంచవచ్చని ఈ చట్టం చెబుతుంది.

4 **రాష్ట్రం ఇన్‌స్పెక్టర్లని నియమించకపోతే లేబర్ ఇన్‌స్పెక్టర్లకు ఫిర్యాదు:** ఒకవేళ బాల కార్మిక చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌స్పెక్టర్లకు ఫిర్యాదు చేయవచ్చు. వారికి ఒక రాతపూర్వక ఫిర్యాదు సమర్పించవచ్చు.

**బాల కార్మిక (నిషేధం, నియంత్రణ) చట్టం, 1986 కింద శిక్షలు, పరిహారాలు**

- హానికర పరిశ్రమల విషయంలో బాల కార్మిక చట్టం 3 నుంచి ఏడాదిపాటు జైలు లేదా రూ. 10 వేల నుంచి 20 వేల వరకు జరిమానాను నిర్దేశిస్తుంది. ఇది మొదటి నేరానికి మాత్రమే.
- రెండోసారి అదే నేరానికి పాల్పడితే తప్పనిసరిగా ఆర్నెల్ల నుంచి రెండేళ్ళ వరకు జైలు శిక్ష పడుతుంది.

## బాల నేరస్తుల (పిల్లల సంరక్షణ, రక్షణ) చట్టం, 2000:

ముఖ్యమైన సెక్షన్ 26: ఈ సెక్షన్ బాలనేరస్తులు బాలకార్మికుల దోపిడీని వివరిస్తుంది. ఏ బాలుడినైనా ప్రమాదకరమైన పనులకు మైనింగ్ వంటివి- వినియోగిస్తూ, వారిచే వెట్టి చారికీ చేయిస్తూ, వారి వేతనాలను తామే తీసేసుకుంటున్నట్లయితే అటువంటి వారికి గరిష్టంగా మూడేళ్ళ జైలు, జరిమానా విధించాలని ఈ సెక్షన్ నిర్దేశిస్తుంది.

## వెట్టి చాకిరీ వ్యవస్థ (నిర్మూలన) చట్టం, 1976 :

మనకు కనిపించేది మాత్రమే వెట్టి చాకిరి కాదు. మామూలు బాలకార్మికుడు కూడా వెట్టిచాకిరీ చేస్తూ ఉండవచ్చు. రాజస్థాన్‌లోగని కార్మికులు సరైన వైద్య సదుపాయాలు, బీమాలేక వ్యాధులు, గాయాల పాలైనప్పుడు అప్పుల్లో కూరుకుపోయి వాటిని తీర్చడంకోసం వెట్టిచాకిరీ (డబ్బుల్లేకుండా పని)చేస్తున్నసంఘటనలు మా దృష్టికి వచ్చాయి. ఈ తరహా వెట్టి తరచూగా తల్లిదండ్రుల నుంచి పిల్లకు వారి సత్వరంగా వస్తుంది. పెద్దల అప్పులు తీర్చడం కోసం పిల్లల వేతనాల్లేకుండా రెక్కలు ముక్కలు చేసుకుంటారు. కనుక ఎవరైనా బాల కార్మికులు కనిపిస్తే అతని పూర్వపరాలు, కుటుంబం అప్పుల గురించి తెలుసుకోవాలి. ఒక వ్యక్తిని అప్పు తీర్చడం కోసం వెట్టిచారికీ చేసేటట్లు నిర్భందించడాన్ని వెట్టిచాకిరీ వ్యవస్థ (నిర్మూలన) చట్టం, 1976 నిషేధిస్తుంది.

**వెట్టి చాకిరీలో ఉన్న పిల్లలను గుర్తించినప్పుడు ఏమి చేయాలి?**

జిల్లా కలెక్టర్ (మేజిస్ట్రేట్)ను సంప్రదించాలి: ఎక్కడైనా వెట్టిలో ఉన్న బాల కార్మికుడిని, ముఖ్యంగా కుటుంబంతో సహా వెట్టి చేస్తున్న పిల్లలను గుర్తిస్తే మేజిస్ట్రేట్ (జిల్లా కలెక్టర్)కు ఫిర్యాదు పంపవచ్చు. దీనిపై చర్య తీసుకోవాల్సిన బాధ్యత జిల్లా మేజిస్ట్రేట్/ కలెక్టర్‌దే.

వెట్టి చారికీ నిర్మూలన చట్టం వెట్టికి కారణమైన అన్ని రుణ ఒప్పంధాలను, బాధ్యతలను రద్దుచేస్తుంది. ఏ విధమైన కొత్త ఒప్పందాలనైనా అది నిషేధిస్తుంది. విముక్తి పొందిన వెట్టి కార్మికులు ఇక తమ అప్పులను తీర్చనక్కర్లేదు. ఒక వ్యక్తిని బాకీ తీర్చడంకోసం వెట్టి కార్మికుడిగా మార్చిన వారు శిక్షార్హులు. అలాగే తాము చేసిన ఇప్పుల కోసం పిల్లలను, ఇతర కుటుంబ సభ్యులను వెట్టి చేకిరీలోకి దింపిన తల్లిదండ్రులు కూడా శిక్షార్హులే.

**షెడ్యూల్డు కులాలు/ తెగలపై అత్యాచారాల (నిరోధక) చట్టం, 1989:**

వెట్టి చాకిరీతో సహా ఏ విధమైన నిర్భంద శ్రమనైనా ఈ చట్టం- బాధితులు షెడ్యూల్డ కులం లేదా తెగవారైతే- 'అత్యాచారం'గా నిర్వచిస్తుంది. ఈ కేసులో నేరస్తులకు ఐదేళ్ళ వరకు ఖైదు, జరిమానా విధంచబడతాయి.

## పిల్లలు (శ్రమతా కట్టు) చట్టం, 1933:

న్యాయమైన వేతనం కోసం కాక మరే ఇతర బాకీ లేదా ప్రయోజనం కోసమైనా 15 ఏళ్ళలోపు పిల్లల శ్రమను తాకట్టుపెట్టే తల్లిదండ్రులు/ సంరక్షకులు చేసుకునే ఒప్పందాలను పిల్లలు (శ్రమతాకట్టు) చట్టం, 1933 నిషేధిస్తుంది. అలా ఒప్పందం చేసుకునే తల్లిదండ్రులు/ సంరక్షకులు, పిల్లలతో పని చేయించుకోడానికి సిద్ధపడిన.

## గనుల చట్టం, 1983:

గనుల్లో ఎంతోమంది పిల్లలు పనిచేస్తున్నారని మనకు తెలుసు. గనుల (సవరణ) చట్టం, 1983 అన్ని గనులకూ వర్తిస్తుంది. ఇది గనుల్లో పిల్లలతో పని చేయించడాన్ని నిషేధిస్తుంది. కనుక ఇది మనకు ఉపయోగపడే చట్టాల్లో ముఖ్యమైనది. అయితే ఇది 16 ఏళ్ళపైబడిన వయసున్న అప్రెంటీసులు, ట్రైనీలు గనుల్లో పనిచేయడానికి ఈ చట్టం అనుమతిస్తుంది. అయితే గని మేనేజర్ సరైన పర్యవేక్షణలోనే ఇది జరగాలి. అలాగే అప్రెంటీస్‌లు, ట్రైనీల చేత ఇలా గనుల్లో పని చేయించేందుకు ముందుగా చీఫ్ ఇన్‌స్పెక్టర్ లేదా ఒక ఇన్‌స్పెక్టర్ ఆమోదం పొందాలి.

> సెక్షన్ 40:
> 18 ఏళ్ళలోపు వారెవరైనా గనిలోగాని,దానిభాగంలోగానీపని చేయడానికి అనుమతించకూడదు.

**సూచనలు:**

ఏ పిల్లవాడైనా గనుల్లో పనిచేయడాన్ని మీరు గమనిస్తే బాల కార్మిక (నిషేధం, నియంత్రణ) చట్టం, 1986, బాల నేరస్తుల (పిల్లల సంరక్షణ, రక్షణ) చట్టం, 2000 సెక్షన్ 26, గనుల (సవరణ) చట్టం, 1983 కింద పోలీసులకు ఫిర్యాదు చేయండి.

- బాలుడు వెట్టి చాకిరీ చేస్తున్నాడో లేదో కూడా దర్యాప్తు చేయండి. ఒకవేళ వెట్టి చేస్తుంటే అప్పుడు వెట్టి చాకిరి (నిర్మూలన) చటట్ం, 1976 కింద దర్యాప్తు చేయాలి.
- ఈ సెక్షన్‌లో మనం చర్చించిన వివిధ చట్టాల కింద బాలలకు నిర్దేశించిన వయసు కూడా గుర్తుంచుకోండి. గనిలో పనిచేస్తున్న పిల్లవాడు ఒకవేళ 14 ఏళ్లలోపు వాడైతే బాల కార్మిక చట్టంతోపాటు బాల నేరస్తుల చట్టం, ఇతర చట్టాలు కూడా వర్తిస్తాయి. ఒకవేళ బాలుడు 18 ఏళ్ళు నిండిన వాడైతే బాల కార్మికుల చట్టం వర్తించదు.
- ఒక వేళ బాలుడిని కాపాడాల్సివస్తే బాలల సంక్షేమ కమిటీ సంప్రదించాలి (వివరాలకోసం ఈ గెడ్‌లోని బాల నేరస్తుల చట్టం నిబంధనలను చూడండి)
- మీ జిల్లాలో బాలల హెల్పలైన్ 1098కి ఫోన్ చేసి సహాయం కోరండి. ఎల్లప్పుడు మీ జిల్లా హైల్ప్‌లైన్, పోలీసుల సాయంతోనే బాలలను కాపడండి.

# మైనింగ్, అక్రమ రవాణాకు గురైన పిల్లలు

మైనింగ్ ప్రాంతాల్లోని పిల్లల్లో ఎక్కువ మంది ఇతర రాష్ట్రాల నుండి ఒంటరిగానో, కుటుంబాలతోనే వలస వచ్చినవారు వీరిలో చాలామంది అక్రమంగా తరలించబడిన వాళ్ళు. వారు మైనింగ్ ప్రాంతాల్లో బాల కార్మికులుగానో, పడుపు వృత్తుల్లోనో ఉంటారు.

## వ్యభిచారం కోసం పిల్లల అక్రమ రవాణా

వ్యభిచారం, డబ్బుకోసం పడుపు వృత్తుల్లోకి దింపడం కోసం పిల్లలను అక్రమ రవాణా చేసే వాళ్లపై చర్యకు ప్రధానంగాపనికొచ్చే చట్టం అనైతిక అక్రమ రవాణా (నియంత్రణ) చట్టం, 1956 (ఐటిపిఎ), మైనర్ పిల్లను వ్యభిచారం కోసం తరలించడాన్ని ఈ చట్టం నిషేధిస్తూ పిల్లలు, మైనర్లకు సంబంధించిన నేరాలకు శిక్షలను కూడా పెంచింది.

ఈ చట్టం ప్రకారం 'వ్యభిచారం' అంటే డబ్బుకోసం వ్యక్తులను లైంగిక దోపిడీకి లేదా పీడనకు గురిచేయడం. ఇలా దోపిడీకి గురి చేయడం శిక్షార్హమైన నేరం. ఐటిపిఎ ఈ కింద నేరాలకు శిక్షలను నిర్దేశిస్తుంది.

(1) వ్యభిచార గృహాన్ని నిర్వహించడం లేదా తమ పరిసరల్లో వ్యభిచార గృహం నిర్వహణకు అనుమతించడం;

(2) ఇతరుల వ్యభిచారంపై వచ్చిన ఆదాయంపై ఆధారపడి బతకడం;

(3) వ్యభిచారంకోసం వ్యక్తులను సంపాదించడం, వారిని అందుకు ప్రేరేపించడం, వేరోచోటకి తీసుకువెళ్ళడం;

(4) ఒక వ్యక్తిని వ్యభిచార గృహంలో నిర్బధించడం;

(5) వ్యభిచారానికి ప్రోత్సహించడం, ప్రతిపాదించడం;

చట్టం అమలుకు ప్రత్యేక వ్యవస్థలను నిర్దేశించడంతోపాటు ఈ చట్టం వ్యభిచార వృత్తుల్లోని వారిని కాపాడి, రక్షణ కల్పించి వారి జీవితాలను చక్కదిద్దడానికి సమగ్ర పథకాలను సూచిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు రక్షణ గృహాలు ఏర్పాటు చేయాలని సక్షన్ 21 నిర్దేశిస్తుంది.

## భారత శిక్షా స్మృతిలోని సంబంధిత నిబంధనలు:

- 12 ఏళ్లలోపు పిల్లలను ప్రమాదకర పరిస్థితుల్లో వదిలేయడం (సెక్షన్ 317);
- మహిళపట్ల అసభ్య ప్రవర్తన (సెక్షన్ 354);
- లైగింక అత్యాచారంకోసం మహిళను అపహరించడం, బెదిరించడం లేదా మరే రూపంలోనైనా ఒత్తిడి చేయడం (సెక్షన్ 366ఎ);
- లైగింక దోపిడీకోసం బాలికలను వేరేచోటి నుంచి తెప్పించడం (సెక్షన్ 66బి);
- ఒక వ్యక్తి అసహజ లైంగిక వాంఛలు తీర్చడానికి మరోవ్యక్తిని అహపరించడం (సెక్షన్ 367);
- వ్యభిచారంకోసం మైనర్ బిలకలను అమ్మడం (సెక్షన్ 373);
- అత్యాచారం (సెక్షన్ 375); అసహజ నేరాలు (సెక్షన్ 377). 16 ఏళ్ళలోపు బాలికతో ఆమె ఇష్టప్రకారంగాని, బలవంతంగా గానీ సంభోగంలో పాల్గొంటే అది అత్యాచారం కిందకే వస్తుంది. దీనికి గరిష్టంగా జీవితకాల జైలుశిక్ష పడుతోంది.
- మహిళ గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉన్నమాట, సైగ లేదా పని (సెక్షన్ 509);

## పనికోసం అక్రమ రవాణా:

నిరోధించడానికి పనికొచ్చే కార్మిక చట్టాలు ఇవి:
ఈ విభాగంలో చర్చించిన అన్ని చట్టాల్లో బాల కార్మికుకు సంబంధించిన నిబంధనలు ఉన్నాయి. ఇవికాక భారత శిక్షాస్మృతిలోని సంబంధించిన నిబంధనలను కూడా మనం ఉపయోగించుకోవాలి

- ఏ వ్యక్తినైనా బానిసగా కొనడం, అమ్మడం (సెక్షన్ 370);
- అలవాటుగా బానిసల అమ్మకం, కొనుగోలు (సెక్షన్ 371);
- చట్ట విరుద్ధంగా మనుషులచే బలవంతంగా పనిచేయించడం

**బాల కార్మికుల అక్రమ రవాణా నిరోధం, బాల కార్మికులను వలస పిల్లలను కాపాడటం, తిరిగి వారి కుటుంబాల దగ్గరికి చేర్చడం, పునరావసం కల్పించడం(నియమావళి 2008)** బాల కార్మికుల అక్రమ రవాణా, ఇలా రవాణాకు గురైన బాలలు, వలస పిల్లలను కాపాడటం, వారి కుటుంబాల వద్దకు చేర్చడం, పునారావాసం కల్పించడంపై 2008లో భారత ప్రభుత్వం ఒక నియమావళిని రూపొందించింది. కేంద్ర కార్మికశాఖ దీన్ని జారీచేసింది.

**ఈ నియమావళిలోని ముఖ్యాంశాలు కొన్ని:**

కాపాడబడిన ప్రతి వలస కార్మికుడు లేదా అక్రమ రవాణాకు గురైన బాల కార్మికుడు– వెట్టి బాల కార్మికుడితోసహా– బాలల సంక్షేమ కమిటీ ముందు హాజరు పరచబడాలి.
ఇలా రక్షించబడిన పిల్లలకు బాలల సంక్షేమ కమిటీ సంరక్షురాలిగా ఉంటుంది. ఆ పిల్లల మేలు కోరి నిర్ణయాలు తీసుకునే అధికారం దానికి ఉంటుంది. రక్షించబడిన పిల్లల పునరావాసానికి అవసరమైన సమాచారాన్నంతటినీ సేకరించే, పత్రాలు తయారుచేసే అధికారం ఈ కమిటీకి ఉంటుంది.

**అక్రమ రవాణాను అరికట్టేందుకు కొన్ని ప్రత్యేక, స్థానిక చట్టాలు ఉన్నాయి: వాటిలో కొన్ని...**

- ఆంధ్రప్రదేశ్ దేవదాసీలు (అంకితంపై నిషేధం) చట్టం, 1988 లేదా కర్నాటక దేవదాసి (అంకితంపై నిషేధం) చట్టం, 1982.
- బాంబే యాచక నిరోధక చట్టం, 1959
- వెట్టి చాకిరి వ్యవస్థ (నిర్మూలన) చట్టం, 1976
- బాల కార్మిక వ్యవస్థ (నిషేధం, నియంత్రణ) చట్టం, 1986.
- బాల్య వివాహాల చట్టం, 2006
- సంరక్షణ, పిల్లల చట్టం, 1890
- హిందూ దత్తత, భరణం చట్టం, 1956
- సమాచార సాంకేతిక పరిజ్ఞాన (సవరణ చట్టం), 2008
- ఎస్.సి/ ఎస్.టి (అత్యాచారాల నిరోధక) చట్టం, 1989
- మానవ అవయవాల అమర్పు చట్టం, 1994, మానవ అవయవాల మర్పు బిల్లు 2009
- గోవా పిల్లల చట్టం, 2003 (గోవాకు మాత్రమే వర్తిస్తుంది)

## సుచనలు:

- అక్రమ రవాణాకు గురైన, వ్యభిచారం నుంచి రక్షింపబడిన బాలలు బాధితులే తప్ప నేరస్తులు కాదు.
- అక్రమ రవాణా బాధితులైన పిల్లలకు సంరక్షణ, రక్షణ అవసరమని, వారిని బాలల సంక్షేమ కమిటీ ముందు హాజరు పరచాలని గుర్తుంచుకోవాలి.
- బాధితులకు ధైర్యం చెప్పడం, మానసిక, సామాజిక మద్దతునందించడం, పునరావాసం కల్పించడం చేయాలి.
- బాలల సంక్షేమ కమిటీకి అప్పగించిన పిల్లల బాగోగులపై ఆ తరువాత కూడా తెలుసుకుంటూ ఉండాలి.

# మైనింగ్ పిల్లలు- లైంగిక పీడన



నెలలు, ఆ మాటకొస్తే రోజుల వయసున్న పిల్లలు కూడా లెంగిక పీడనకు గురవుతున్నారు. ప్రధానంగా ఆడ పిల్లలే లైంగిక పీడనకు గురవుత ున్నారన్నది సాధారణంగా ఉండే నమ్మకం అయినా మగ పిల్లలు కూడా బాధితులవుతారు. మానసిక, శారీరక వికలాంగులైన పిల్లలు, లైంగిక పీడనకు గురయ్యే ప్రమాదం మరీ ఎక్కువ. లైంగిక పీడనకు స్త్రీ, పురుష బేధం, కులం, జాతి తేడాల్లేవు. పట్టణాల్లోనూ, పల్లెల్లోనూ కూడా ఇది చోటుచేసుకోవచ్చు.

**ఈ క్రింది మార్గాల్లో ఏదో ఒక దాని ద్వారా బాలిక/ బాలుడు పీడనకు గురికావచ్చు:**

- ఎవరైనా బాలిక/ బాలుడు పట్ల లైంగిక దృష్టితో వ్యవహరించడం
- అది బాలిక/ బాలుడితో లైంగిక చర్య జరపడం కింద లెక్క.
- బాలిక/ బాలుడు ఆ చర్యను పూర్తిగా అర్థం చేసుకోరు. దానికి సమ్మతి ఇవ్వరు.
- స్పృశించడంతో కూడిన, స్పృశించని ప్రవర్తన కూడా లైంగిక చర్య కిందకే వస్తుంది.
- అధికారం, నమ్మకాలను దుర్వినియోగం చేయడం
- చాలా సందర్భాలల్లో దీన్ని రహస్యంగా ఉంచుతారు.
- ఇది బలవంతంగా జరుగుతుంది- పీడకుడు జిత్తులు, లంచాలు, బెదిరింపులకు పాల్పడతాడు.
- సాధారణంగా బాలిక/ బాలుడుకి బాగా అలవాటైన ప్రదేశంలోనే ఇది జరుగుతుంది.
- కులం, తరగతి, లింగభేదం, సంస్కృతులతో నిమిత్తం లేకుండా పిల్లలంతా ఈ ప్రమాదాన్ని ఎదుర్కొంటారు.
- అత్యాచారం లేదా సంభోగం జరపడం ఒక్కటి మాత్రమే లైంగిక పీడన కాదు.
- బాలికలు/ బాలలు కూడా అత్యాచారం, ఇతర రకాల లైంగిపు అకృత్యాలకు గురయ్యే అవకాశం ఉంది.
- ఆడ పిల్లలను వేధించడం, లైంగిక వేధింపులు కూడా లైంగిక పీడన్.
- పిల్లలకు అసభ్య చిత్రాలు చూపించడం లేదా అశ్లీల చిత్రాల తయారీకి పిల్లలను ఉపయోగించడం.
- దీనివల్ల పిల్లకు శారీరకంగా హాని జరగకపోయినా తీవ్రమైన మానసిక పీడన అవుతుంది.

గత కొన్నేళ్ళ కాలంలో పిల్లలపై లైంగిక నేరాలు పెరుగుతూ వస్తున్నాయి. మహిళా, శిశు సంక్షేమ శాఖ 2007లో దేశంలో పిల్లలపై లైంగిక ఎ ీడనపై అధ్యయనం నిర్వహించింది. పిల్లల్లో 53.22% ఒకటి అంతకంటే ఎక్కువ రూపాల్లో లైంగిక పీడనను ఎదుర్కొన్నట్లు అందులో తేలింది.

పిల్లలు లైంగిక పీడనకు గురైనప్పుడు చర్యలు తీసుకోడానికి భారత శిక్షా స్మృతిలో నిబంధనలు ఉన్నాయి. వీటితోపాటు 2012లో భారత ప్రభుత్వం లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం, 2012 (పిఒసిఎస్ఓ)ను తెచ్చింది. ఇది 2012 నవంబర్ 14 నుంచి అమల్లోకి వచ్చింది. దేశంలో పిల్లలపై లైంగిక దాడులకు సంబంధించిన సమగ్రమైన చట్టం ఇది. దీంతోపాటు అశ్లీల సాహిత్యం, బొమ్మలు, సినిమాలకు పిల్లలను ఎక్కువగా వినియోగిస్తున్న దృష్ట్యా వెట్టి చట్టం, 2008ని కూడా ఉపయోగించుకోవచ్చు.

పిల్లలపై లైంగిక పీడనను నిరోధించేందుకు మనదేశంలోని చట్టాలు, నిబంధనలు:

## భారత శిక్షాస్మృతి:

**సెక్షన్ 376:** అత్యాచారానికి శిక్ష

**సెక్షన్ 377:** అసహజ నేరాలు

**సెక్షన్ 509:** మహిళల గౌరవానికి భంగం కలిగించే మాటలు, సైగలు, పనులు

**సెక్షన్ 354:** మహిళల గౌరవానికి భంగం కలిగించే ఉద్దేశంతో దాడి, నేరపూరిత బల ప్రయోగం

## ఇన్ఫర్మేషన్, టెక్నాలజీ (సవరణ) చట్టం, 2008:

**సెక్షన్ 67బి:** పిల్లలను అశ్లీలంగా చూపించే బొమ్మలు, సినమాలు, రాత, ఎలక్ట్రానిక్ ప్రచురణ, ప్రసారాలను నిషేధిస్తుంది.

లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం, 2012:

ఈ చట్టం పరిధిలోకి వచ్చే నేరాలు..

**- అత్యాచారం (సెక్షన్ 3)**

- బాలుడు/ బాలిక నోరు, భగం, మూత్రనాళం లేదా గుదము ద్వారా పురుషాంగంతోసహా సంభోగించడం లేదా పిల్లవాడితో అలా చేయించడం.
- ఏదైనా వస్తువును- ఉదాహరణకు పెన్సిల్, పెన్ను లేదా కర్ర లేదా వేలువంటి శరీర భాగాన్ని బాలిక/బాలుడు భగం, మూత్రనాళం లేదా గుదములో జొప్పిచడం లేదా బాలిక/ బాలుడుతో ఆ పని చేయించడం

– లైంగిక దాడి (సెక్షన్ 7)- బాలిక/ బాలుడిని లైంగిక ఉద్దేశంతో స్పృశించడం, వారి చేత గోప్యాంగాలపై స్పృశింపజేసుకోవడం , భగం, పురుషాంగం, గుదము లేదా రొమ్ము వంటి వారి శరీర భాగాలను తాకడం, ఇవన్నీ లైంగిక దాడి నిర్వచనంలోకి వస్తాయి.

– లైంగిక వేధింపు (సెక్ష్ 11) పిల్లలు తమ శరీర భాగాలను చూపించేట్లు ప్రోత్సహిచడం, ఏ విధమైన మీడియా ద్వారానైనా వారికి అశ్లీలమైన వాటిని చూపించడం, బాలిక/ బాలుడి వెంటపడటం, అశ్లీల అవసరాలకోసం పిల్లలను మభ్యపెట్టడం దాని పరిధిలోకి వస్తాయి.

– బాలలతో అశ్లీలం (సెక్షన్ 13) పిల్లలను (పుస్తకాలు, ఎలక్ట్రానిక్, కంప్యూటర్ లేదా మరే ఇతర టెక్నాలజీతోనైనా తయారయ్యే) మీడియాలో అశ్లీలంగా

చూపించడం.

**కొన్ని నిర్దిష్ట పరిస్థితుల్లో లైంగిక దాడి, అత్యాచార లైంగిక దాడి అత్యంత తీవ్రంగా పరిగణించబడతాయి. ఆ పరిస్థితులు:**

- కుటుంబ సభ్యుడు, పోలీసు అధికారి, ఉపాధ్యాయుడు, వైద్యుడు వంటి విశ్వసనీయమైన, అధికారం కలిగిన వ్యక్తులు ఇటువంటి అకృత్యాలకు పాల్పడితే;
- బాధితురాలు/ బాధితుడు 12 ఏళ్ళ లోపు వారైతే;
- సామూహిక దాడి;
- అనేకసార్లు దాడి చేయడం;
- బాధితులు మానసికంగా, శారీరకంగా వికలాంగులై ఉన్నప్పుడు;
- మారణాయుధాలు, నిప్పు, కాల్చిన పదార్థాలు, యాసిడ్ వంటి ద్రావకాలు వాడినప్పుడు;
- బాధితులు తీవ్రమైన శారీరక గాయాలకు గురైనప్పుడు/ గర్భందాల్చినప్పుడు/ హైచ్ఐవి బారినపడినప్పుడు;
- బాధితురాలిని/ బాధితుడిని నగ్నంగా అందరి ముందు నిలబెట్టినప్పుడు;

పిఒసిఎస్ఒ 2012 చట్టంలో పైన పేరొన్న నేరాలకు కఠోర శిక్షలు నిర్దేశించారు. నేరం చేయకపోయినా నేరం చేయ దానికి ప్రయత్నిస్తేనేఈ చట్ట ప్రకారం శిక్షపడుతుంది.
నేరానికి పురికొల్పడాన్ని కూడా నేరంగా పరిగ ణించాలి. నేరం జరిగినప్పుడు ఫిర్యాదు, దర్యాప్తు దశలో అని ్నంటిలోనూ బాధితులను ఇబ్బంది

నేరానికి ప్రోత్సాహం
లైంగిక నేరాలకు ఒడిగట్టిన వాళ్ళకు సాయపడుతుండే ఏ వ్యక్తి అయినా ఈ చట్టం కింద శిక్షార్హుడే

### పిఒసిఎస్ఒ కింద నేరాలను ఎలా రిపోర్ట్ చేయాలి?

- బాలుడు/ బాలికలపై లైంగిక అత్యాచారం జరిగిందని, లేదా జరగబోతుందని ఒక వ్యక్తికి తెలిస్తే అతను వెంటనే ప్రత్యేక బాల నేరస్తుల పోలీసు యూనిట్ లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలి (సెక్షన్ 19)
- ఫిర్యాదును నోటిమాటగా లేక రాతపూర్వకంగా ఇవ్వవచ్చు. నోటిమాటగా ఇస్తే పోలీసు అధికారి దాన్ని రాసుకునిఫిర్యాదు దారుకు చదివి వినిపిస్తాడు, అతడు దానికి ఒక సంఖ్య కూడా ఇచ్చి రిజిస్టర్‌లో నమోదు చేస్తాడు.

కలగకుండా ఉండే పద్ధతులను చట్టం నిర్దేశించింది.

- పిల్లల వాంగ్మూలాన్ని వారి ఇంట్లో లేదా వారు కోరుకున్న చోట్ల నమోదు చేయాలి. ఎస్ఐ స్థాయికి తగ్గని మహిళా పోలీసు అధికారి ఈ పని చేయడం మంచిది.
- పిల్లలు చెప్పిన మాటల్లోనే వాంగ్మూలం నమోదు చేయాలి.
- పిల్లలు నమ్మే తల్లిదండ్రులు/ వ్యక్తి సమక్షంలో ఇది జరగాలి.
- వాంగ్మూలం నమోదు చేసేటప్పుడు పోలీసు అధికారి యూనిఫాంలో ఉండకూడదు.
- అవసరమైతే దుబాసీ లేదా అనువాదకుడు లేదా నిపుణుడి సహాయం పొందాలి.
- బాధితులు వికలాంగులైతే ప్రత్యేక బోధకుడు లేదాఆ తరహా పిల్లల భావ ప్రకటనా పద్ధతులు తెలిసిన వారి సహాయం పొందాలి.
- బాధితులు ఆడ పిల్లలైతే వైద్య పరీక్షలు మహిళా డాక్టర్లే చేయాలి.
- కోర్టులో కేసు ఏదశలో ఉన్నదీ పోలీసులు ఫిర్యాదీకి తెలియజేస్తూ అవసరమైన సందర్భాలలో సహాయం అందించాలి.
- ఏ సీజన్‌లోనూ పోలీసు స్టేషన్‌లో పిల్లలను రాత్రివేళ నిర్బంధంలో ఉంచకూడదు.

సెక్షన్ 33(7) ప్రకారం దర్యాప్తు సమయంలో ఎఖ్కడా బాధితుల వివరాలు బయటపెట్టకూడదు.

### కేసు విచారణ గురించి గుర్తుంచుకోవలసిన అంశాలు

- నేర సత్వర విచారణకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలని ఈ చట్టం చెబుతోంది.
- అదే పనిగా బాధిత పిల్లలను కోర్టుకు రప్పించకూడదు.
- విచారణ రహస్యంగా జరగాలి.
- డిఫెన్ (నిందితుడితరపు) న్యాయవాది నేరుగా బాధితులను ప్రశ్నించకూడదు. అతను ప్రత్యేక కోర్టుకు తన ప్రశ్నలు పంపిస్తే అది బాధితుడు/బాధితురాలికి ఇస్తుంది.
- బాధిత పిల్లలు చెప్పిన సాక్ష్యాన్ని నేరాభియోగం పోలీసులు 30 రోజుల్లో కోర్టులో
- సాధ్యమైనంత వరకు కోర్టు ఏడాదిలోపు విచారణను పూర్తి చేయాలి.
- తుది నివేదిక ప్రతిని మెజిస్ట్రేట్ బాధిత పిల్లలకు, వారి తల్లిదండ్రులు లేదా ప్రతినిధులకు అందజేయాలి.

## చట్టంలోని ముఖ్యాంశాలు

- తాను నిర్దోషినని నిరూపించుకోవలసిన బాధ్యత నిందితుడిపైనే ఉంటుంది.
- ఈ చట్టం అమలుపై పోలీసులతో సహా సంబంధిత అధికారులకు ఎప్పటికప్పుడు శిక్షణ ఇచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి.
- విచారణకు ముందు, విచారణ సమయంలోను బాధితులకు ప్రభుత్వేతర సంస్థలు, వృత్తి నిపుణులు, నిపుణులు సహాయ మందించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు మార్గదర్శకాలు రూపొందించాలి.
- బాధితులకు సహాయ, పునరావాసాలు కల్పించాలని చట్టం నిర్దేశిస్తోంది.
- పిఒసిఎస్ఒ బాధితులకు ఉచిత న్యాయసహాయం కల్పిస్తుంది.
- చట్టం ప్రకారం ఎన్సిపిసిఆర్, ఎస్సిపిసిఆర్లు దేశవ్యాప్తంగా ఈ చట్టం అమలును పర్యవేక్షిస్తుండాలి.

## సూచనలు :

- లైంగిక పీడనకు గురైన బాలలను గుర్తించాలి.
- వారు తమ బాధలు లేదా సంఘటన గురించి బయటకి చెప్పుకోవచ్చు చెప్పుకోక పోవచ్చు. ఇటువంటి పిల్లల విషయంలో శిక్షణ పొందిన నిపుణులు అవసరం.
- తీవ్రమైన లైంగిక దాడి జరిగినప్పుడు వెంటనే వైద్యసహాయం అవసరం.
- స్థానిక ప్రజలు, వారితో పని చేస్తున్న సామాజిక కార్యకర్తలు ఇరువురూ ఇలా లైంగిక దాడులకు గురైన పిల్లల మనోస్థితి గురించి అవగాహన కలిగి ఉండటం, వారి జాగ్రత్తగా చూసుకోవడం అవసరం.
- అన్నిటికంటే ముఖ్యమైన విషయం- బాలలపై లైంగిక అత్యాచారాలకు ఐపిసి కింద కేసు నమోదయినప్పుడు సాధ్యమైనంత వరకు పిఒఎస్సిఒ, ఐటి(సవరణ)చట్టం సెక్షన్లను కూడా వర్తింపజేయడానికి ప్రయత్నించాలి. అప్పుడు కేసు మరింత బలంగా ఉంటుంది.

# మైనింగ్ బాల్య వివాహాలు

మనదేశంలో తీవ్రమైన సామాజిక సమస్యల్లో బాల్యవివాహాలు ఒకటి. బాలికైనా, బాలుడైనా బాల్య వివాహం అనేది పిల్లల హక్కును అడ్డగోలుగా, ఉల్లంఘించడమే.దాని వల్ల పిల్లలు వారి ఆరోగ్య పోషకాహార, విద్యా హక్కులను, హింసనుంచి , పీడననుంచి, దోపిడీనుంచి రక్షణ పొందే హక్కుతో పాటు బాల్యంలోని సుఖ సంతోషాలను కోల్పోతారు.

భారతదేశంలో దాదాపు సగం మంది20-24 ఏళ్ళలోపు ఆడవాళ్ళకు 18 ఏళ్ళకే వివాహమయ్యింది.దేశవ్యాప్తంగాబాల్యవివాహాలు తగ్గాయని ,దాదాపు అన్ని రాష్ట్రాల్లో (1992-3లో54%నుంచి2007-08లో 43%కి) ఇవి తగ్గాయని, అయితే ఈ తగ్గుదల స్థాయి చాలా నెమ్మదిగా ఉందని యునిసెఫ్ ఇండియా 2011లో పేర్కొంది. ముఖ్యంగా ఆడపిల్లల తల్లిదండ్రులు పిల్లకు పెళ్ళి చేసేస్తే ఒక భారం తీరిపోతుందని, ఆడపిల్ల ఆర్థిక భవిష్యత్తు కూడా బాగుటుందని భావిస్తారు. మరికొందరి దృష్టిలో పెళ్లి అనేది ఆడపిల్లపై "మగవాళ్ళ కళ్ళు" పడకుండా, వారికి లైంగిక దాడుల నుంచి భద్రత కల్పించే ఒక మార్గం.34 దేశంలో బాల్యవివాహాలు ఎక్కువగా జరగడానికి ఇవికొన్ని కారణాలు.

> భారత్‌లోని మహిళల్లో సగానికిపైగా చట్టబద్ధమైన కనీస వయసు 18 ఏళ్ళకు ముందే పెళ్ళయిన వారు. దీనికి భిన్నంగా మగవాళ్ళ సగటు వివాహ వయస్సు 23.4 సంవత్సరాలు 20-49 ఏళ్ళ వయసు మగవాళ్ళలో 16 శాతం మంది 18 ఏళ్ళకే వివాహితులుగాను 28 శాతం మంది 20 ఏళ్ళ నాటికే పెళ్ళి చేసుకున్నారు.
>
> మూలం : సమ్మరీ ఆఫ్ ఫైండింగ్స్, ఎన్ఎఫ్‌హెచ్ఎస్-3

## బాల్యవివాహాలపై జాతీయ చట్టాలు, నిబంధనలు:

- బాలల హక్కుల ఒప్పందం (1989) భారత్ 1992లో దీన్ని ధ్రువీకరించింది - అధికరణాలు 19, 24, 28, 34.
- మహిళలపై అన్ని రకాల వివక్షల నిర్మూలన ఒప్పందం(1979),1993లో భారత్ ధ్రువీకరించింది- అధికరణం -16
- బాల్య వివాహాల నిషేధ చట్టం, 2006, వివాహాల నిర్బంధ రిజిస్ట్రేషన్ చట్టం, 2006
- వరకట్న నిషేధ చట్టం, 1961
- నిర్బంధ, ఉచిత విద్యాచట్టం, 2009
- వివాహాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, వివాహ సమయంలో వయసును పరిశీలించాలని 11వ పంచవర్ష ప్రణాళిక (2007-2012) కోరింది.
- బాలల జాతీయ కార్యాచరణ ప్రణాళిక 2005- 2010కల్లా బాల్యవివాహాలు లేకుండా చేయాలిని లక్ష్యంగా పెట్టుకుంది (సెక్షన్ల 6.14, 7.13)

**బాల్య వివాహాల నిరోధక చట్టం, 2006 (పిసిఎంఎఫ్, 2006):** ఈ చట్టం 18 ఏళ్ళలోపు ఆడపిల్లలు, 21 ఏళ్ళలోపు మగపిల్లల వివాహాలను నిషేధిస్తుంది. (జమ్మూకాశ్మీర్ మినహా) ఈ చట్టం కింద

## ఈ చట్టం కింద

1. బాల్య వివాహాల నిర్వహణ తీవ్రమైన, నాన్‌బెయిలబుల్ నేరం.
2. బాల్య వివామాల నిరోధానికి, బాధితులకు రక్షణ కల్పించడంతో పాటు నిందితులను విచారించడానికి ప్రతి రాష్ట్రంలో బాల్య వివాహ నిరోధక అధికారులను (సిఎంపిఓలు) నియమించాలి.
3. బాల్యవివాహాల జరగకుండా ముందే ఉత్తర్వులు చేసే అధికారం కోర్టులకు ఉంది.
4. ఇలా జారీ చేసిన ఉత్తర్వులను ఉల్లంఘించి పెళ్ళి చేసినా, బాలలను వారి చట్టబద్ధత తల్లిదండ్రులనుంచి ప్రలోబాలకు గురిచేసి లేదా బలవంతంగా అదే అక్రమ రవాణా ద్వారా తీసుకువెళ్ళి పెళ్ళిచేసినా ఆ పెళ్ళి చెల్లదు.
5. బాల్య వివాహాలు చేసే వారికి ఈ చట్ట శిక్షలు నిర్దేశించింది.
6. బాల్య వివాహాల గురించి ప్రజల్లో అవగాహన పెంచే బాధ్యత సిఎంపిఒ,జిల్లా కలెక్టర్లపై ఉంది. (సెక్షన్ 13(4), 16(3), (డి)

### ఈ చట్టం ఉల్లంఘించబడితే ఎవరికి ఫిర్యాదు చేయాలి?

**బాల్య వివాహాల నిరోధానికి ఈ కింది వారికి ఫిర్యాదు చేయాలి.**

- బాల్య వివాహాల నిరోధక అధికారి
- జిల్లా మెజిస్ట్రేట్ (కలెక్టర్)
- ఫస్ట్‌క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ లేదా మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్
- పోలీసులు
- కుటుంబ న్యాయస్థానాలు
- సిఎంపిఒలకు సహాయ పడేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఏ వ్యక్తి అయినా బాల్య వివాహ విషయంలో చర్య తీసుకునేటప్పుడు అక్కడ ఉండాలి. వీరిలో ఈ కింది వారు ఉండవచ్చు!
- సామాజిక సేవ నేపథ్యంగల స్థానిక పెద్దమనిషి, గ్రామపంచాయితి, మునిసిపాలిటీ అధికారి, ప్రభుత్వ లేదా ప్రభుత్వరంగ సంస్థ అధికారి, ఏదైనా ఎన్జీఓ ఆఫీస్ బేరర్
- సమగ్ర బాలల రక్షణ కార్యక్రమం(ఐసిపిఎస్) విధులు నిర్వహించే జిల్లా బాలల రక్షణ అధికారిని కూడా సంప్రదించవచ్చు

## బాల్య వివాహాలపై ఎలా ఫిర్యాదు చేయాలి?

బాల్య వివాహం జరగకముందు లేదా జరిగిన తరువాత దానిపై ఎవరైనా ఈ కింది వారికి ఫిర్యాదు చేయవచ్చు.

- పోలీసులు
- బాల్య వివాహ నిరోధక అధికారి లేదా అతనికి సహాయపడటానికి నియమించబడిన వ్యక్తులు
- ఫస్ట్‌క్లాస్ జుడీషియల్ మెజిస్ట్రేట్ లేదా మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్
- బాలల సంక్షేమ కమిటీ లేదా బాలనేరస్తుల (పిల్లల సంరక్షణ, రక్షణ) చట్టం, 2000 (2006లో సవరించినది) కింద ఏర్పాటైన బాలల సంక్షేమ కమిటీ సభ్యుడు.
- బాలల హెల్ప్‌లైన్ - 1098
- జిల్లా బాలల రక్షణ అధికారి

### బాల్య వివాహాలపై ఫిర్యాదును ఎక్కడ దాఖలు చేయాలి?

బాల్య వివాహాన్ని నిర్వహించడం తీవ్రమైననేరం గనుక దగ్గరలోని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి.

జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ లేదా మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్‌కు కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు లేకపోయినా మెజిస్ట్రేట్ తనంట తానంగా బాల్య వివాహాన్ని నేరుగా పరిగణించి చర్యలు తీసుకోవచ్చు.

ఫిర్యాదులు నోటి మాటగా, రాతపూర్వకంగా, ఫోన్‌కాల్ రూపంలో, లేఖ లేదా టెలిగ్రాం, ఈ మెయిల్, ఫ్యాక్స్ లేదా కేవలం చేత్తోరాసిన సంతకం చేసిన నోట్ రూపంలో ఉండవచ్చు.

## సూచనలు

- మనం నివసించే సమాజంలో బాల్య వివాహాలు తప్పుకాకపోయినా బాల్యవివాహం అనేది బాలల హక్కులను హరించడమే. ఇది మరిన్ని బాలల హక్కుల ఉల్లంఘనకు కూడా దారితీస్తుంది.
- కనుక బాల్య వివాహాలను ఆపడం ముఖ్యం.
- సమీకరణ, అవగాహన బాల్య వివాహాల నిరోధానికి చాలా ముఖ్యం.
- మీ జిల్లాలో బాల్య వివాహాల నిరోధక అధికారి ఎవరో గుర్తించండి.
- మీ దృష్టికి వచ్చిన బాల్య వివాహం గురించి అది జరగకముందే ఆ అధికారికి ఫిర్యాదు చేయండి.
- బాల్య వివాహాలను నిరోధించడంలో పంచాయితీలు కీలకపాత్ర వహిస్తాయి.

# సమగ్ర బాలల రక్షణ పథకం (ఐసిపిఎస్)

మహిళా, బాలల అభివృద్ధిశాఖ 2006లో సమగ్ర బాలల రక్షణ పథకం అనేక కొత్త పథకాన్ని ప్రతిపాదించింది. దీన్ని2009-10లో ప్రవేశపెట్టారు. అప్పటి వరకు అమల్లో ఉన్న పథకాల్లో లేని ముఖ్యమైన సంక్షేమ చర్యలను ఇందులో చేర్చారు."బాలల హక్కుల రక్షణ" "బాలల ఉత్తమప్రయోజనాలు" ఈ పథకం ప్రధాన అశయాలు. పిల్లలు పీడన, దోపిడీకి గురయ్యే అవకాశంలేని ఒకరక్షణాత్మక వాతావరణాన్ని సృష్టించేందుకు ఈపథకం కృషి చేస్తుంది. అందువ్ల ఇది చాలా ముఖ్యమైన పథకం. కనుక ఈ పథకం గురించి తెలుసుకోవడం అవసరం.

పిల్లలు పీడన, దోపిడీకి గురయ్యే అవకాశంలేని ఒకరక్షణాత్మక వాతావరణాన్ని సృష్టించేందుకు ఈ పథకం కృషి చేస్తుంది. అందువ్ల ఇది చాలా ముఖ్యమైన పథకం.

కనుక ఈ పథకం గురించి తెలుసుకోవడం అవసరం.

### ఐసిపిఎస్ గురించి గుర్తుంచుకోవలసిన కొన్ని అంశాలు

ఐసిపిఎస్ ప్రధానంగా ప్రభుత్వం - పౌరసమాజాల భాగస్వామ్యంలో నడిచే పథకం. ఈ పథకానికి ప్రభుత్వమే నిధులు సమకూర్చుతుంది.

- ప్రతి జిల్లాలో బాలల సంక్షేమ కమిటీలు, బాల నేరస్తుల బోర్డులు ఏర్పాటు చేయాలని పథకం నిర్దేశిస్తుంది.
- మౌలిక వసతుల కల్పనకు నిధులు
- కష్టాల్లో ఉన్న పిల్లల కోసం ఉద్దేశించిన అనేక కార్యక్రమాలకు నిధులిచ్చే
- 2009 -10లో కేంద్రప్రభుత్వం దాన్ని ప్రారంభించింది.

### స్థూలంగా ఐసిపిఎస్ లక్ష్యాలు :

- మౌలిక సేవలను సంస్థాగతం చేయడం
- బాలల సంక్షేమం కోసం కృషి చేసే వ్యవస్థలను బలోపేతం చేయడం
- అన్ని స్థాయిల్లో అధికారుల సామర్థ్యం పెంపు
- బాలల రక్షణ సేవల కోసం సమాచార నిధిని, పరిజ్ఞాన నిధిని ఏర్పాటు చేయడం
- కుటుంబ, స్థానిక సమాజస్థాయిలో బాలల రక్షణను పటిష్టం చేయడం.
- ప్రజల్లో చైతన్యాన్ని పెంచడం
- అన్ని స్థాయిల్లో వివిధ రంగాల మధ్య సమన్వయం

### ఐసిపిఎస్‌లో భాగాలు

- సంస్థాగత సంరక్షణ
- సంస్థేతర సంరక్షణ
- ఎంఐఎస్ : బాలల ఆచూకీ వ్యవస్థ - తప్పిపోయిన పిల్లల వెబ్‌సైట్
- అత్యవసర సహాయ సర్వీసులు

సంస్థాగత సంరక్షణ : బాల నేరస్థుల చట్టం, 2000 కింద నమోదై లైసెన్సు పొందిన సంస్థలు ఐసిపిఎస్ కింద సంస్థాగత సంరక్షణను అందిస్తాయి. ఈ పథకం కింద స్వతంత్ర సంక్షేమ గృహాలను కూడా ఏర్పాటు చేయవచ్చు. ఇటువంటి గృహాలు ముఖ్యంగా వీధి బాలలకు బాగా ఉపయోగపడుతాయి. సేవలు అందించే వ్యవస్థలో కొత్త సంస్థల ఏర్పాటును ఈ పథకం నిర్దేశిస్తుంది.

## సేవలు అందించే వ్యవస్థలో భాగంగా కొత్త సంస్థలులను ఏర్పాటు చేయాలని ఈ పథకం నిర్దేస్తోంది.

### జిల్లా స్థాయిలో

- జిల్లా బాలల సంరక్షణ సొసైటీ
- జిల్లా బాలల సంరక్షణ కమిటీ
- స్పాన్సర్ షిప్, దత్తబాలల సంరక్షణ ఆమోద కమిటీ
- బ్లాక్‌స్థాయి బాలల సంరక్షణ కమిటీ
- గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీ

### రాష్ట్రస్థాయిలో

- రాష్ట్ర బాలల సంరక్షణ సొసైటీ
- రాష్ట్ర దత్తత వనరుల సంస్థ
- రాష్ట్ర బాలల సంరక్షణ కమిటీ
- రాష్ట్ర దత్తత సలహా కమిట

**ఐసిపిఎస్‌లో భాగాలు**

- సంస్థాగత సంరక్షణ
- సంస్థేతర సంరక్షణ
- ఎంఐఎస్ : బాలల ఆచూకీ వ్యవస్థ – తప్పిపోయిన పిల్లల వెబ్‌సైట్
- అత్యవరసర సహాయ సర్వీసులు

## సూచనలు :

- మొదటి పని మీ జిల్లా బాలల రక్షణ అధికారిని గుర్తించి ఆయనను పరిచయం చేస ో ✓ .
- బాలల రక్షణ సొసైటీ సభ్యులు ఎవరో తెలుసుకుని ఉండటం మంచిది.

# పిల్లల అభిప్రాయాలకు విలువ

ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల ఒప్పందం (యుఎన్‌సిఆర్‌సి) ప్రధాన సూత్రాలలో ఒకటి బాలలకు భాగస్వామ్యం కల్పించడం (అధికరణం 12) పిల్లలకు సంబంధించిన విషయాలలో మరి అభిప్రాయాలకు కూడా విలువ నివ్వాలని ఇది చెబుతుంది. మన పెద్దలం చాలా అరుదుగా పిల్లలను సంప్రదిస్తాం. పిల్లలకు భావప్రకటనా స్వేచ్ఛ. సంఘటిత మయ్యే, సరైన సమాచారానికి కోరి దాన్ని పొందే హక్కు ఉంది. ఈహక్కులు తమజీవితాల్లో మెరుగైన మార్పులు పొంది, వారు తమ భవిష్యత్తు ఉజ్వలం చేసుకోడానికి ఉపయోగపడాలి.

> "ఒప్పందంపై సంతకం చేసిన దేశాలు తన సొంత అభిప్రాయాలు కలిగి ఉండే సామర్థ్యం గల పిల్లలకు వారు తమకు సంబంధించిన అంశాలలో వాటిని స్వేచ్ఛగా వ్యక్తం చేయవచ్చని, వారి వయసు, పరిణితికి అనుగుణంగా వాటికి తగు విలువనిస్తామని బాలలకు హామీ ఇవ్వాలి."
> –అధికరణం 12 , యుఎన్‌సిఆర్‌సి

## పిల్లలు ఎందుకు భాగస్వాములు కావాలి?

పిల్లల భాగస్వామ్యం పిల్లలకే కాదు పెద్దవారికి, సమాజానికి కూడా మేలు చేస్తుంది.

- పిల్లలకు వారి అవసరాలు, కోరికలపై తమచుట్టూ ఉన్న సమాజపు విలువల నేపథ్యంలో మరింత స్పష్టత వస్తుంది. తమ హక్కులపై అవగాహన పెరుగుతుంది.
- అవకాశాలను వారి ముందుంచి, ప్రాధాన్యాలను నిర్ణయించమన్నప్పుడు పిల్లలు తమకు జీవితంలో ఉన్న అవకాశాల గురించి మరింత లోతుగా ఆలోచిస్తారు. అదే సమయంలో తమ అభివృద్ధి లేదా సంతోషాలకు గల పరిధులను, పరిమితులను గ్రహించి అసమానతలతో సమాధానపడతారు. అలాగే వాటిని అధిగమించే మార్గాలను కూడా కనుగొని సంతోషకరమైన భవిష్యత్తు కోసం పాటుపడతారు.
- ఈ భాగస్వామ్యం వల్ల ఇతరుల అవసరాల గురించి తెలుసుకుని చర్చ, సంప్రదింపులు, సమస్య పరిష్కారాల నైపుణ్యాలను అలవరచుకుంటారు.
- వారి అభివృద్ధి అవసరాలు, ముఖ్యంగా బాధ్యత, గౌరవం, గుర్తింపు అనే అవసరాలు తీరతాయి గనుక వారిలో ఆత్మవిశ్వాసం, ఆత్మ గౌరవం పెరుగుతాయి.
- నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో వారూ భాగస్వాములవుతారు కనుక వాటిని అమలు చేయడానికి మరింత అంకిత భావంతో పని చేస్తారు.

## ఈ కిందివి బాలల భాగస్వామ్యం కాదని గుర్తించుకోండి

- కేవలం ఒక కార్యక్రమానికి హాజరైనంత మాత్రాన బాలుడు ఈ ప్రక్రియలో పాల్గొన్నట్టు కాదు. ఇది అలంకారమే తప్ప భాగస్వామ్యం కాదు.
- పెద్ద వాళ్ళు నిర్ణయాలు తీసుకుని కేవలం మొక్కుబడిగా పిల్లల్ని సంప్రదిస్తే సరిపోదు (పిల్లల్నేమి ప్రశ్నలు అడుగుతారు వారేం చెప్పాలి, ఆ సమాధానాలను ఎలా ఉపయోగిస్తారు అన్న విషయం పిల్లలకు తెలియక పోవడం)
- ఎవరో ఒత్తిడి మేరకు ప్రక్రియలో పాల్గొనడం
- సరైన సమాచారం లేకుండా చర్చించకుండా మొక్కు బడిగా అభిప్రాయాలు చెప్పే పరిస్థితి పిల్లలకు కల్పించడం. జాతీయ బాలల కార్యాచరణ ప్రణాళిక 2005లో కూడా పిల్లల నుంచి నిర్ణయాల ప్రక్రియలో భాగస్వాముల్ని చేయాల్సిన అవసరాన్ని గుర్తించారు. అలాగే 11, 12వ పంచవర్ష ప్రణాళికల్లోనూ బాలల భాగస్వామ్యం పిల్లల భాగస్వామ్యం వివిద రకాల విషయాల్లో ఉండవచ్చు. సంస్థలు, కూటములు, నెట్‌వర్క్‌లు, పాఠశాలల పాలన, స్థానిక, జాతీయ పాలన కానీ ముఖ్యమైనది స్థానిక స్థాయి – అంటే కుటుంబం, బడి, స్థానిక సమూహం, పంచాయితీ, ఎందుకంటే ఇవి పిల్లలకు అతి సన్నిహితమైనవి గనుక.

బాలల హక్కుల అమలుకు బాలల భాగస్వామ్యం తప్పని సరి అని ఎన్‌సిపిసిఆర్ భావిస్తుంది. పిల్లలు తమ హక్కులను పొందడానికి వారి భాగస్వామ్యానికి కమిషన్ అవకాశం కల్పిస్తుంది. బాలల హక్కుల రక్షణ చట్టం 2005 నిబంధన (17ఇ)(డి) ప్రకారం:

- కమిషన్ తన విధులను నిర్వహణలో భాగంగా పిల్లల ప్రాధాన్యాలు, దృక్కోణాలు తెలుసుకోడానికి ప్రత్యక్షంగా వారి అభిప్రాయాలు తెలుసుకుంటుంది.
- తన పనిలోభాగంగా పిల్లల అభిప్రాయాలను ప్రోత్సహిస్తుంది, గౌరవిస్తుంది. శ్రద్ధగా పరిశీలిస్తుంది. అన్ని సంబంధిత ప్రభుత్వ శాఖలు, సంస్థలు కూడా ఈ పనిచేసేలా చూస్తుంది.

పిల్లల భాగస్వామ్యం వివిధ రకాల విషయాల్లో ఉండవచ్చు. సంస్థలు, కూటములు, నెట్‌వర్క్‌లు, పాఠశాలల పాలన, స్థానిక, జాతీయ పాలన కానీ ముఖ్యమైనది స్థానిక స్థాయి – అంటే కుటుంబం, బడి, స్థానిక సమూహం, పంచాయితీ, ఎందుకంటే ఇవి పిల్లలకు అతి సన్నిహితమైనవి గనుక.

కన్‌సర్డ్‌ఫర్ వర్కింగ్ చిల్డ్రన్ (సిడబ్ల్యుసి) అనే ఎన్‌జీవో 2002లో కేరళలోని ఉడుపి జిల్లా కేరడి పంచాయితిలో మొట్టమొదటి పిల్లల గ్రామ సభను నిర్వహించింది. సిడబ్లూసి బాలకార్మికులు, పిల్లల హక్కుల కోసం చాలా కాలంగా పాటుపడుతున్న ఎన్‌జివో బాలల భాగస్వామ్యానికి ఈ సంస్థ అధిక ప్రాధాన్యమిస్తోంది. (ఒఒఒ.ఒశీతీఇఱఅస్త్రఎష్ట్రఱశ్రీ.ఐ.శీతీస్త్ర)

మక్కళ గ్రామసభలు ప్రత్యేకంగా పిల్లలకోసం ఉద్దేశించినవి. ఇది పెద్దల గ్రామసభల మాదిరిగానే ఉంటాయి. ఈసభల్లో ముఖ్యంగా స్థానిక ప్రభుత్వాధికారులు. పిల్లల మధ్యజరుగుతాయి. పిల్లలు నేరుగా స్థానికాధికారులతో మాట్లాడుతారు. పిల్లల సందేహాలు తీర్చడం, తాము తీసుకున్న చర్యలను వివరించడంతో పాటు అధికారులు గ్రామంలో బాలల హక్కుల స్థితిగతుల గురించి పిల్లలకు, మొత్తం గ్రామ ప్రజలకు వివరిస్తారు.

2007లో కర్నాటక ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి పంచాయితీరాజ్ శాఖ ఒక సర్క్యులర్ జారీ చేసింది. రాష్ట్రంలోని మొత్తం 5,653 పంచాయితీల ఎన్నికైన సభ్యులు పిల్లల అభిప్రాయాలు తెలుసుకోడానికి ఏడాదికోసారైనా పిల్లల గ్రామసభ నిర్వహించాలని ఆదేశించింది.

కనుక మైనింగ్ పిల్లలు కూడా తమ వాణిని వినిపించేటట్లు మనం చూడాలి. ఈ కింది విధంగా మనం ఆ పని చేయవచ్చు.

- పిల్లల కోసం బృందాలు లేదా క్లబ్‌లు ఏర్పాటుచేసి వారు కలుసుకునే, అభిప్రాయాలు పంచుకునే అవకాశం కల్పించడం.
- గ్రామ విద్యా కమిటీలో సభ్యులుగా చేయడం
- నిరాశ్రయత, పునరావాసం వంటి అంశాలపై జరిగే స్థానిక సమావేశాల్లో పిల్లల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం.
- కర్నాటకలో మాదిరిగా గ్రామసభ సమావేశాల్లో పిల్లలను కూడా అనుమతించడం.

# అనుబంధం- 1

## భారత్‌లో పిల్లల హక్కుల రక్షణ కోసం పని చేసే రాష్ట్ర కమీషన్లు

1. **Arunachal Pradesh State Commission for Protection of Child Rights**
   Address | Govt. of Arunachal Pradesh, C-Sector, Itanagar–0791111, Arunachal Pradesh
   Phone | 0360-2290549
   Email | apsewitanagar@gmail.com
   Name and contact details of Chairperson | Smt. Gumri Ringu | 9436897001

2. **Assam State Commission for Protection of Child Rights**
   Address | Jayanagar, Six mile, Guwahati (Assam), P.O. Khanapara, Guwahati–32
   Phone | 0361-2638654 Fax: 0361-2220283, 2733892
   Email | ascpcr@rediffmail.com
   Name and contact details of Chairperson | Dr. (Capt.) Runumi Gogoi | 9954533890

3. **Bihar State Commission for Protection of Child Rights**
   Address | 22/B, Harding Road, Patna–800001, Bihar
   Phone | 0612-2211718, 2215288 Fax: 0612-2535900
   Email | scpcr.bihar@gmail.com
   Name and contact details of Chairperson | Smt. Nisha Jha | 09470439481 | nisha.madanjha@gmail.com

4. **Chandigarh Commission for Protection of Child Rights**
   Address | VTC, Snehalya, Maloya, Chandigarh
   Phone | 9815125784
   Email | devi_sirohi@yahoo.com
   Name and contact details of Chairperson | Prof. Devi Sirohi | 9815125784 | devi_sirohi@yahoo.com

5. **Chhattisgarh Commission for Protection of Child Rights**
   Address | A-34, Shankar Nagar, Sector- I, Nagarpalika Nigam, Zone No. 3, Shankar Nagar, Raipur, Chhattisgarh
   Phone | 0771-4245601, 0771-4245600
   Email | cgscpcr@gmail.com
   Name and contact details of Chairperson | Shatabdi Subodh Pandey | 9424125243 shatabdipande@gmail.com

6. **Delhi Commission for Protection of Child Rights**
   Address | 5th Floor, ISBT Building, Kashmiri Gate, New Delhi
   Phone | 011-23862685/92/93 Fax: 011-23862684
   Email | dcpcr@hotmail.com
   Name and contact details of Chairperson | Shri Arun Mathur | 09717402333

7. **Goa Commission for Protection of Child Rights**
   Address | 3rd Floor, Sakhardande Apartment, Dr. Dada Vaidya Road, Panaji, GOA
   Phone | 0832-2421870 Fax: 0832-2221353
   Email | gscfpocr@yahoo.in
   Name and contact details of Chairperson | Ms. Sameera S. Kazi | 09822121705 | samirakazi@rocketmail.com

8. **Gujarat State Commission for Protection of Child Rights**
   Address | Sector-19, Block No 5, 8th Floor, Old Sachivalya, Gandhinagar–382010
   Phone | 079-23255669, 079-23255678
   Email | gscpcr@gmail.com
   Name and contact details of Chairperson | Dr. Rameshwari Pandya | 9898128128 | amurt40@hotmail.com

9. **Haryana Commission for Protection of Child Rights**
   Address | Bays No. 49-52, Sugar Federation Building, 2nd Floor, Sector-2, Panchkulla, Haryana
   Phone | 09780052409
   Email | scpcrhry@gmail.com
   Name and contact details of Chairperson | Ms. Savitri Dhaka | 09780052409 | savitrydhaka@hotmail.com

10. **Himachal Pradesh Commission for Protection of Child Rights**
    Address | Naish Villa, Estate Annexe-II, Dogra Bhawan, Lower Jakhu, Shimla, Himachal Pradesh – 171002,
    Phone | 0177-2645178
    Email | shyamadogra@yahoo.com
    Name and contact details of Chairperson | Smt. Shyama Dogra | 09459288219

11. **Jharkhand State Commission for Protection of Child Rights**
    Address | Collectorate Building, A Block, 1st Floor, Room No. 103/104,Kachari, Ranchi–834 001 Jharkhand
    Phone | Not Available
    Email | cp.jscpcr@gmail.com
    Name and contact details of Chairperson | Smt. Roop Laxmi Munda | 09939372800 cp.jscpcr@gmail.com

12. **Karnataka State Commission for Protection of Child Rights (KCPCR)**
    Address | 4th Floor, Krishi Bhawan, Nrupthunga Road, Bangalore–560001
    Phone | 080-22115291/92
    Email | kscpcr@gmail.com
    Name and contact details of Chairperson | H.R. Umesh Aradhya | 9886177311

13. **Kerala State Commission for Protection of Child Rights**
    Address | SreeGanesh, T.C. 14/2036, Behind Olympic Association Building, Vanross Junction, Kerala University P.O., Thiruvananthapuram–695034
    Phone | 0471-2325602/03/2518373
    Emails | keralachildrights@gmail.com; cpkescpcr@gmail.com
    Name and contact details of Chairperson | Ms. Neela Gangadharan | 09446448846

14. **Madhya Pradesh State Commission for Protection of Child Rights**
    Address | 59, Narmada Bhavan, 4th Floor, Jail Road, Arera Hills, Bhopal–462002, Madhya Pradesh
    Phone | 0755-2559900/03/34/05 Fax: 0755-2559905
    Email | mpcpcr@gmail.com
    Name and contact details of Chairperson | Ms. Usha Chaturvedi | 09425008744

**15. Maharashtra Commission for Protection of Child Rights**
Address | 3rd Floor, Govt. Transport Service Building,Sir Pochkhanwali Road, Worli, Mumbai–400032
Phone | 022-24920879 Fax: 022-24920896
Email | mscpcr@gmail.com
Name and contact details of Member Secretary | Shri. A.N. Tripathi | 09869039054

**16. Manipur Commission for Protection of Child Rights**
Address | Office of MCPCR, Old Guwahati High Court Complex, North AOC, Imphal, Manipur–795001
Phone | Not Available
Email | mcpcrmanipur@gmail.com
Name and contact details of Member Secretary | Shri. A Nabachandra Singh | 9436026468

**17. Nagaland State Commission for Protection of Child Rights**
Address | Res: Post Box No. 979, Kohima, Nagaland
Phone | Not Available
Email | meilapongener@yahoo.co.in
Name and contact details of Member Chairperson | Smt. Meilemla Pongener | 09436000290 meilapongener@yahoo.co.in

**18. Odisha State Commission for Protection of Child Rights**
Address | Quarter No. 1, Type – A, Unit- V, Bhubaneswar – 751001
Phone | 0674-2394041, Fax: 0674-2394043
Emails | oscpcr.od@nic.in; oscpcr2012@gmail.com
Name and contact details of Member Chairperson | Dr. Sruti Mohapatra | 09437013312 | sruti_m@hotmail.com

**19. Punjab State Commission for Protection of Child Rights**
Address | Forest Complex, 4th Tower, 2nd Floor, Sector-68, SAS Nagar, Mohali, Punjab
Phone | 0172-2740811 Fax:0172-2664533
Emails | oscpcr.od@nic.in; oscpcr2012@gmail.com
Name and contact details of Member Chairperson | Mr. Swaran S. Salaria | 09892722222 salaria@whitehotels.in

**20. Rajasthan State Commission for Potection of Child Rights**
Address | 2, Jal Path, Gandhi Nagar, Jaipur–302015, Rajasthan
Phone | 0141-2713602/2709319/2227750
Email | rscpcr.jaipur@gmail.com
Name and contact details of Member Chairperson | Shri Khemraj | 09414049401 khemraj-1985@yahoo.com

**21. Sikkim Commission for Protection of Child Rights**
Address | Lower Secretariat, 31-A, National Highway, Gangtok–737101, Sikkim
Phone | 03592-208217 Fax: 03592-201325
Email | yousa.lachenpa@gmail.com
Name and contact details of Member Chairperson | Smt. Manita Pradhan | 03592203217

**22. Tamil Nadu Commission for Protection of Child Rights**
Address | 183/1, Periyar EVR Road, Poonamalli High Road, Kilpauk, Chennai–600010
Phone | 044-26426421/26427022/26421359
Email | scpcrtn@gmail.com
Name and contact details of Member Chairperson | Smt. Saraswathi Rangasamy 09444961000

**23. Tripura Commission for Protection of Child Rights**

Address | Directorate of Social Welfare & Social Education, Government of Tripura, Ujan Abhoynagar, Agartala–799005
Phone | 0381-2326033/2323980
Emails | dswe_agt@yahoo.com; info@tripurainfo.com
Name and contact details of Member Chairperson | Ms. Roopa Ganguly | 9863022774

**24. Uttarakhand Commission for Protection of Child Rights**

Address | Nanda Ki Chowki, Suddhiwala, Vikas Nagar Road, Dehradun – 248007
Phone | 0135-2775813-16/2775909
Email | scpcr.uk@gmail.com
Name and contact details of Member Chairperson | Mr. Ajay Setia
09411112030, 09811515283

**25. West Bengal Commission for Protection of Child Rights**

Address | DL-231/4, Sector-II, Saltcity Lake, Kolkata–700106
Phone | 033-23592339 Fax | 033-23592339
Email | wbscpcr@gmail.com
Name and contact details of Member Chairperson | Shri Ashokendu Sengupta | 09831103761
ashokendus@gmail.com

**HAQ: Centre for Child Rights**

B-1/2 Malviya Nagar
New Delhi-110017

**Samata**

Dabbanda Village, Gandigundam Post,
Mamidilova Panchayat, Anandapuram Mandal,
Visakhapatnam, Andhra Pradesh-531173